అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 31-05-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 151 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

కేరళను తాకిన నైరుతి
ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం

న్యూఢిల్లీ : మండే ఎండలతో అల్లాడిపోయిన దేశ ప్రజానీకానికి చల్లని కబురు అందింది. అనుకున్నదానికన్నా ఒక రోజు ముందుగానే నైరుతి రుతుపవనాలు గురువారం కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1వ తేదీకి ఒక రోజు అటూ ఇటూగా కేరళకు రుతుపవనాలు ...15లో

రేపే చివరి దశ పోలింగ్
సార్వత్రిక సమరంలో ముగిసిన ఏడోవిడత ప్రచారం


3లో..



మోడీ పుట్టకముందే..
నోబెల్‌కు గాంధీ పేరు పరిశీలన : ఏచూరి
బ్రిటీష్ వలస దేశంగా భారత్ ఉన్నందునే అవార్డు ఇవ్వలేదు
ఐదుసార్లు గాంధీ పేరు ప్రస్తావన

న్యూఢిల్లీ : ప్రముఖ ఆంగ్ల నటుడు బెన్ కింగ్స్‌లీ నటించిన 'గాంధీ' చిత్రం విడుదలైన తర్వాతే జాతిపిత గాంధీజీ గురించి ప్రపంచానికి తెలిసిందని ప్రధాని మోడీ మంగళవారం ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రస్తుతం మోడీ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఇటీవల మోడీ చేస్తున్న వ్యాఖ్యల పట్ల అనేక అభ్యంతరాలు, విమర్శలు వస్తున్నప్పటికీ ఖాతరు చేయని ప్రధాని మరోసారి వక్రభాష్యాలు పలికారు. దీనిపై దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ప్రధాని వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. తాజాగా సీపీఐ(ఎం) పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాని వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. '1982లో విడుదలైన గాంధీ సినిమా తర్వాతనే ప్రపంచానికి మహాత్మా గాంధీ గురించి తెలిసిందని మోడీ అనడం చాలా ఆశ్చర్యంగా ఉంది. మోడీ పుట్టక ముందే మహాత్మా గాంధీ పేరు ఐదు సార్లు నోబెల్ శాంతి బహుమతుల కోసం పరిశీలించబడింది. కానీ ఆ సమయంలో భారతదేశం బ్రిటీష్ వలస దేశంగా ఉన్నందున ఆయనకు ...15లో

డిజిటల్ మోసాలు ఏడింతలు
రెండేండ్లలో అమాంతంగా పెరుగుదల



గతేదాది 36వేల బ్యాంకింగ్ మోసాలు
క్లయిమ్ చేయని రూ.78,213 కోట్ల డిపాజిట్లు
ఆర్‌బీఐ వార్షిక నివేదికలో వెల్లడి

ముంబయి : బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఆర్‌బీఐ వెల్లడించిన గణంకాల్లో తేలింది. ముఖ్యంగా సైబర్ మోసాల సంఖ్య అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 36,075కు చేరాయి. 2021-22లో ఈ కేసుల సంఖ్య 9,046, 2022-23లో 13,564గా చోటు చేసుకున్నాయి. వీటితో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. అయితే.. మోసాలు పెరిగినప్పటికీ.. ప్రజలు పోగొట్టుకున్న సొమ్ము విలువ మాత్రం తగ్గడం కొంత ఊరట కల్పించే అంశం. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా..2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గింది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గురువారం తన వార్షిక నివేదికను వెల్లడించింది.

రూ.1457కోట్ల ఆన్‌లైన్ మోసాలు..

గత రెండేండ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగినప్పటికీ.. వీటిలో నష్టపోయిన సొమ్ము 46.7 శాతానికి తగ్గడం విశేషం. "గడిచిన మూడేండ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరగ్గా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రజలు ఎక్కువ సొమ్ము నష్టపోయారు. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో ...15లో

జయ జయహే తెలంగాణ
రాష్ట్ర గీతంగా ఖరారు.. రెండు వెర్షన్లలో రూపకల్పన

- ఒకటి 13.30 నిమిషాలు
- మరొకటి 2.30 నిమిషాల నిడివి
- వాహనాల రిజిస్ట్రేషన్ టీజీగా మార్పు
- తెలంగాణ తల్లి, లోగోపై ఏ నిర్ణయం తీసుకోలేదు
- రెండింటిపై అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం :పార్టీలు, ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'జయ జయహే తెలంగాణ' గేయం ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర గీతంగా ఖరారైంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన గీతాన్ని 13.30 నిమిషాల నిడివితో ఒకటి, 2.30 నిమిషాల నిడివితో మరొకటిని రెండు వెర్షన్లలో రూపొందించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణించనున్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో పార్టీలు, ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ గేయంలో చేపట్టిన మార్పులు తదితర అంశాలపై ఈ సందర్భంగా సీఎం వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ ...2లో

దశాబ్ది ఉత్సవాలకు రండి
కేసీఆర్‌కు సీఎం రేవంత్ లేఖ



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు రావాలని ఆహ్వానిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం లేఖ రాశారు. ఆహ్వానాన్ని స్వయంగా కేసీఆర్‌కు అందించాలంటూ ప్రభుత్వ సలహాదారు ప్రొటోకాల్ ఇన్‌చార్జి హర్కర వేణుగోపాల్, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు ఆయన సూచించారు.

రిజర్వేషన్‌ను కొల్లగొట్టడమే ట్రాక్ రికార్డ్
కాంగ్రెస్ పార్టీపై విమర్శలు
దళితులు, బీసీలు, గిరిజనులకు అండగా ఉంటా : ప్రధాని మోడీ



హొషియార్ పూర్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి తుది రోజైన గురువారం ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. పంజాబ్‌లోని హొషియార్ పూర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. దళితులు, బీసీలు, గిరిజనుల రిజర్వేషన్లను గుంజుకునేందుకు తాను ఎవరినీ అనుమతించనని స్పష్టం చేశారు.విపక్ష కాంగ్రెస్, ఇండియా బ్లాక్ పార్టీలు రిజర్వేషన్లకు రక్షణ కవచంగా ఉన్న తనపై ఆగ్రహంగా ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్‌ను కొల్లగొట్టిన ...15లో

విద్వేష ప్రసంగాలతో ప్రతిష్టను దిగజార్చారు
ప్రధాని మోడీ ప్రచార తీరుపై మన్మోహన్ ఆగ్రహం



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీ వ్యవహరించిన తీరుపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. విద్వేష ప్రసంగాలు, అనుచితమైన వ్యాఖ్యలతో ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. తనపైనా తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. తాను ప్రధానిగా వున్న సమయంలో ఏనాడూ ఏ ఒక్క కమ్యూనిటీని వేరుగా చూడలేదని స్పష్టం చేశారు. లోక్‌సభ తుది దశ పోలింగ్ సందర్భంగా పంజాబ్ ఓటర్లను ఉద్దేశించి ఆయన ఒక లేఖ రాశారు. ప్రస్తుతం భారతదేశం కీలకమైన దశలో వుందన్నారు. భారతదేశంలో నియంతృత్వ ...15లో

కార్మికవర్గ ఐక్యతకు సీఐటీయూ కృషి
ఢిల్లీలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కార్మిక వర్గ ఐక్యత కోసం సీఐటీయూ అవిశ్రాంతంగా శ్రమించిందని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె. హేమలత పేర్కొన్నారు. సీఐటీయూ 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం సంఘం కేంద్ర కార్యాలయం (బీటీఆర్ భవన్)లో ఘనంగా వార్షికోత్సవాలు నిర్వహించారు. సీఐటీయూ జాతీయ అధ్యక్షులు కె. హేమలత జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తమ హక్కుల కోసం, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీఐటీయూ లక్ష్యాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న వేలాది మంది సీఐటీయూ సభ్యులు, లక్షలాది మంది సాధారణ సభ్యులకు అభినందనలు తెలిపారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలను వేగంగా అమలు చేస్తున్న తరుణంలో సీఐటీయూ ఐక్య పోరాటాలను ...15లో


జెండా ఆవిష్కరిస్తున్న కె. హేమలత

రోళ్లు పగిలేలా ఎండలు
మంచిర్యాల జిల్లా భీమారంలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రత
ఈ ఏడాది ఇదే అత్యధికం
6 జిల్లాల్లో 46 డిగ్రీలకు,14 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైనే నమోదు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భానుడు భగభగ మండిపోతున్నాడు. రోహిణి కార్తెలో ఎండలు రోళ్లు పగిలేలా కొడతాయనే నానుడిని నిజం చేస్తున్నాడు. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 47 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా భీమారంలో అత్యధికంగా 47.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాది ఇదే అత్యధికం. రాష్ట్రంలో 14 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, కొమ్రంభీమ్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల 46 డిగ్రీలకుపైనే టెంపరేచర్ ఉంది. నల్లగొండ, ములుగు, కరీంనగర్, జగిత్యాల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జయశంకర్ ...15లో

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు (టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం) (డిగ్రీలలో)	
భీమారం(మంచిర్యాల)	47.2
గరిమెళ్లపాడు(భద్రాద్రి కొత్తగూడెం)	47.1
సుజాతానగర్(భద్రాద్రి కొత్తగూడెం)	46.8
కొత్తగూడెం(భద్రాద్రి కొత్తగూడెం)	46.8
కమాన్‌పూర్(పెద్దపల్లి)	46.7
కుంచవెల్లి(కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	46.6
పమ్మి(ఖమ్మం)	46.5
కాగజ్‌నగర్(కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	46.5
ఏడూళ్ల బయ్యారం(భద్రాద్రి కొత్తగూడెం)	46.4
ముత్తారం(పెద్దపల్లి)	46.4



బీర్ల కొరత వెనుక..
కార్మికుల కడుపుకోత...రోడ్డున పడిన 1,402 మంది కార్మికులు
ఉత్పత్తి తగ్గించేలా సర్కారు చర్యలు | కంపెనీలకు రూ.1,265 కోట్ల బకాయిలు

- ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతి
- ఉద్యోగావకాశాలు కోల్పోనున్న స్థానికులు

రాష్ట్రంలో బీర్ల కృత్రిమ కొరతను సృష్టించి ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతులిచ్చేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతున్నదనే వార్తలు వినిపిస్తున్నాయి. వారం రోజులుగా ప్రభుత్వ చర్యలు అందుకు బలం చేకూరుస్తున్నాయి. తమ సర్కార్ ఎలాంటి కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతివ్వలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించిన రెండు రోజులకే మధ్యప్రదేశ్‌కు చెందిన సోమ డిస్టలరీస్‌తో పాటు మరో రెండు కంపెనీలు అనుమతి పొందాయి. సర్కార్ చర్యల వల్ల రాష్ట్రంలోని బీర్ల కంపెనీల్లో ఉత్పత్తి లేకపోవడంతో యాజమాన్యాలు కార్మికులను పని నుంచి తొలగిస్తున్నాయి. నాలుగు నెలల్లో 1,400 మంది కార్మికులు ఈ రకంగా రోడ్డున పడ్డారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏ అంశంలోనైనా డిమాండ్, సరఫరా మధ్య సమతూకం లేకుంటే అయితే అనావృష్టి లేకుంటే అతివృష్టి ఏర్పడుతుంది. రాష్ట్రంలో గత రెండు నెలలుగా బీర్ల ఉత్పత్తి, వినియోగం మధ్య సమతూకం లేక పోవడం వల్ల పెద్ద ఎత్తున బీర్ల కొరత ఏర్పడింది. వేసవిలో ప్రతి రోజు రాష్ట్రంలో 2.40 లక్షలు, అన్ సీజన్‌లో 1.20 లక్షల బీర్లు అమ్ముడవుతాయి. యునైటెడ్ బ్రీవరీస్ లిమిటెడ్ గోల్కొండ, యునైటెడ్ బ్రెవరీస్ లిమిటెడ్ వైజాగ్, ఏబీ ఎన్‌బేవ్ చార్మినార్ బ్రీవరీస్, ఏబీ ఎన్‌బేవ్ క్రౌన్‌బీర్ ఇండియా లిమిటెడ్, కార్ల్స్‌బర్గ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, లీల సోన్స్ అనే వరు కంపెనీలు హైదరాబాద్ సమీపంలోని సంగారెడ్డి జిల్లాలో ప్రముఖ బీర్ బ్రాండ్లను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ఆరు కంపెనీలకు నెలకు 70.5 లక్షల కేసుల బీర్లను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉండగా, గత ఐదు నెలలుగా సగటున కేవలం 39.06 లక్షల కేసులను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి. మార్కెట్లో బీర్లకు డిమాండ్ ఉన్నా ఉత్పత్తి తగ్గడానికి సర్కార్ చర్యలే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా సీజన్‌కు అనుగుణంగా ఆబ్కారీ శాఖ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలం, చలికాలంలో రోజుకు ఒక షిఫ్టు చొప్పున, వేసవి ప్రారంభమైతే రెండు, డిమాండ్‌ను బట్టి మూడో షిఫ్టుకు ...15లో

> ఇది బీరు తాగే వారి గురించిన కథనం కాదు. బీరు కంపెనీల్లో ఉపాధి కోల్పోయి రోడ్డెక్కిన కార్మికుల కడుపు కోతకు సంబంధించిన వేలాది కుటుంబాల బాధ.

జమ్మూకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం
లోయలో పడిన బస్సు..21 మంది మృతి
47 మందికి పైగా గాయాలు 15లో..



జయ జయహే తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

గీతాన్ని యథాతథంగా ఆమోదించినట్లు వారికి వివరించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలూ కూర్చారని తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందనీ, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్‌ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలను ఈ మేరకు టీజీగా మార్పు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించామని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందాయనీ, అవి ఇంకా చర్చల దశలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి తుది నిర్ణయమేది జరగలేదనీ, వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్టు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా



అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీవాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రిజానా రెడ్డి ప్రొఫెసర్ కోదండరాం తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

సమావేశంలో పలు సూచనలు

ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఓ మాజీ మంత్రితో పాటు సీపీఐ, సీపీఐ(ఎం) నేతలు పలు సూచనలు చేసినట్టు తెలిసింది. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యంత కీలకమైన విభజన హామీలపై చర్చ జరగాలని పలువురు సూచించినట్టు సమాచారం.

గత పదేండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.. తెలంగాణ అనే పదం తెలంగాణ సాయుధ పోరాటం నుంచే బహు ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో రాష్ట్ర గీతంలో ఆ పోరాట యోధుల ప్రస్తావన ఉండాలంటూ పలువురు సూచించారు. గేయంలో తామెలాంటి మార్పులు చేయలేదనీ, గేయ రచయిత సూచనల మేరకే జరిగిందని వారికి సీఎం ఈ సందర్భంగా వివరించినట్టు సమాచారం.

ఘనంగా నిర్వహించడాన్ని ఆహ్వానిస్తున్నాం: కోదండరామ్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరపాలన్న నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. సీఎంతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల్లో ఉద్యమకారులకు తొలిసారి భాగస్వామ్యం కల్పించడం గొప్ప విషయమన్నారు. చిహ్నంపై గత ప్రభుత్వం ఒక చర్చ సమావేశం పెట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. ప్రజల జీవనం చిహ్నంలో ప్రతిబింబించాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధించిన అంశాలు కూడా ఉండాలనే అభిప్రాయం వచ్చినట్టు తెలిపారు.

లోగోలో చార్మినార్‌ను తొలగించడమంటే
హైదరాబాదీలను అవమానించడమే

- రాజముద్ర మార్పు నిర్ణయాన్ని ఖండిస్తున్నాం : కేటీఆర్



నవతెలంగాణ-చాంద్రయణగుట్ట

రాజముద్ర నుంచి చార్మినార్‌ను తొలగించడమంటే.. హైదరాబాదీ లను అవమాన పర్చినట్టేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాజముద్ర మార్పు నిర్ణయంపై గురువారం హైదరాబాద్ చార్మినార్ వద్ద ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ వారసత్వ సంపద, సంస్కృతికి గుర్తులుగా ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని రాజముద్ర నుంచి తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు జరిగే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. పైగా ప్రజల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను రాజముద్రలో చేర్చితే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే, అమరవీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన కాంగ్రెస్ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోషపడరని అన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి రాజయ్య, బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ నాయకులు ఆకుల శ్రీనివాస్, రాఘవేంద్ర రాజు, చాంద్రాయణగుట్ట కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముప్పిడి రామ్ రెడ్డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిత్వశాఖ అనుమతి తప్పనిసరి : మాజీ ఎంపీ బోయినపల్లి

రాష్ట్ర అధికార చిహ్నం మార్పు విషయంలో కేంద్ర హోం మంత్రిత్వశాఖ అనుమతి తప్పనిసరి అని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిహ్నం మార్పుపై కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసి, నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాను ఢిల్లీలో ఏడాదిపాటు తిరిగితే గానీ అనుమతి రాలేదని గుర్తు చేశారు. చిహ్నం మార్పునకు సంబంధించి తాను కేసు వేస్తానన్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో పడిందని పేర్కొన్నారు.

12, 13 తేదీల్లో ఏఎంవీఐ
అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు వచ్చేనెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదేనెల పది నుంచి 13 వరకు అభ్యర్థులకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించామని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. అందుకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలనీ, వెబ్‌సైట్‌లో ఉండే పత్రాలపై గెజిటెడ్ అధికారుల సంతకం తీసుకోవాలని సూచించారు. ఒరిజినల్ ధ్రువపత్రాలను తేవాలని కోరారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు

- బీజేపీ, బీఆర్ఎస్ నాయకులపై నూతి శ్రీకాంత్‌గౌడ్ ఫైర్


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బీజేపీ, బీఆర్ఎస్‌ల నాయకులు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ ఓబీసీ సెల్ చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ విమర్శించారు. ఆయన నిజాయితీకి నిలువుటద్దమని తెలిపారు. ఉత్తమ్‌పై చేస్తున్న ఆరోపణల్లో పసలేదని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో మంత్రి కమీషన్లు తీసుకున్నారంటూ విష ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి దుష్ప్రచారానికి బీజేపీ, బీఆర్ఎస్ పూనుకుంటున్నాయని విమర్శించారు.

ప్రాభవం కోల్పోతున్న అకాలీదళ్

అందరి చూపూ పంజాబ్ వైపే

సార్వత్రిక ఎన్నికల పోరు చివరి దశకు చేరుకోబోతోంది. ఏడవ, చివరి విడత ఎన్నికల్లో భాగంగా రేపు పంజాబ్‌లో కూడా పోలింగ్ జరుగనుంది. ఎన్నికల ప్రచారానికి గురువారం సాయంత్రంతో తెర పడింది. చివరి దశ పోలింగ్‌లో ఇతర రాష్ట్రాలు కూడా ఉన్నప్పటికీ అందరి దృష్టి పంజాబ్ పైనే ఉండడం విశేషం. పంజాబ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యేది 13 మంది సభ్యులే. ఏ పార్టీ గెలిచినా దాని ఫలితం దేశ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపదు. అయినప్పటికీ పంజాబ్ ఓటర్లు ఇవ్వబోయే తీర్పు ఎలా ఉంటుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తుండదానికి ఓ కారణం ఉంది. పంజాబ్‌లో ఉవ్వెత్తున ఎగసిన రైతు ఉద్యమం కారణంగానే ప్రధాని నరేంద్ర మోడీ వివాదాస్పద వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. 1997 నుంచి ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తున్నాయి. అయితే రైతుల ఆందోళన కారణంగా ఆ పార్టీలు ఇప్పుడు వేర్వేరుగా బరిలో దిగాయి. అవే శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ), బీజేపీ.



ఫిరాయింపుల పైనే బీజేపీ ఆశలు
మత విభజనకు నో ఛాన్స్

కాంగ్రెస్, ఆప్ నుంచి గట్టి పోటీ

మసకబారిన అకాలీల ప్రాబల్యం

చండీఘర్ : సిక్కుల ప్రయోజనాల కోసం కృషి చేసిన సుదీర్ఘ చరిత్ర అకాలీలది. జాతీయ స్థాయిలో కూడా వీరు సిక్కుల కోసం పోరాటాలు చేశారు. కాంగ్రెస్ మినహా ఏదో ఒక పార్టీతో జట్టు కట్టి 1966 వరకూ అకాలీలు అధికారంలో భాగస్వాములయ్యారు. పంజాబ్ రాజకీయాల్లో అకాలీదళ్‌కు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే. అదే సమయంలో సిక్కుల వ్యవహారాల్లో అకాలీల ఆధిపత్యం కొనసాగింది. శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ)పై కూడా వారి పెత్తనమే సాగింది. అయితే 2017 నుంచి పంజాబ్ రాజకీయాల్లో అకాలీల ఆధిపత్యానికి గండి పడడం ప్రారంభమైంది.

ఆ సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. గత లోక్‌సభ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే దక్కాయి. 2022 శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. దీంతో అకాలీల ప్రాభవం మసకబారింది.

కార్యకర్తల బలంతో...

ఈ ఏడాది... ప్రజాబాహుళ్యం కలిగిన నాయకుడు ప్రకాష్ సింగ్ బాదల్ మరణం తర్వాత అకాలీలు తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచారు. గతంలో మిత్రపక్షంగా ఉన్న బీజేపీతో తెగతెంపులు చేసుకొని ఒంటరిగా పోటీకి దిగారు. కాంగ్రెస్ నుండే కాకుండా అమ్‌ఆద్మీ పార్టీ నుంచి కూడా వీరికి గట్టి పోటీ ఎదురవుతోంది. ఇప్పుడు రాష్ట్రంలో అకాలీల పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. మిత్రపక్షం లేకుండా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే శక్తి వారికి లేదు. అయినప్పటికీ అకాలీదళ్‌కు కార్యకర్తల బలం అధికంగానే ఉంది. ఇప్పటికీ ఆ పార్టీని తక్కువగా అంచనా వేయలేమన్నది పరిశీలకుల అభిప్రాయం. పంజాబ్ బచావో నినాదంతో ఆ పార్టీ ముందుకు సాగుతోంది.

ఫిరాయింపులే బలం

ఇక బీజేపీ విషయానికి వస్తే ఫిరాయింపుదారులే దాని బలం. జలంధర్, లూథియానా, పాటియాలా లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు ఇతర పార్టీలకు చెందిన ఎంపీలే. ఫరీద్‌కోట్ నుంచి పోటీ చేస్తున్న హన్స్ రాజ్ హన్స్ గతంలో ఢిల్లీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

బీజేపీ తొలిసారిగా రాష్ట్రంలోని 13 లోక్‌సభ స్థానాలకూ సొంతంగా అభ్యర్థులను నిలిపింది. రాష్ట్ర అధ్యక్షుడు సహా ఆ పార్టీ నేతల్లో చాలా మంది కాంగ్రెస్, అకాలీదళ్ నుంచి వచ్చిన వారే. అకాలీదళ్‌కు అండదండలుగా ఉంటున్న సిక్కులను ఆకర్షించడానికి బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కానీ అవేవీ ఫలించడం లేదు. పైగా రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. బీజేపీ అభ్యర్థులు అన్నదాతల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తోంది.

పారని 'విద్వేష' పాచిక

గతంలో తాను చేసిన ప్రసంగాలను సిక్కులు పట్టించుకోరని, పైగా తాను తీసుకున్న ముస్లిం వ్యతిరేక వైఖరిని సమర్థిస్తారని మోడీ భావిస్తున్నట్లు కన్పిస్తోంది. అయితే పంజాబ్‌లో సిక్కులకు ముస్లింలు అంటే ద్వేషభావమేమీ లేదు. మతం, కులం ప్రాతిపదికన వివక్ష చూపరాదని సిక్కు గురువులు చేసిన బోధనలు వారిపై ఇప్పటికీ ప్రభావం చూపుతున్నాయి. 2014, 2019లో పంజాబ్‌లో మోడీ పర్యటించినప్పుడు అక్కడి సిక్కుల మనసు దోచుకునేందుకు ఆయన ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఈసారి మాత్రం కొంతమేర ఆ ప్రయత్నం చేశారు. సిక్కులతో తనకు రక్తసంబంధం ఉన్నదని చెప్పుకొచ్చారు. గురు గోవింద్ సింగ్ ఎంచుకున్న ఐదుగురిలో ఒకరి తరంతో తనకు సంబంధం ఉన్నదని తెలిపారు. అయితే మోడీ మాటలను సిక్కులు విశ్వసించడం లేదు. పైగా తీవ్రంగా ఖండించారు. మరోవైపు ఆప్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలు ఆరోపణలు చేశారు. కానీ అవి కూడా పంజాబ్ ఓటర్లను ప్రభావితం చేయలేదు.

ఇతర రాష్ట్రాల్లో హిందువులు-ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి విద్వేషాలు వ్యాప్తి చేసేందుకు మోడీ, షా ద్వయం ప్రయత్నించింది. అయితే అది పంజాబ్‌లో సాధ్యం కాదు. ఎందుకంటే పంజాబ్‌లో ముస్లిం జనాభా చాలా తక్కువ. పంజాబ్‌లో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టడం సాధ్యం కాదని తేలిపోవడంతో ఇరువురు నేతలు నీటి నుండి బయటపడిన చేపల మాదిరిగా విలవిలలాడుతున్నారని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

సిక్కులను పట్టించుకోని మోడీ

పంజాబ్‌లో ఎన్నికల ప్రచారానికి నరేంద్ర మోడీ, అమిత్ షా సహా పలువురు జాతీయ నేతలు తరలి వచ్చారు. అయితే వీరి ప్రచారమంతా పట్టణ ప్రాంతాలకే పరిమితమైంది. ఇతర రాష్ట్రాల్లో తాను ప్రస్తావించిన అనేక అంశాలను మోడీ పంజాబ్ ప్రచారంలో లేవనెత్తలేదు. ఆయన చెప్పిన ప్రధానమైన విషయం ఒకటే ఒకటి. ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే కుల ఆధారిత రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తుందని అంటూ ప్రజల్లో భయాందోళనలు రేపే ప్రయత్నం చేశారు. మోడీ తన ప్రసంగాల్లో ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ సిక్కులను విస్మరించారు. పంజాబ్ జనాభాలో వీరు 58 శాతంగా ఉన్నారు.

బీజేపీ తీరుతో కాంగ్రెస్‌కు ఊపిరి

- వ్యూహంతో హస్తం.. అత్యుత్సాహంతో కమలం
- కాంగ్రెస్‌పై కాషాయశ్రేణుల విపరీత ప్రచారాలు
- గత ప్రధానులపై దుమ్మెత్తి పోయడమే పనిగా మోడీ వ్యవహార శైలి
- పాలనను పక్కనబెట్టి కాంగ్రెస్ ముక్త్ భారత్‌పై దృష్టి
- దీంతో బీజేపీపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి
- ఈ సారి ఎన్నికల్లో ఆత్మరక్షణలో పడిన మోడీ పరివారం
- రాజకీయ విశ్లేషకులు, నిపుణుల వెల్లడి





న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా) ప్రచారాన్ని తీవ్రంగానే చేసింది. చాప కింద నీరులా ఎన్నికల ప్రచారాల్లో ఆశించినస్థాయిలోనే రానించగలిగిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండియా కూటమి గెలిచినా, గెలవకపోయినా.. అగ్నిపథ్ పథకం వైఫల్యం, అవినీతి, ఎన్నికల బాండ్లు, మెజారిటీవాదం మరియు రాజ్యాంగ సవరణల ముప్పు, ఇతర విషయాలతోపాటు నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సంబంధిత సమస్యలను లేవనెత్తటం ద్వారా దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక ఆత్మీయ పోరాటానికి మార్గం చూపిందని వారు చెప్తున్నారు. ఒక వ్యూహంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లిందనీ, బీజేపీ మాత్రం అత్యుత్సాహాన్ని ప్రదర్శించిందని అంటున్నారు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంత సీరియస్‌గా ప్రచారాన్ని నిర్వహించినట్టు కనబడలేదనీ, అధికార బీజేపీని ఎదుర్కోవటానికి కాంగ్రెస్ ఏదైనా నిర్దిష్ట వ్యూహాన్ని రూపొందించటానికి కష్టపడిందని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అయితే, ప్రత్యేకించి ఎన్నికల ఏడాదిలో ఫిబ్రవరి 14న పుల్వామా ఉగ్రదాడి బీజేపీకి సానుకూల పరిస్థితులను తీసుకొచ్చిందనిఅంటున్నారు.

బహుశా ఈ కారణంగానే అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఎదురీదాల్సి వచ్చిందనీ, ఫ్రాన్స్ నుంచి రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవినీతి ఆరోపణలను తీవ్రం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్తున్నారు. ముఖ్యంగా, పుల్వామాకు ప్రతిఘటనగా 2019, ఫిబ్రవరి 26న బాలాకోట్ దాడి తర్వాత ఉద్భవించిన పరిస్థితిని బీజేపీ పూర్తిగా ఉపయోగించుకోవటంతో.. కాంగ్రెస్ మోడీపై ప్రయోగించిన "చౌకీదార్ చోర్ హై" నినాదం హస్తం పార్టీకే నష్టాన్ని తీసుకొచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఈ సారి ఎన్నికల్లో ఉగ్రదాడి వంటి భావోద్వేగ సమస్య లేకపోవటం కాంగ్రెస్‌కు కలిసి వచ్చే అంశమని చెప్తున్నారు. "ఇండియా బ్లాక్ లేవనెత్తిన సమస్యలు సామాన్య ప్రజానీకాన్ని ఆలోచింపజేశాయి. కూటమికి సమాజంలోని వివిధ వర్గాల నుంచి మద్దతు లభించటం మొదలైంది. మండల్, కమండల్ నినాదాల అనంతరం ప్రాభవం కోల్పోయిన రాష్ట్రాల్లో తిరిగి పార్టీని నిర్మించుకోవటానికి పరిస్థితులు దోహదపడ్డాయి. బీజేపీకి అంకితభావంతో కూడిన కార్యకర్తల సమూహం ఉన్నదనే అభిప్రాయం ఈ సారి తప్పని రుజువైంది. కాషాయ పార్టీ శ్రేణులు ఈసారి నిరాశలో కూరుకుపోయాయి. వాటిలో ఉత్సాహం లోపించింది. గతేడాది కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ బలపడింది. ఆ తర్వాత ఆ పార్టీకి తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి అనే కొత్త నాయకుడు తెరపైకి వచ్చారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ గెలిచినప్పటికీ, కొంతమంది ఎమ్మెల్యేల ఫిరాయింపులకు పాల్పడటం కొంత తలనొప్పిగా మారింది. ఇక రాహుల్ గాంధీ చేపట్టిన రెండు దేశవ్యాప్త యాత్రలు ఆయన అయిష్ట రాజకీయ నాయకుడంటూ మీడియా సృష్టించిన అపోహను పటాపంచలు చేశాయి" అని తెలుపుతున్నారు.

జూన్ 4న ప్రజల తీర్పు వెలువడనున్నది. అయినప్పటికీ కాంగ్రెస్, ఇతర ఇండియా భాగస్వాముల శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. "2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, ఇండియాకు ఇది చాలా ముఖ్యమైన, సానుకూలమైన అంశం. 2019 లోక్‌సభ ఎన్నికల పరాజయం తర్వాత జీ23 ద్వారా ఏర్పడిన సంక్షోభాన్ని కాంగ్రెస్ అధిగమించింది. కాంగ్రెస్ మాజీ నేతలు కెప్టెన్ అమరీందర్ సింగ్, గులాం నబీ ఆజాద్ రాజీనామాలు ఆ పార్టీపై ప్రభావం చూపలేకపోయాయి. కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలను సజావుగా నిర్వహించింది. మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షుడిగా ఆవిర్భవించారు. ఖర్గే పార్టీలో పాత నాయకుడే అయినా.. ఆయన అనుభవం, దళిత నేపథ్యం ఏదో ఒక విధంగా పార్టీకి అనుకూలంగా పని చేస్తున్నాయి" అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

2024 ఎన్నికలు బీజేపీని ఆత్మరక్షణలో పడేశాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. "గత పదేండ్లలో సర్కారు పనితీరు ఆ పార్టీని ఈ స్థితికి దిగజార్చింది. బీజేపీ తన ఎన్నికల ప్రచారమంతా, ప్రతిపక్షాలు నిర్దేశించిన అజెండాకు అనుగుణంగా సాగించింది. బీజేపీ తన స్వంత అజెండాను ప్రదర్శించటంలో కష్టాన్ని ఎదుర్కొన్నది. గత దశాబ్దంలో, కాంగ్రెస్ ఒంటరిగా, అనేక ఇతర సందర్భాల్లో కూటమి భాగస్వాములతో, ఆయా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీని అనేకసార్లు ఓడించింది. 2018లో బీజేపీ నుంచి ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లను కాంగ్రెస్ తిరిగి లాక్కున్నది. అదే ఏడాది ప్రారంభంలో, కర్నాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీ(ఎస్) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంలో ఇది సహాయపడింది" అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.


దేశవ్యాప్తంగా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల కంటే బీజేపీని ఓడించటం కాంగ్రెస్‌కు ఎప్పుడూ సులభమే అన్నది వాస్తవమని వారు అంటున్నారు. "ఈ ఎన్నికల్లో ప్రధాని మోడీకి సవాల్‌గా మారిన రాహుల్ గాంధీకి జాతీయ స్థాయిలో ఎదుగుదల కనిపించింది. కాంగ్రెస్‌ను ఖతం చేయాలన్న బీజేపీ లక్ష్యం నెరవేరటం కష్టం. పదేండ్ల పాలనలో అధికార బీజేపీ తన ప్రత్యర్థులను పూర్తిగా తుడిచిపెట్టలేకపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పట్ల దేశంలోని ప్రజల్లో ప్రతికూల భావన క్రమంగా తగ్గుతున్నది. ఆ పార్టీ సాధించిన విజయాలను బహిరంగంగా సమర్థిస్తున్న సందర్భాలూ ఉన్నాయి. మోడీ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో నష్టపోతున్నామని ప్రజలు గ్రహిస్తున్నారు. గత పదేండ్లలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై నిరంతర దాడులు జరిగినప్పటికీ.. చాలా మంది ఇప్పుడు ఆయన జీవితం, విజయాల గురించి నిష్పాక్షికంగా చదవటం ప్రారంభించారు.

భారతదేశ మొదటి ప్రధానమంత్రిని అనవసరంగా లక్ష్యంగా చేసుకునీ, కాంగ్రెస్ పార్టీ ప్రాభవాన్ని పూర్తిగా తిరస్కరించిన మోడీ.. ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డారు. అధికారంలో ఉన్నామన్న విషయాన్నే మరిచి, కాంగ్రెస్ గతంలో తప్పులు చేసిందనే ప్రచారాన్నే ఆయన పలు మార్లు వినిపించటం, బీజేపీ శ్రేణులు దీనినే అనుసరించటం ప్రజల్లో విరక్తిని కలిగించింది. దీంతో ఏమి చేయాలో తోచక.. మోడీ చాలా మంది విద్యావేత్తలు, మీడియా వ్యక్తులు, విద్యార్థులు, ఇతర ప్రముఖులను తమకు అనుకూలంగా రావాలని ఒత్తిడి చేశారు. అలాగే, హిందూత్వ శక్తుల అసత్య ప్రచారాన్ని అణచివేయటానికి అసంఖ్యాకమైన యూట్యూబర్‌లు, బ్లాగర్లు, రచయితలు సోషల్ మీడియాను ముంచెత్తారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పట్ల మోడీ, ఆయన పార్టీ పరివారం వ్యవహరించిన విధానమే ఇప్పుడు కాంగ్రెస్‌కు లబ్దిని చేకూరుస్తుండగా.. కాషాయపార్టీకి చేదును కలిగిస్తున్నది. భారత్‌ను కాంగ్రెస్ ముక్త్‌గా మార్చాలనే బీజేపీ అత్యుత్సాహం కాంగ్రెస్ పునరుద్ధరణకు దారితీసింది" అని రాజకీయ నిపుణులు చెప్తున్నారు.

అంతా గప్.. చుప్

ఆరు వేల కోట్ల అదానీ స్కాంపై ఊసే లేదు

- నాసిరకం బొగ్గు కొని నాణ్యమైన సరుకుగా అమ్మకం
- 2014లోనే జరిగినా స్పందించని తమిళ పార్టీలు, ప్రభుత్వం
- సార్వత్రికంలో ప్రధాన పార్టీల నేతలు సైలెంట్
- బొగ్గు అక్రమాలపై విచారణకు సీపీఐ(ఎం) డిమాండ్



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఓ మీడియా సంస్థ ఆరు వేల కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టింది. అదానీ గ్రూప్ 2014లో నాసిరకం బొగ్గును నాణ్యమైన బొగ్గుగా చూపి తమిళనాడు ప్రభుత్వ జనరేషన్-డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాంగెడ్కో)కి విక్రయించిందని లండన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక వారం రోజుల క్రితం ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ ఒప్పందం విలువ అక్షరాలా ఆరు వేల కోట్ల రూపాయలు. భారీ స్థాయిలో జరిగిన కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలేవీ దానిపై స్పందించలేదు. బొగ్గు కుంభకోణంపై ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఓసీసీఆర్‌పీ) రూపొందించిన నివేదికనే ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ప్రచురించింది.

అయితే ఓసీసీఆర్‌పీ నివేదికపై ప్రధాన పార్టీలేవీ వ్యాఖ్యలు చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దశాబ్ద కాలంగా అదానీ, అంబానీలే కాదు కోట్లు కొల్లగొట్టి ..బ్యాంకుల్ని నిట్టనిలువునా ముంచేసి ఉడాయించిన పెద్దల గురించి తెలిసినా...మోడీ ప్రభుత్వం పల్లెత్తుమాట అనలేదు. అక్రమాలకు పాల్పడిన కార్పొరేట్లు, పెద్దల్ని తమ పార్టీలో చేర్చుకోవటమో.. విరాళాలు ఇచ్చిన వారిని కాపాడుకోవడమో చేస్తూ వచ్చింది. అందువల్లే అదానీ బొగ్గు స్కాంలో కోట్లు దండుకున్నా...పోనీలే మనోడు అన్న తీరులోనే వ్యవహరించారు. పిల్లి కండ్లుమూసుకుని పాలు తాగుతున్న చందాన అక్రమార్కులకు అండగా నిలిస్తే.. జాతీయ, అంతర్జాతీయ మీడియాల్లో ఈ ఉదంతం పతాక శీర్షికల్లో నిలించింది. గోడి మీడియా మాత్రం దాన్నుంచి దేశ ప్రజల దృష్టి మరల్చిందని స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ నిలదీస్తే..

పదేండ్లుగా గుజరాత్ దోస్తులైన అంబానీ, అదానీలతో అంటకాగిన మోడీ.. వారిద్దరూ తమవాళ్లు కాదన్నట్టుగా ఎన్నికల ప్రచారాల్లో కాంగ్రెస్ నెత్తిన రుద్దే ప్రయత్నం చేశారు. దీనికి ప్రతిస్పందించిన కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం తగ్గలేదు. కార్పొరేట్లు ఇచ్చిన విరాళాలు సహా అన్నింటిపై విచారణ చేసుకోవాలని ఘాటుగా సమాధానమిచ్చింది. దీంతో బీజేపీ సైలెంట్ అయిపోయింది.

ఏం జరిగింది?

'2014 జనవరిలో అదానీ ఇండొనేషియా నుండి బొగ్గును కొనుగోలు చేశారు. ఈ బొగ్గులో కిలోకు 3,500 కేలరీలు మాత్రమే ఉన్నాయి. ఇదే సరుకును 6,000 కేలరీల బొగ్గుగా చూపించి విక్రయిం చారు. ఆరు వేల కేలరీలు అంటే బాగా విలువైన గ్రేడ్‌గా పరిగణిస్తారు. ఈ అమ్మకం ప్రక్రియ ద్వారా అదానీ రవాణా ఖర్చులు పోను రెట్టింపు కంటే ఎక్కువగానే లాభం గడించారు' అని ఫైనాన్షియల్ టైమ్స్ వివరిం చింది. ఆ సంవత్సరం మొత్తం 22 నౌకల ద్వారా బొగ్గు రవాణా జరిగింది. విద్యుదుత్పత్తి కోసం తక్కువ గ్రేడ్ ఉన్న బొగ్గును ఉపయోగిస్తే ఇంధనాన్ని ఎక్కువ పరిమాణంలో మండించాల్సి వస్తుంది. దీనివల్ల గాలి నాణ్యత పడిపోతుంది. కాలుష్యం పెరుగుతుంది. అంటే అదానీ గ్రూపు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టి లాభార్జనే ధ్యేయంగా అవినీతికి పాల్పడిందని అర్థమవుతోంది.

నోరు మెదపని తమిళ పార్టీలు

తమిళనాడులో ఇంత పెద్ద అవినీతి కుంభకోణం జరిగితే డీఎంకే కానీ, అన్నా డీఎంకే కానీ ఇప్పటి వరకూ పెదవి విప్పలేదు. ఈ కుంభకోణం అన్నా డీఎంకే పాలనలో జరిగినప్పటికీ అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న డీఎంకే పాలక పక్షాన్ని ఎండగట్టలేకపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా మౌనాన్నే ఆశ్రయిం చింది. రాష్ట్రంలో జరిగే ప్రతి పరిణామంపై పత్రికా ప్రకటనలు విడుదల చేసే పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) సైతం నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ కుంభకోణంపై స్పందించింది. కేంద్రంలో ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తామని తెలిపింది. ఇంత బహిరంగంగా అవినీతి జరిగితే కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ ఏం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రశ్నించారు.

2018లోనే ఫిర్యాదు చేశాం

రాజకీయ నాయకుల మౌనం తనకు ఆశ్చర్యాన్ని కలిగించలేదని చెన్నైకి చెందిన స్వచ్ఛంద సంస్థ అరప్పోర్ ఇయక్కమ్ కన్వీనర్ జయరామ్ వెంకటేశన్ వ్యాఖ్యానించారు. ఈ కుంభకోణంపై తాము 2018లో రాష్ట్ర విజిలెన్స్, అవినీతి నిరోధక డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం లేదని చెప్పారు. ఈ విషయాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) కూడా ఆరేండ్ల కిందటే ప్రస్తావించింది. కాగా తనపైవచ్చిన ఆరోపణలను అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. అవి తప్పుడు ఆరోపణలని, ఆధారాలు లేవని తెలిపింది.

విచారణకు సీపీఐ (ఎం) డిమాండ్

2014లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న అన్నా డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, అదానీ గ్రూప్ కుమ్మక్కై ఈ కుంభకోణానికి పాల్పడ్డాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుంభకోణంపై స్పందించేందుకు తమిళనాడు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి తంగమ్ తెన్నరసు అందుబాటులోకి రాలేదు. టాంగెడ్కో అధికారులు కూడా దీనిపై ఏమీ మాట్లాడడం లేదు.

రేపే చివరి దశ పోలింగ్

- చివరి అంకానికి సార్వత్రిక సమరం
- 57 లోక్‌సభ స్థానాలకు, 47 ఒడిశా అసెంబ్లీ స్థానాలకు పోలింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక సమరం చివరి అంకానికి చేరింది. పోలింగ్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. సార్వత్రిక ఎన్నికల ప్రకటనతో మార్చి 16 నుంచి దేశవ్యాప్తంగా మొదలైన ఎన్నికల సందడి గురువారం సాయంత్రం 5 గంటలతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల చివరి దశ (ఏడో దశ) ప్రచారానికి తెరపడింది. శనివారం పోలింగ్ జరగనుంది. ఈ దశలో ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్ జరగనుంది. అలాగే ఒడిశాలో 47 అసెంబ్లీ స్థానాలకూ పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్ (13 సీట్లు), బీహార్ (8 సీట్లు), పంజాబ్ (13 సీట్లు), జార్ఖండ్ (3 సీట్లు), చండీగఢ్ (1 సీటు), పశ్చిమ బెంగాల్ (9 సీట్లు), ఒడిశా (6 సీట్లు), హిమాచల్ ప్రదేశ్ (4 సీట్లు) ఉన్నాయి. అన్ని స్థానాలకు పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.ఈ చివరి దశ ఎన్నికల్లో ఓటింగ్ జరుగుతున్న ప్రధాన స్థానాల్లో ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి సీటు కూడా ఉంది. దీంతో పాటు పశ్చిమ బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ స్థానం నుంచి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి పోటీ చేస్తున్నారు.

ఎన్నికల ప్రచారంలో మోడీ తన పేరును 758 సార్లు చెప్పుకున్నారు

- కానీ.. నిరుద్యోగం గురించి ఒక్కసారి కూడా...

న్యూఢిల్లీ : ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ తన పేరును 758 సార్లు చెప్పుకున్నారని, కానీ నిరుద్యోగం గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గురువారం విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తుది దశకు గురువారం ప్రచారానికి చివరి రోజు సందర్భంగా విలేకరులతో ఖర్గే మాట్లాడారు. 'గత 15 రోజుల్లో మోడీ తన ప్రసంగాల్లో కాంగ్రెస్ పేరును 232 సార్లు, తన పేరును సొంతంగా 758 సార్లు ప్రస్తావించారు. కానీ నిరుద్యోగం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు' అని ఖర్గే అన్నారు. జూన్ 4 తరువాత ఇండియా వేదిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే ఖర్గే నమ్మకంగా తెలిపారు. ఇండియా వేదిక పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మనమందరం కలిసి ఈ దేశానికి ఇండియా వేదిక ప్రభుత్వాన్ని అందిస్తాం. అందర్ని కలుపుకొని ముందుకు సాగుతాం' అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు దేశంలోని ప్రతీ పౌరుడు ఏకతాటిపైకి వచ్చినందుకు ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుంటాయని అన్నారు. 'మతం, విభజనతో ప్రజల్ని తప్పుదోవపట్టించేందుకు ప్రధాని, బీజేపీ నాయకులు లెక్కలేనన్ని ప్రయత్నాలు చేశారు. అయినా ప్రజలు సమస్యలపై దృష్టి పెట్టారు. మేం కూడా సమస్యలపై ఓట్లు అడిగాం.

సంపాదకీయం

నిప్పుతో పశ్చిమదేశాల చెలగాటం!

దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు, తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్ ఉసిగొల్పుతున్న తీరు, అంతర్జాతీయ కోర్టు, ఐరాస, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాదదేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న

> **తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలోఅమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించినప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్షదాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్యపరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.**

లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పదిమంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకుపైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదేపదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేకశక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి.

ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న



మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమనేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతిస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలస్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా అంతం చేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960దశకం నుంచి ఇప్పటివరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు.

2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తుదేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధకుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనికచర్య జరుపుతున్నది.రెండేండ్లు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘశ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరోమలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించి నప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్ష దాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్యపరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.

ఉద్యమాలు విశ్రమించవు


ఆర్. సుధాభాస్కర్

ప్రజలకు అంకితమైన వ్యక్తులకు అలుపురాదు. విశ్రాంతంటూ ఉండదు. ఆశ్చర్యమేమంటే వారికి 'వార్ధక్యం' కూడా దరిచేరదు. ఎప్పటికీ 'యూతే!'. కష్టాలు, కడగండ్లు వారిని వెనక్కి లాగలేవు.


"ముళ్లూ, రాళ్లూ అవాంతరాలెన్ని ఉన్నా ముందు దారి మాది" అని శ్రీశ్రీ తెగేసి చెప్పింది వారి గురించే. త్యాగధనులు కరువైపోతున్న నేటి దశలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ వంటివారు ముత్యపు చిప్ప గొంతులో పడ్డ వర్షపు చుక్కలే. ఆణిముత్యాలనేది వారినే. ఆయన గురించి అనేకమంది నాయకులు ఎన్నో విషయాలు చెప్పారు. ఎంతో రాశారు. ఆయన నుంచి నేటితరం తెలుసుకోవాల్సిందీ, ఆయన్నుండి నేర్చుకోవాల్సింది ఒక కీలక విషయం - కష్టాల్లో పుట్టి, కష్టాల్లోనే ఉద్యమ నిర్మాణం చేసి, చివరికి ఆ కష్టాల్లోనే అసువులు బాసినా 1943లో పార్టీ సభ్యుడిగా ఎత్తిన జెండా 2015లో అంతిమ శ్వాస విడిచే వరకూ 72 ఏండ్లపాటు భుజం మార్చలేదు, జెండా దింపలేదు. పేదరికం ఆయన వెన్నంటే ఉండింది. ఆయన పుట్టిన కులంలో ఇంట్లో తిండి తినే అవకాశంలేని వారు రోజుకొకరి (తమ కులం వారే) ఇంట్లో మధ్యాహ్నం భోజనానికి కుదురుతారు. వారిని వారాలబ్బాయంటారు. రెండు పూటలకి అవసరమైనంత ఎవరూ తినలేరు కదా! రాత్రి ఇంట్లో ఉంటే తింటారు, లేకుంటే పస్తుంటారు. దాంతోపాటు రోజూ గుంటూరు రైల్వే స్టేషన్లో ఉదయం 4 గంటలకే వెళ్ళి పేపర్లు తీసుకుని ఇంటింటికి వేసేవారు. అలా ప్రారంభమైన ఆయన జీవితం చివరి వరకూ అలాగే నడిచిందని ఉభయ తెలుగు రాష్ట్రాల సీపీఐ(ఎం), సీఐటీయూ కార్యకర్తలూ చూసుంటారు. బైక్ లేకుండా హోల్‌టైమరేంటని వాదించే కొందర్ని నేడు చూస్తున్నాం. పూర్తికాలం కార్యకర్తగా పని ప్రారంభించేముందే స్మార్ట్ ఫోన్ డిమాండ్ పెట్టి సాధించుకునే వారినీ చూస్తున్నాం. ఫలానా నాయకులకి బండి ఉండగా నాకు బస్‌పాస్ ఇస్తారా? అని వాదిస్తున్న కొత్త క్యాడర్ కొందర్ని చూస్తున్నాం. కమ్యూనిస్టుల జీవితాలు పూలబాటలో నడవ్వనడానికి కా॥ పర్సా జీవితం ఒక నిదర్శనం.

టీయూలో 'ప్యారాచూట్' నేతలుండరు

సీఐటీయూకున్న ప్రత్యేకతేమంటే అటు యాజమాన్యాలతోనూ, ఇటు కార్మికులతోనూ మాట్లాడగలగడం, అవసరమైతే పోరాడగలగడం, కార్మికులను ఒప్పించుకోగలగడం, కార్మికశాఖ అధికారులతో టాకిల్ చేయడం, వీటన్నిటితో పాటు ఎటువంటి ప్రలోభాలకూ లొంగకుండా కార్మికవర్గ ప్రయోజనాలను అంటిపెట్టుకొని నిలబడటం కీలకమైనవి. ఎటువంటి వ్యక్తిగత ప్రతిష్టలకూ లోనుకాకుండా కింది నుండి, ఎన్ని మెట్లున్నా ఎక్కిరావడం ముఖ్యం. అటువంటివారే సీఐటీయూలో రాణించడం చూస్తాం మనం.

కామ్రేడ్ పర్సా జీవితంలో ఈ ఔన్నత్యం మన కండ్లకు కడ్తుంది. ఉమ్మడి రాష్ట్రకాలం నుండీ పై విషయాన్ని గమనంలో పెట్టుకునే సీఐటీయూ కార్యకర్తల కేటాయింపు చేశాం. పర్సా జీవితాన్ని (ఆయన ఆత్మకథ)ను చదివితే ఒక ట్రేడ్ యూనియన్ నాయకుడు సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఏ విధంగా అంచెలంచెలుగా ఎదగాలో అర్థమౌతుంది. ఆయన జెండా భుజానేసుకుని వలంటీర్ డ్యూటీ చేశాడు. బొగ్గుగని కార్మికుడిగా కామ్రేడ్ శేష గిరిరావుతో ముందు రహస్యంగా యూనియన్ నిర్మాణానికి అవసరమైన పునాదులేర్పాటు చేశాడు. వాస్తవానికి వృత్తిని యూనియన్ నిర్మాణానికి ఏ విధంగా ఉపయోగించవచ్చో పర్సాగారి జీవితమే ఒక పుస్తకం. ఆయన ఆయిల్ ఇష్యూవర్‌గా ఉన్నప్పుడు కార్మికులకు అర్జీలు రాసి పెడ్తున్నాడని, వర్కింగ్ అవర్స్‌లో యూనియన్ పనిచేస్తున్నాడనే సాకుతో ఉద్యోగం నుండి తొలగించింది యాజమాన్యం. ఆ రోజుల్లో "యూనియన్ నిర్మాణం వ్యక్తులతో చేయాలి. ఒక్కొక్కరితో పరిచయాలు పెట్టుకోవాలి. ఒకళ్ళతో పెట్టుకున్న సంబంధం ఇంకొకరికి తెలియకూడదు. తెలిస్తే ఎక్స్‌పోజ్ అవుతుంది. అంతకంటే ముందు ఉద్యోగం పోతుంది. రహస్యంగా చేయాలి" అని రాశారు పర్సా (పేజి 28). ఇలా పని చేయగలిగిన ఏడాదికి ఆ కామ్రేడ్‌ని పార్టీలోకి తీసుకున్నారట (1943లో). ట్రేడ్ యూనియన్ నడపాల్సిన విధానం, పార్టీతో కార్మికుల్ని లింకు చేసిన విధానం వంటి అనేక వివరాలు పర్సాగారు తన ఆత్మకథలో రాశారు.

పత్రికల్లో జరిగే ఎక్స్‌పోజర్ ట్రేడ్ యూనియన్‌లకు ఏవిధంగా ఉపయోగపడ్తుందో కూడా పర్సా గారి అనుభవాల నుండి నేర్చుకోవచ్చు. పర్సాగారి తొలగింపునకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సింగరేణిలో జరిగిన "తొలి మేజర్ యాక్షన్" అని ఆయన రాశారు. ఉద్యోగం వచ్చిన తర్వాత ఆయనే స్వచ్ఛందంగా యూనియన్ పని కోసమే రాజీనామా చేశారు (40వ పేజీ).



రహస్య జీవితం

పర్సా గారి ఆనాటి రహస్య జీవితం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కార్మికులకు ఒకసారి ఫలానా నాయకుడు తమ సమస్యల పరిష్కారంలో కీలక భూమిక పోషిస్తాడని నమ్మకం కుదిరితే, ఆయన కమ్యూనిస్టు నాయకుడు కూడానని అర్థమైతే ఎన్ని నిర్బంధాల నడుమనైనా రాజ్య నిఘా నుండి తప్పించి కడుపులో పెట్టి చూసుకుంటారనేందుకు పర్సా జీవితమే తార్కాణం. 44, 45 పేజీల్లో రాసిన విషయాలు చదివిన ఏ కార్యకర్తకైనా రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆయన రాత్రిళ్లు శ్మశానంలోని సమాధులపైన నిద్ర, పగలు కార్మికుల ఇండ్లల్లో, స్కావెంజర్ వృత్తి చేసుకునే 'రెల్లీ' కార్మికుల మొదలు అగ్రకులాలకి చెందిన కార్మికుల వరకు గడిపారు. ముస్లిం కార్మికులు సైతం ఆయనకు షెల్టరిచ్చారు. చిన్న చిన్న ఇళ్లు. మలమూత్రాలకు సైతం బయటికెళ్లడానికి అవకాశం లేదు. "ఆ తల్లులే ఎత్తిపోశార"ని పర్సా రాశారు. వండి పెట్టడమేగాక ఈ సేవ చేసి నాయకుణ్ణి కడుపులో దాచుకోవడం ఏ విధంగా సాధ్యమో నేటి తరానికి ఊహకందని విషయం.

> **ఆయన కమ్యూనిస్టు నాయకుడు కూడానని అర్థమైతే ఎన్ని నిర్బంధాల నడుమనైనా రాజ్య నిఘా నుండి తప్పించి కడుపులో పెట్టి చూసుకుంటారనేందుకు పర్సా జీవితమే తార్కాణం. 44, 45 పేజీల్లో రాసిన విషయాలు చదివిన ఏ కార్యకర్తకైనా రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆయన రాత్రిళ్లు శ్మశానంలోని సమాధులపైన నిద్ర, పగలు కార్మికుల ఇండ్లల్లో, స్కావెంజర్ వృత్తి చేసుకునే 'రెల్లీ' కార్మికుల మొదలు అగ్రకులాలకి చెందిన కార్మికుల వరకు గడిపారు. ముస్లిం కార్మికులు సైతం ఆయనకు షెల్టరిచ్చారు. చిన్న చిన్న ఇళ్లు. మలమూత్రాలకు సైతం బయటికెళ్లడానికి అవకాశం లేదు. "ఆ తల్లులే ఎత్తిపోశార"ని పర్సా రాశారు. వండి పెట్టడమేగాక ఈ సేవ చేసి నాయకుణ్ణి కడుపులో దాచుకోవడం ఏ విధంగా సాధ్యమో నేటి తరానికి ఊహకందని విషయం.**

ఔరంగాబాద్ జైలు నుండి మరో ముగ్గురితో కలిసి తప్పించుకోవడం, రైలు పట్టాల వెంట మైళ్ళు, మైళ్ళు నడక, ముత్యాల వ్యాపారుల్లాగా బుకాయించి తప్పుకునే ప్రయత్నం వంటివి చదివితే రేపు జూన్ 4 తర్వాత ఎలాంటి పరిస్థితి వచ్చినా తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యం మనకొస్తుంది.

బొగ్గుగని కార్మికుల ఇళ్లలో అనుభవించినంత దుర్భర జీవితం కాకున్నా, ఎమర్జెన్సీలో బహుశా ఆయన అండర్ గ్రౌండ్ జీవితమంతా మల్కాజిగిరిలోని రైల్వే గుమాస్తా పసుపులేటి వెంకటేశ్వర్లు గారింట్లోనే ఉండింది. ఆ సమయంలో ఆయన అందించిన విద్యతో ముందు విద్యార్థి రంగంలోకి, ఆ తర్వాత

> **కష్టాల్లో పుట్టి, కష్టాల్లోనే ఉద్యమ నిర్మాణం చేసి, చివరికి ఆ కష్టాల్లోనే అసువులు బాసినా 1943లో పార్టీ సభ్యుడిగా ఎత్తిన జెండా 2015లో అంతిమ శ్వాస విడిచే వరకూ 72 ఏండ్లపాటు భుజం మార్చలేదు, జెండా దింపలేదు. పేదరికం ఆయన వెన్నంటే ఉండింది. ఆయన పుట్టిన కులంలో ఇంట్లో తిండి తినే అవకాశంలేని వారు రోజుకొకరి (తమ కులం వారే) ఇంట్లో మధ్యాహ్నం భోజనానికి కుదురుతారు. వారిని వారాలబ్బాయంటారు. రెండు పూట్లకి అవసరమైనంత ఎవరూ తినలేరు కదా! రాత్రి ఇంట్లో ఉంటే తింటారు, లేకుంటే పస్తుంటారు. దాంతోపాటు రోజూ గుంటూరు రైల్వే స్టేషన్లో ఉదయం 4 గంటలకే వెళ్ళి పేపర్లు తీసుకుని ఇంటింటికి వేసేవారు. అలా ప్రారంభమైన ఆయన జీవితం చివరి వరకూ అలాగే నడిచిందని ఉభయ తెలుగు రాష్ట్రాల సీపీఐ(ఎం), సీఐటీయూ కార్యకర్తలూ చూసుంటారు.**

సీపీఐ(ఎం) పార్టీలోకి వచ్చిన వ్యక్తి అరుణ. ఆ తర్వాత నా భార్య. మా పెళ్ళి కుదిర్చింది కూడా కామ్రేడ్ పర్సా, నండూరి ప్రసాదరావుగార్లే. మా పెళ్ళికి అధ్యక్షత వహించింది పర్సాగారు కాగా ఆచార్యత్వం వహించింది ఎస్.పి.ఆర్‌గారు. ఆ రకంగా వారితో ప్రయాణం 1980 నుండి 2015 వరకు (35 ఏండ్లు). 1993లో రాష్ట్ర కేంద్రానికి వచ్చిన తర్వాత మరింత పెనవేసుకుంది ఆ ఇద్దరు హేమాహేమీలతో నా (మా) జీవితం.

కార్మికలోకం గురించి రెండు ముక్కలు చెప్పుకోకపోతే కా॥ పర్సాగారి జీవితం గురించి సమగ్రంగా చెప్పుకున్నట్టు కాదు. 'కార్మికలోకం' (సీఐటీయూ నాటి రాష్ట్ర మాస పత్రిక) గురించి ఆయన పడ్డ తపన అసమాన్యమైనది. బహుశా అనితరసాధ్యమైంది. పోస్టల్ డిపార్టుమెంటు ముద్రించిన కార్డు ముక్కల్ని ఎక్కువగా వినియోగించిన వ్యక్తి బహుశా ఆయనేనేమో! కార్మికలోకంలో అంతర్జాతీయ వార్తలు రాయడానికి, లేదా రాసిన దాన్లో లోపాలు సరిదిద్దడానికి ఆయన చివరి వరకూ ప్రయత్నిస్తూనే ఉన్నారు. వ్యక్తిగతంగా నాకు రాసిన ఆ ముత్యాల సరాలన్నిటిని (ఉత్తరాలు) నేను జాగ్రత్త చేసుంటే బహుశా చాలా మంది ఎంత 'ధనవంతుల'య్యేవారో. ఏమేమి తప్పులు రాశామో, వాటిని ఎలా రాసుండొచ్చో తెలియజేసేవారు.

ప్రూఫ్ రీడింగ్, బహుశా ఆయన చూసిన తర్వాత తప్పించుకున్న పొరపాట్లుండవు. అంత పర్‌ఫెక్ట్‌గా ప్రూఫ్ చూసేవాళ్ళు, అడిగి మీదేసుకుని ప్రూఫ్‌లు చూడటం ఆయన దగ్గరే చూసేవాళ్ళం. ప్రతి జిల్లా నాయకులకు గతంలో ఆ జిల్లాలో కార్మికలోకం సర్క్యులేషన్ ఎంతుండేదో గుర్తుచేసి ఆ తర్వాత తగ్గడానికి కారణం ఆరా తీసేవారు. కార్మికులందరితో కార్మికలోకం సర్క్యులేషన్ చేయించిన శాండ్విక్ కార్మికులకూ, నెల్లూరు గూడ్ షెడ్ హమాలీలను ప్రోత్సహిస్తూ 'కార్డు ముక్కలు' రాసే అలవాటుండేది. ఆ రెండు జిల్లాల బాధ్యుడిగా నాకెన్నో అభినందనలు అందేవి.

నాయకులు పుట్టరు, తయారౌతారనేందుకు కామ్రేడ్ పర్సా గారి జీవితమే మనకొక నిదర్శనం.

జూన్ 2న ఏ ఉత్సవంలో ఉన్నా ఒక త్యాగమూర్తి జీవితానికి వందేళ్లని మరువని కార్యకర్తల సమూహమే భారత విప్లవోద్యమానికి ఒక గ్యారంటీ.

(కా॥ పర్సా శత జయంతి సందర్భంగా)

మోడీ చాయ్ బేచ్‌నే జాయేగా, దేశ్‌కో అచ్ఛేదిన్ ఆయేగా!


డాక్టర్ దేవరాజు మహారాజు

'మూర్ఖత్వాన్ని ఉన్నతీకరించి గొప్పగా చెప్పుకోవడం, అనేది నన్ను అమితంగా బాధిస్తుంది. అంతకన్నా నన్ను బాధించేది మరొకటి లేదు' - అని అన్నారు ప్రఖ్యాత శాస్త్రవేత్త, వైజ్ఞానిక రచయిత కార్ల్ సాగన్. వివేచన, మౌనం రెండూ కవల పిల్లలు. అందులో ఒకటి వచ్చిందంటే, దానితో పాటు రెండోది తప్పకుండా వస్తుంది. పిచ్చివాగుడు వాగేవారికి వివేచన ఉండదని ఇక్కడ గోప్యంగా చెప్పడం జరిగింది. మంగళ సూత్రాల మీద మాట్లాడే మన దేశ మహానాయకుడికి ఇది వర్తిస్తుంది కదా!

బీజేపీ ప్రభుత్వానికి అంతర్గతంగా కొన్ని నినాదాలున్నాయి. అవేమంటే "హిందుత్వాన్ని ప్రేమించలేని వాడు భారత దేశాన్ని ఎలా ప్రేమించగలడూ?" అని! "జై శ్రీరామ్ అనని వాళ్లంతా పాకిస్తాన్ వెళ్ళిపోవాలి"- అని! "రోగాన్ని ప్రేమించలేని వాడు శరీరాన్ని ఎలా ప్రేమించగలడూ" - అన్నట్టుగా ఉంది వీరి నినాదం. హిందూ, ముస్లిం, క్రైస్తవం లాంటి మతాలన్నీ "ధర్మవ్యాధులే". ఇందులో హిందూ ధర్మ వ్యాధిని భారత దేశ ప్రజలకు అంటించిన తొలి పేషెంట్ - నరేంద్ర మోడీ. ఈయన ఈ దేశ ప్రజలు ధర్మవ్యాధిని వ్యాప్తి చేయడానికి ప్రధాని గా చేశారా? లేక పరిపాలన చెయ్యమనా? దేశాన్ని దేశంగానే ప్రేమిం చాలి. అందుకోసం ఏదో ఒక ధర్మవ్యాధిని అంటగట్టుకోవల్సిన పనిలేదు. శరీరం వ్యాధిగ్రస్తమయితే ఏం చేస్తాం? చికిత్స చేయించుకుని ఆ వ్యాధిని వదిలించుకుంటాం, కనీసం తగ్గించుకుంటాం. అందువల్ల మతానికీ, దేశానికీ తేడా తెలియని వారు వెంటనే మానసిక చికిత్స చేయించు కోవాలి. దేశం వేరు, మతం వేరు అనేది తెలుసుకోగలగాలి. ప్రపంచంలో ఏ దేశమూ ఏ ఒక్క మతానికీ స్వంతం కాదు కొంచెం ఎక్కువ తక్కువ లుగా ప్రస్తుతం అన్ని మతాల వారు అన్ని దేశాల్లోకి వలస వెళ్ళారు.

మన భారతదేశపు ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడ శతాబ్దాలుగా ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో సంస్కృ తులు సమ్మిళితమై ఉన్నాయి. "మానసిక రోగులు' ముందు ఆ విషయం గ్రహించుకోవాలి! ఈ భూమి, ఈ దేశం ఎవరో తయారు చేసింది కాదు. ఎవరి స్వంత ఆస్తో కాదు. ఇది అందరిది! ఇక విశ్వాసాలు, మతాలూ అంటారా? అవి వ్యక్తిగతంగానే ఉండాలి. ప్రతి ఒక్కరికీ ఆ స్వేచ్ఛ ఉంది. ఈ భూమి జనాన్ని విడదీయడం లేదు. ఈ భూమ్మీద మనిషి ఎప్పుడో ఒకప్పుడు అనాగరిక యుగంలో ఏర్పరుచుకున్న విశ్వాసాలు - ఇప్పుడు జనాన్ని విడగొడుతున్నాయి! అందులోనూ అధికారంలో ఉన్నవారు మూర్ఖంగా మతాన్ని ఉరేగిస్తూ, తాము ఉరేగుతున్నారు. అందుకు ఈ దేశ ప్రజలు ససేమిరా ఒప్పుకోవడం లేదు.

ఈ దేశంలోని మూలవాసులే కొంత కొంత మంది కాలక్రమంలో ముస్లింలుగా, క్రైస్తవులుగా మారారు. తప్పిస్తే, ఇక్కడ ఆ మతాలకు మూలాలు లేవన్నది నిజం. బౌద్ధులుగా ఉన్న ఈ దేశ మూలవాసుల్ని బలవంతంగా శంకరాచార్యులు. రామానుజాచార్యులు, మధ్వాచార్యులు వగైరాలంతా కలిసి వారి వారి కాలాలలో వైదిక మతస్తులుగా మార్చారన్నది నిజం! అందుకు అన్ని ఆధారాలూ ఉన్నాయి. ఇక ఇప్పుడు అన్ని మతాల వారు కలిసి మెలిసి శతాబ్దాలుగా సహజీవనం చేస్తూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ ఒక మిశ్రమ భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేసుకున్న దశలో - ఎవడో వచ్చి, ఇది హిందూ దేశం' అని అంటే కుదరదు. ఈ దేశంలోని ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు ఇంకా అనేకానేక మతాల వారు అందరూ ఈ దేశ మూలవాసులే!

లక్షల సంవత్సరాలు వెనక్కి వెళ్లి జీవ పరిణామ దశలు గమనిస్తే, పెద్ద ఎత్తున జరిగిన మానవ వసరుల విషయం క్షుణ్ణంగా గ్రహిస్తే, ఈ దేశానికి అందరి కందరూ వలస వచ్చిన వారే అయితే తొలుత వచ్చిన ఎన్నో మానవ జాతుల్లోంచి లక్షల సంవత్సరాల కాలంలో హోమోసెపియన్లు విడివడి, క్రమంగా నాగరికతను ఏర్పరుచుకుంటూ వచ్చారు. వ్యవసాయం అభివృద్ధి చేసుకుని ప్రశాంతంగా జీవించారు. వారే ఈ దేశ మూలవాసులు. ఆ సమయంలో గుర్రాల మీద వలస వచ్చిన వారు బ్రాహ్మణార్యులు. వారు, తమ ఆధిక్యతను చాటుకోవడానికి తమను భగవంతుడి స్థానంలో నిలుపుకున్నారు. మిగతా వారిని కుల సంస్కృతి ప్రకారం నిచ్చనమెట్ల వ్యవస్థగా విభజించారు. మూల వాసులు ఈ విషయం క్షుణ్ణంగా అవగతం చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ - మూలవాసులంతా వైదిక మత ఆచారాలను అనుకరిస్తూ అదే గొప్ప సంస్కృతి, అదే గొప్ప సంప్రదాయం అనే భ్రమలో ఉండకూడదు. వారిని బానిసల్లా తొక్కి పెట్టడానికి హైందవమెంత క్రూరంగా ప్రవర్తించిందో తెలుసుకోవాలి. ప్రపంచానికి తొలిసారి భౌతిక వాదాన్ని వివరించిన వారు మన చార్వాకులు. వారేం చెప్పారో తెలుసుకోరు. ఆ తర్వాత వచ్చిన బౌద్ధం, జైనం సూచించిన జీవన విధానం గూర్చి తెలుసుకోరు. వీటన్నిటినీ నాశనం చేస్తూ దౌర్జన్యంగా వచ్చి పెత్తనం చెలాయి ంచిందే వైదిక మతం కదా? తర్కబద్ధమైన, మానవీయ విలువలతో కూడిన చార్వాకాన్ని, బౌద్ధాన్ని, వదిలేసి మూర్ఖ పండితులు రూపొందించిన హైందవాన్ని అనుకరించడం విచారకరం. తాము గొప్ప దైవ శక్తులమై పొయ్యామ నుకోవడమంత హాస్యాస్పదమైన విషయం మరొకటి ఉండదు. అయితే మూలవాసులు ఈ విషయం ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. వివేకవంతుడెప్పుడూ మనువాద సంస్కృతిని, బ్రాహ్మణిజాన్ని సమర్థించడు.

సరే, అ విషయాలు అలా ఉండనిచ్చి మనువాదం పునాదులుగా గల బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏం చెపుతూ ఉందో చూద్దాం! వారి మాటల వెనుక ఎంత నిజాయితీ ఉందో పరిశీలిద్దాం! కాంగ్రెస్ వారు, ఇతర ప్రతిపక్షాల వారు కుటుంబ రాజకీయాలు చేస్తున్నారని మోడీ గొంతు చించుకుంటూ ఉంటాడు కదా? తను కూర్చున్న కుర్చీ అడుగున ఎన్ని గోతులున్నాయో, ఆ గోతుల్లో ఎన్నెన్ని కుటుంబాలున్నాయో ఏ మాత్రం చూసుకోడు. తమ బీజేపీ కుటుంబాల వైపు లేదా భాగస్వాములైన ఎన్డీయే కూటమి కుటుంబాల వైపు చూసుకుంటే కుటుంబ రాజకీయాలంటే ఏమిటో తెలిసొచ్చేది. ఉదాహరణకు మనమిక్కడ కొన్ని కుటుంబాల గురించి చూద్దాం. ఏం? ఇవి కుటుంబ రాకీయాలూ వారసత్వ రాజకీయాలూ కావా? - ప్రణీత్ కౌర్: పంజాబ్ మాజీ సీఎం, అమరిందర్ సింగ్ భార్య - బన్సురీ స్వరాజ్: సుష్మా స్వరాజ్ కుమార్తె - సీతా సోరెన్ : జేఎంఎం నేత శిబుసోరెన్ కోడలు - గీతా కోడా: జార్ఖండ్ మాజీ సీఎం మధుకోడా భార్య - జ్యోతి మిర్ధా : మాజీ ఎంపీ నాథూరామ్ మిర్ధా మనుమరాలు- గాయత్రి సిద్ధేశ్వర: కేంద్ర మాజీ మంత్రి జీఎం సిద్ధేశ్వర భార్య - నవనీత్ రాణా: మాజీ ఎమ్మెల్యే రవి రాణా భార్య - మాళవికా దేవి. మాజీ ఎంపీ అర్క కేసరి దేవ్ భార్య - కృతిసింగ్ దేవ్ వర్మ: త్రిప్రామోరా పార్టీ వ్యవస్థాపకుడు ప్రద్యోత్ కిషోర్ - మాణిక్య దేవ్ వర్మ సోదరి: పురంధరేశ్వరి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కుమార్తె. ఇవి కొన్ని మాత్రమే - వీళ్ళంతా ఎన్డీయే భాగస్వాములు - బీజేపీ ప్రభుత్వంతో భుజం భుజం రాసుకుని తిరిగేవారు - మోడీ, షాలకు ఎందుకో తమ చుట్టూ ఉన్నవారు కనబడరు. తమకు ఉన్న కంటి దోషం బాగు చేయించుకోరు.

ఈ మధ్య తనే ఏర్పాటు చేసుకున్న ఇంటర్వ్యూలలో మోడీ చిత్ర విచిత్రమైన విషయాలు చెపుతున్నాడు. తన తల్లి బతికి ఉన్నంత కాలం తను ఆమె కుమారుడనేనని అనుకున్నాడట. ఆమె మరణించిన తర్వాత, తనకు ఒక బలమైన విశ్వాసం కలిగిందట. అదేమంటే, ఆభగవంతుడే తనను నేరుగా ఈ భూమ్మీదికి అంటే ఈ దేశానికి పంపించాడనీ! తనతో ఏవేవో సత్కార్యాలు చేయిస్తున్నాడనీ అనిపిస్తోందట! కని పెంచిన తల్లి విలువను తగ్గించి, కనపడని దేవుని మహిమకు ప్రాధాన్యమిచ్చే వాడికి అసలు మనిషికి ఉండే విలువ ఉంటుందా? సీరియస్‌గా ఆలోచించవల్సిన విషయం! ఏమైనా ఇట్లాంటి మాటలతో ఈయన మోడీబాబా అయిపొయ్యాడు. ఇలాంటి వెర్రిమాటలు చెప్పే దొంగబాబాలకు దేశంలో కొదువలేదు. వాళ్లలో కొందరు కటకటాల పాలయ్యారు కూడా! ఈయన ఆ దారిలోనే నడుస్తున్నాడేమోననే అనుమానం ఈ దేశ ప్రజలకు కలుగుతోంది. "వారిపై వారికి అంత విశ్వాసం ఉంటుందంటే, అది కేవలం వారి ముఢత్వం వల్లనే" నని అన్నాడు జర్మన్ రచయిత ఫ్రాంజ్ కాఫ్కా తన రచన 'ద ట్రయల్' లో ఒక చోట.

దేశ ప్రధానిని విమర్శించొచ్చా? అని కొందరు ఆందోళన పడుతుంటారు. నిజమే కానీ - ఎప్పుడూ? ఆయన ఆ స్థానానికి, ఆ పదవికి గౌరవమిస్తూ మాట్లాడినప్పుడు, వ్యవహరించినప్పుడు కదా? ఆయనకు ఆ గౌరవం దక్కేదీ? ఆయనే తన పదవిని స్థాయిని మరిచినప్పుడు, రాజ్యాంగాన్ని అతిక్రమించినప్పుడు - ఆయనను విమర్శించే హక్కు ఆయనే ఇతరులకు ఇచ్చినట్టవుతుంది. - పైగా, ఎలక్షన్ కాలంలో ఆయన ఒక అభ్యర్థి మాత్రమే! పూర్తి స్థాయి ప్రధాని కాదు. ప్రధాని అయినంత మాత్రాన అధికారాలు ఉంటాయి కానీ, సామాన్య పౌరుడి కన్నా అధికంగా హక్కులేవీ ఉండవు. పరిపాలన మీద దృష్టి పెట్టలేని వాడు అధికారాన్ని దుర్వినియోగమే బాగా చేయగలడని నిరూపించాడు కూడా! అందువల్ల, విమర్శలకు అతీతుడుగా ఎలా ఉండగలడూ? ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినందువల్లనే కదా ఒక పేదింటి చాయ్‌వాలా దేశ ప్రధాని అయ్యాడూ? గతంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రధానులున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారేమిచ్చారూ? ఆలోచించుకునే పనిలేదా? వారణాసి ఎలక్షన్ ర్యాలీలో బీజేపీ నేత సంబిత్ పాత్ర - 'పూరీ జగన్నాధుడు మోడీజీ భక్తుడని - ఒళ్లు తెలియకుండా ప్రసంగిం చాడు. తర్వాత మీడియా ముందుకొచ్చి తను ఒకటి మాట్లాడబోయి ఒకటి మాట్లాడానని - విషయం రివర్స్‌లో చెప్పానని క్షమాపణలు కోరాడు. ఆ దేవుడిని ఆ దేశ ప్రజల్నీ బతిమిలాడుకున్నాడు. బీజేపీ నేతల మాటలూ చేతలూ ఇలా రివర్స్‌లోనే ఉంటాయి.

> **దేశ ప్రధానిని విమర్శించొచ్చా? అని కొందరు ఆందోళన పడుతుంటారు. నిజమే కానీ - ఎప్పుడూ? ఆయన ఆ స్థానానికి, ఆ పదవికి గౌరవమిస్తూ మాట్లాడినప్పుడు, వ్యవహరించినప్పుడు కదా? ఆయనకు ఆ గౌరవం దక్కేదీ? ఆయనే తన పదవిని స్థాయిని మరిచినప్పుడు, రాజ్యాంగాన్ని అతిక్రమించినప్పుడు - ఆయనను విమర్శించే హక్కు ఆయనే ఇతరులకు ఇచ్చినట్టవుతుంది. - పైగా, ఎలక్షన్ కాలంలో ఆయన ఒక అభ్యర్థి మాత్రమే! పూర్తి స్థాయి ప్రధాని కాదు. ప్రధాని అయినంత మాత్రాన అధికారాలు ఉంటాయి కానీ, సామాన్య పౌరుడి కన్నా అధికంగా హక్కులేవీ ఉండవు. పరిపాలన మీద దృష్టి పెట్టలేని వాడు అధికారాన్ని దుర్వినియోగమే బాగా చేయగలడని నిరూపించాడు కూడా! అందువల్ల, విమర్శలకు అతీతుడుగా ఎలా ఉండగలడూ? ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినందువల్లనే కదా ఒక పేదింటి చాయ్‌వాలా దేశ ప్రధాని అయ్యాడూ?**



మోడి విదేశాలకు వెళ్లినా, విదేశీ నాయకులు ఈ దేశం వచ్చినా కొన్ని విషయాలు తప్పకుండా ఉంటాయి.! 1. ఇరు నాయకులు షేక్‌హాండ్ ఇచ్చుకోవడం 2. కౌగిలించుకోవడం. 3. పార్కులు తిరగడం. 4. ఇవన్నీ ఫొటోలు తీయించుకోవడం - ఏ దేశంతో ఏ ఒప్పందమైందో, ఆ ఎగ్రిమెంట్‌లో ఏమి రాసి ఉందో - ఈ ఆరోతరగతి డ్రాపవుట్ అవినీతి రాజాకు (క్రేజీవాల్ ఇచ్చిన బిరుదు) తెలియదు. అందువల్ల మోడీ దేశాన్ని ఎలాంటి ప్రమాదస్థితిలోకి నెట్టాడో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలి! మళ్లీ అధికారంలోకి రాకుండా చేయాలి!! రాబోయే కొత్త ప్రభుత్వం మోడీ దోచుకున్నదంతా కక్కించాలి - దాన్ని దేశాభివృద్ధికి ఖర్చు చేయాలి. ఈ అబద్ధాల ప్రభుత్వం పోయి, నిజాల ప్రభుత్వం - నిజాయితీ గల ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశిద్దాం!! అచ్ఛేదిన్ వచ్చేది అప్పుడే.

- కేంద్ర సాహిత్య అకాడమీ విజేత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ : (మెల్బోర్న్ నుంచి)

మణిపూర్ మారణహోమంలో...
నడి రోడ్డుపై నగ్నంగా
నా "తల్లి"ని ఊరేగించిన రోజే....
ఆమె గౌరవం
"సిలువ"వేయబడింది.

మతమనే విశ్వాసాన్ని
మౌఢ్యంగా మార్చి అన్యమతస్తుల
జీవన విధానాన్ని ధ్వంసం చేసి

సంస్కృతి... మనుస్మృతి

సంస్కృతిని మనుస్మృతిగా
మార్చే కుట్రలు మొదలైన్నాడే
మనుషుల్లో
మానవత్వం మంటకలిసింది.

పరమత సహనానికి పాతరేసి
మత విద్వేషాలను పెంచి పోసిన
నా దేశంలో నిత్యం
కుల,మతాల పేరుతో దాడులు
తినే తిండిపై, వేసుకునే బట్టపై,
ప్రశ్నపై,ఆలోచనపై, జ్ఞానంపై
ఆంక్షలనే సంకెళ్లు వేయబడ్డాయి

మేధావులు జైళ్లల్లో
నేరగాళ్లు రాజకీయాల్లో
అన్నదాతలు ఆందోళనల్లో
యువతరం విధిలేక వీధుల్లో
దేశ సంపద కొందరి చేతుల్లో
సమాజం ఆర్థిక అసమానతల్లో
ఇది వెలుగుతున్న నా భారతదేశం

కుల మతాల పేరుతో కుట్రలు
దేవుళ్ల పేరుతో రాజకీయాలు
దేశభక్తి ముసుగులో దోపిడీలు
ఇవి నేటి నీచ రాజకీయాలు
ఇవి గ్రహించాలి యువకిశోరాలు

- బాదావత్ రాజు

కృత్రిమ కొరత

సృష్టిస్తున్న వారిపై పీడీ కేసులు

- విత్తనాలపై కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వ్యాపారులపై పీడీ కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2న జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీఏడీ, వ్యవసాయ శాఖల కార్యదర్శి రఘునందన్‌రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ...ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గతేడాది కంటే అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఆందోళన చెందొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని అన్నారు. వీటితోపాటు జీలుగ విత్తనాలను కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉంచామని తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాలవద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ ఈ అంశంపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలన్నారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయనే విధంగా వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.

కలెక్టర్ల చేతుల మీదుగా పతాకావిష్కరణ

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండున రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులర్పించిన అనంతరం... కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, ఇతర ప్రముఖులను, జిల్లా అధికారులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి రావాలంటూ అమర వీరుల కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్టు తెలిపారు.

ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

అవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. జూన్ 2న సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు రెండు గంటల పాటు ట్యాంక్‌బండ్ వద్ద అవతరణ వేడుకలను ఉత్సవంలా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు బ్యాండ్‌తో కార్నివాల్, జయజయహే తెలంగాణ అనే రాష్ట్ర గీతంతో కూడిన ఫ్లాగ్‌వాక్, రాష్ట్రంలోని సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని తెలిపే వివిధ జానపద, గిరిజన కళారూపాలు, ప్రదర్శనలు మొదలుకుని బాణాసంచాలు కాల్చి కార్యక్రమానికి ముగింపు పలికే వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సందర్శకుల కోసం ఫుడ్ కోర్ట్ లు, షాపింగ్ స్టాల్స్, గేమింగ్ జోన్లు ఏర్పాటు చేసి అక్కడికి వచ్చే వారికి ఇబ్బందులు కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం సజావుగా, ప్రభావవంతంగా జరిగేలా ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించడం ద్వారా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సీఎస్ ఆదేశించారు. పార్కింగ్, బందోబస్తుకు తగిన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీలు దానకిషోర్, శ్రీనివాస్‌రాజు, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్‌రావు, టీఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ అమ్రపాలి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాష్ట్ర గీతం

గుర్తుకు రాలేదు

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదేండ్లు అధికారంలోకి ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్ర గీతం ఏనాడూ గుర్తుకు రాలేదని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'జయ జయ హే' గీతాన్ని అధికారికంగా గుర్తించగానే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకపోతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకులు కీరవాణిని ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యక్తి అంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి సంబంధం లేని మంచు లక్ష్మి, రకుల్ ప్రీత్‌సింగ్, సమంతలను బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించినప్పుడు ఆ సోయి ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు.

FLORA CORPORATION LIMITED

Registered Office: Plot No.57, Text Book Colony, Secunderabad, Hyderabad Telangana- 500009
E.mail : csfloracorp@gmail.com / Website: www.floracorp.in / CIN:L01403TG1988PLC154725

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన ప్రస్తుత సంవత్సరానికి 31.03.2024	ముగిసిన గత సంవత్సరానికి 31.03.2023	ముగిసిన త్రైమాసికం 31.03.2024	గత సం॥లో ముగిసిన సంబంధిత త్రైమాసికం 31.03.2023
		ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	14514.46	3700.77	7224.85	2138.08
2	కాలవ్యవధి కొరకు కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	51.92	12.22	1.96	-38.88
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	51.92	12.22	1.96	-38.88
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	38.42	8.73	0.96	-11.76
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	38.42	8.73	0.96	-11.76
6	ఈక్విటీ వాటా మూలధనం	873.39	873.39	873.39	873.39
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-440.31			
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/- చొప్పున) (ఎ) బేసిక్:	0.44	0.1	0.01	-0.13
	(బి) డైల్యూటెడ్:	0.44	0.1	0.01	-0.13

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలలో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Flora corporation Limited
సం/-
రాజేష్ గాంధీ
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

విత్తనాలు అందుబాటులో ఉంచాం

- కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వానాకాలానికి సంబంధించి రైతులకు కావాల్సిన విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మెన్ అన్వేష్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వానాకాలానికి నెల రోజుల ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేసినట్టు చెప్పారు. పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 55 లక్షల ఎకరాలకు సరిపడా కోటి 18 లక్షల పత్తి విత్తనాలను ఇప్పటికే ఆయా జిల్లాలకు పంపించినట్టు చెప్పారు. 10 లక్షలకు పైగా ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేశారని వివరించారు.

టీపీసీసీ లీగల్ సెల్

కన్వీనర్‌గా ఇనాయతుల్లా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది ఇనాయతుల్లా ఎంపిక య్యారు. ఈమేరకు గురువారం రాష్ట్ర చైర్మెన్ అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. తనను లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించినందుకు కాంగ్రెస్ జాతీయ నాయకులకు, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, లీగల్ రాష్ట్ర చైర్మెన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన శక్తిమేరకు పార్టీకి సేవలందిస్తానని పేర్కొన్నారు.

బ్యాంకుల అభివృద్ధి కోసమే సంఘాలు

- ఆర్ శ్రీరామ్ • ఘనంగా ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ - హైదరాబాద్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్‌కు చెందిన లోకల్ హెడ్ ఆఫీస్ యూనిట్ గురువారం గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకుంది. హైదరాబాద్‌లోని కోటిలో ఎల్‌హెచ్‌ఓ భవన ప్రాంగణంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్‌హెచ్‌ఓ ప్రధాన శాఖ, ఇతర కార్యాలయాల సంయుక్త యూనిట్ 1969లో ఏర్పాటయ్యింది. బ్యాంకింగ్ పరిశ్రమలోని ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు పి లక్ష్మీ నరసయ్య 1969 నుంచి 1974 వరకు మొదటి స్థానిక కార్యదర్శిగా పని చేశారు. 1974 సంవత్సరంలో ఎల్‌హెచ్‌ఓ కోసం ఎస్‌బీఐఎస్‌యూహెచ్‌సీ ప్రత్యేక స్థానిక యూనిట్ ఏర్పడింది. దీనికి 1974 నుంచి ఆర్‌కె మోహియుద్దీన్ నాయకత్వం వహించారు. గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సంబంధించి, ప్రతిష్టాత్మక ఎల్‌హెచ్‌ఓ యూనిట్ గత స్థానిక కార్యదర్శులను ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్ అధ్యక్షత వహించగా, ఎస్‌బీఐఎస్‌యుహెచ్‌సీ జనరల్ సెక్రటరీ, ఏఐఎస్‌బీఐఎస్ఎఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బ్యాంకుల్లో ట్రేడ్ యూనియన్ల పాత్ర గురించి వివరించారు. ఇది సభ్యుల సంక్షేమం కోసం మాత్రమే కాకుండా బ్యాంకు అభివృద్ధి, శ్రేయస్సు కోసం కూడా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్యదర్శి సి శివప్రసాద్, ఎల్‌హెచ్‌ఓ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాగా.. యూనియన్ సభ్యులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేశారని శివ ప్రసాద్ తెలిపారు.

SKYLINE VENTURES INDIA LIMITED

CIN: L45200TG1988PLC009272
Regd. Off: Flat No. 102, HEMU, Vitalrao Nagar, Hitech City, Madhapur, Hyderabad, Telangana, 500081. Ph: +91 40-23352185.
Website: www.slvdigital.in, Email id: csskylineventures@gmail.com.

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
		ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	-	-	-	-	-
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(1.34)	(59.45)	(0.59)	(61.97)	(2.36)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(1.34)	(59.45)	(0.59)	(61.97)	(2.36)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(16.53)	(44.23)	(0.60)	(61.93)	(2.42)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియుఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(16.53)	(44.23)	(0.60)	(61.93)	(2.42)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	396.67	396.67	396.67	396.67	396.67
7	ఇతర ఈక్విటీ (ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-		64.53
8	వాటా ఒక్కింటికి రాబడి రూ.10/- చొప్పున (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
	బేసిక్ : (రూ.లో)	(0.42)	(1.12)	(0.02)	(1.56)	(0.06)
	డైల్యూటెడ్: (రూ.లో)	(0.42)	(1.12)	(0.02)	(1.56)	(0.06)

గమనికలు:
31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్న సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. అవి సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీ అనగా బిఎస్ఇకి దాఖలుచేయబడినవి. 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్లు అనగా: www.bseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.slvdigital.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Skyline Ventures India Limited
సం/-
శ్రీ.నాగ విశ్వేశ్వరరావు ఎల్
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 03623325

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

GOLDEN CARPETS LTD

(CIN No. L17220TG1993PLC016672)
Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన సంవత్సరం	ముగిసిన సంవత్సరం
	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	30.04	20.43	15.46	88.41	70.13
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల కు ముందు)	7.34	(3.86)	(10.05)	(6.90)	(20.16)
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	7.34	(3.86)	(10.05)	(6.90)	(20.16)
పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	7.34	(3.86)	(10.05)	(4.77)	(19.58)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	7.34	(3.86)	(10.05)	(4.77)	(19.58)
ఈక్విటీ వాటా మూలధనం	649.02	649.02	649.02	649.02	649.02
గత సం॥లో ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)					
వాటా ఒక్కింటికి రాబడులు (రూ.-/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
1. బేసిక్	0.11	(0.06)	(0.15)	(0.07)	(0.30)
2. డైల్యూటెడ్	0.11	(0.06)	(0.15)	(0.07)	(0.30)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: (https://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928) లో అందుబాటులో ఉంటాయి.
మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలు అనునవి ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభనష్టాల ఖాతాలో వర్తించునట్లుగా సర్దుబాటు చేయబడినది.
నాల్గవ త్రైమాసికపు కాలంలో గత త్రైమాసికాల్లో అందించిన డైరెక్టర్ల రెమ్యునరేషన్‌ను కంపెనీ ద్రిటెన్ బ్యాక్ చేసింది. పై పేర్కొన్న సర్దుబాటు కారణంగా, నాల్గవ త్రైమాసికం పాటిజివ్ ఫలితాన్ని చూపిస్తుంది.

for Golden Carpets Ltd.
సం/-
శ్రీ క్రిష్ణ నాయక్
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 30 మే, 2024
ప్రదేశం: హైదరాబాద్

Premier Explosives Limited

CIN: L24 110TG 1980 PLC 002633
Regd. Office: 'Premier House', 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad - 500015.
Email: investors@pelgel.com Phone: 040-66146801-5 Fax: 040-27843431 Web: www.pelgel.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ అండ్ కన్సాలిడెటేడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, సూచించినట్లుగా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్				
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి	
		31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	8679.03	4455.98	5232.08	27171.67	20203.01	8679.03	4455.98	5232.08	27171.67	20203.01
2	మినహాయింపుగల ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	1033.13	237.70	296.37	4024.65	895.69	1050.11	244.12	314.34	4061.74	932.47
3	మినహాయింపుగల ఐటం (వాలెంటరీ రిటైర్‌మెంట్ వ్యయాలు)	-	-	-	-	-	-	-	-	-	-
4	పన్నుకు ముందు లాభం/(నష్టం)	1,033.13	237.70	296.37	4,024.65	895.69	1,050.11	244.12	314.34	4,061.74	932.47
5	పన్ను తరువాత లాభం/(నష్టం)	663.12	167.06	233.54	2,812.15	668.49	678.04	171.70	242.76	2,841.76	696.52
6	పూర్తి సమగ్ర ఆదాయం	608.39	149.89	278.33	2,703.94	663.46	623.31	154.53	287.55	2,733.55	691.51
7	ఈక్విటీ వాటా మూలధనం	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22
8	రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి ఇతర ఈక్విటీ	-	-	-	20,951.07	18,429.92	-	-	-	20,942.06	18,397.40
10	వాటా ఒక్కింటికి రాబడులు/(నష్టం) రూ.10/- చొప్పున (వార్షికం కానిది) -మినహాయింపుగల ఐటంల తరువాత										
	బేసిక్ (రూ.)	6.16	1.56	2.17	26.15	6.22	6.28	1.58	2.24	26.37	6.42
	డైల్యూటెడ్ (రూ.)	6.16	1.56	2.17	26.15	6.22	6.28	1.58	2.24	26.37	6.42

గమనిక: 31 మార్చ్, 2024 మరియు 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన అంకెలు మరియు ప్రస్తుత మరియు గత ఆర్థిక సంవత్సరాలు అనగా 2023-24 మరియు 2022-23 యొక్క మూడవ త్రైమాసికం వరకు ప్రచురించిన సం॥ నుండి ఆడిట్‌చేయని అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.
పై పేర్కొన్న నివేదిక నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల సారాంశం వారి సంబంధిత వెబ్‌సైట్స్ అనగా www.nseindia.com మరియు www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.pelgel.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Premier Explosives Limited
టి.వి.చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్

సికింద్రాబాద్
30 మే, 2024

NAGARJUNA AGRITECH LIMITED

CIN: L01119TG1987PLC007981
Regd.off: 56, Nagarjuna Hills, Panjagutta, Hyderabad, Telangana, 500082
URL: www.nagarjunaagritechlimited.com, email:csnatl2020@gmail.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి కంపెనీ యొక్క ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ అనుసరించి సిద్ధంచేయబడినవి

(రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	73.66	73.28	96.09	246.51	264.50
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(పన్ను & మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	218.53	-109.87	-4.39	-44.38	(16.88)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలతరువాత)	-199.88	79.00	-	417.35	(16.88)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలతరువాత)	-258.98	79.00	-4.39	358.35	-16.88
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్నుతరువాత)	-239.28	79.00	32.79	378.05	20.30
6	ఈక్విటీ వాటా మూలధనం	936.91	936.91	936.91	936.91	936.91
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) బేసిక్: (రూ.)	-2.76	0.84	-0.05	3.82	-0.18
	డైల్యూటెడ్ (రూ.)	-2.76	0.84	-0.05	3.82	-0.18

గమనిక:
1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. అవి ఆడిట్‌కమిటీచే సమీక్షించబడినవి & 30.05.2024 నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా రికార్డుపై తీసుకోబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలుచేసిన 31.03.2024తోముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్స్:(www. bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.nagarjunaagritechlimited.com) పై కూడా అందుబాటులో ఉన్నాయి.

For Nagarjuna Agritech Limited
సం/-
డా.కె వి ఎల్ఎస్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

GENESIS IBRC INDIA LIMITED

(FORMERLY, 'SSK LIFESTYLES LIMITED')
CIN: L01119TG1987PLC007981
Regd.off: 56, Nagarjuna Hills, Panjagutta, Hyderabad, Telangana, 500082
URL: www.nagarjunaagritechlimited.com, email:csnatl2020@gmail.com

31-03-2023తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(మొత్తాలు లక్షల్లో ఇపిఎస్ మినహా)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి ఆదాయం					
	ఎ) ఆపరేషన్ల నుండి ఆదాయం	-	-	-	0.00	
	బి) ఇతర ఆపరేటింగ్ ఆదాయం	-	-	-	0.00	
	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	-	-	-	0.00	-
2	వ్యయాలు					
	ఎ) ఎంప్లాయి బెనిఫిట్ వ్యయాలు	1.05	1.05	0.00	0.00	3.85
	బి) ఫైనాన్స్ కాస్ట్	-	-	-		
	సి) తరుగుదల	-	-	-		
	డి) ఇతర వ్యయాలు	0.00	1.40	5.42	0.00	413.84
	పూర్తి వ్యయాలు	1.05	2.45	5.42	0.00	417.69
3	పన్నుకు ముందు లాభం/(నష్టం)	(1.05)	(2.45)	(5.42)	(0.00)	(417.69)
4	పన్ను వ్యయాలు					
	ప్రస్తుత పన్ను	-	-	-	-	-
	వాయిదా పన్ను	-	-	-	-	
5	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	(1.05)	(2.45)	(5.42)	(0.00)	(417.69)
6	ఇతర సమగ్ర ఆదాయం					
7	పూర్తి ఇతర సమగ్ర ఆదాయం, నికర పన్ను	-	-	-	-	-
8	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(1.05)	(2.45)	(5.42)	(0.00)	(417.69)
	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (రూ.10/- ఈక్విటీ వాటా ఒక్కింటికి)	1,300.00	1,300.00	1,300.00	1,300.00	1,300.00
9	వాటా ఒక్కింటికి రాబడి (పర్ విలువ రూ.10/-చొప్పున)					
	1. బేసిక్: (రూ.)	-0.01	-0.02	-0.04	-	-
	2. డైల్యూటెడ్ (రూ.)	-0.01	-0.02	-0.04	-	-

గమనికలు:
1) 30 జూన్, 2022తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్‌చేయని ఇంటెరిమ్ కండెన్స్‌డ్ ఆర్థిక నివేదికలను 10 ఆగస్టు, 2022న నిర్వహించిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా రికార్డుపై తీసుకోబడినవి. పై సమర్పించిన సమాచారం ఆడిట్‌చేయని ఇంటెరిమ్ కండెన్స్‌డ్ ఆర్థిక నివేదికల సారాంశం. ఆడిట్‌చేయని ఇంటెరిమ్ కండెన్స్‌డ్ ఆర్థిక నివేదికలు కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్)రూల్స్, 2015లోనిరూల్ 3 మరియు కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2016తోత చదువగల కంపెనీల చట్టంలోని సెక్షన్ 133 క్రింద పేర్కొన్న ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి-ఏఎస్)ను అనుసరించి సిద్ధం చేయబడినవి.
2) ప్రస్తుత కాలవ్యవధి కొరకు పోల్చుటకు వీలుగా అవసరమైనచోట అంకెలు రీగ్రూప్ మరియు రీఅరెంజ్ చేయబడినవి.
3) కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌ను ఆపరేట్ చేస్తున్నది మరియు ఫలితాలు సింగిల్ సెగ్మెంట్‌కు సంబంధించినవి.
4) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఆగస్టు, 2022న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
5) సెబీ (ఐసిడిఆర్) రెగ్యులేషన్‌లోని రెగ్యులేషన్ 33 ప్రకారం చట్టబద్ధమైన ఆడిటర్లచే ఐఎన్‌డి-ఏఎస్ ఆర్థిక ఫలితాలు సమీక్షించబడినవి.
6) పై ఫలితాలు బిఎస్ఇ లిమిటెడ్ మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

For and On Behalf of Genesis IBRC India Limited
(Formerly, 'SSK Lifestyles Limited')
సం/-
కె.బాలక్రిష్ణ
పూర్తికాలిక డైరెక్టర్
DIN 09220541

తేది: 30-05-2024
ప్రదేశం: హైదరాబాద్

STEADFAST CORPORATION LIMITED

Reg. Office: H.No. 8-2-293/82/J/B-60, Journalist Colony, Jubilee Hills, Hyderabad, Telangana 500033.
CIN: L74999TG1995PLC037139 Website: www.steadfastcorp.in Email: steadfastcorp@gmail.com Ph: 040-23559550

31-03-2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సం॥కి	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సం॥కి
		31.03.2024	31.03.2023	31.03.2024	31.03.2024	31.03.2023	31.03.2024
		(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	86.19	477.57	116.44	86.19	477.57	116.44
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	32.15	13.09	7.70	32.15	13.09	7.70
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & / లేదా అసాధారణ ఐటంల తరువాత)	32.15	13.09	7.70	32.15	13.09	7.70
4	పన్నుకు తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	30.39	11.27	5.70	30.39	11.27	5.70
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	30.39	11.27	5.70	30.39	11.27	5.70
6	ఈక్విటీ వాటా మూలధనం	713.10			713.10		
7	గత సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	345.97	340.27	345.97	349.81	344.11	349.81
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ. 10/-చొప్పున)						
	1. బేసిక్	0.43	0.16	0.08	0.43	0.16	0.08
	2. డైల్యూటెడ్	0.43	0.16	0.08	0.43	0.16	0.08

గమనికలు:
ఎ) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ (www.steadfastcorp.in) పై అందుబాటులో ఉంటాయి.
బి) అకౌంటింగ్ విధానాలలోని మార్పు(ల) కారణంగా నికర లాభం/నష్టం, పూర్తి సమగ్ర ఆదాయం లేదా ఏదేని ఇతర సంబంధిత ఆర్థిక అంశం(ల)పైగల ప్రభావాన్ని ఫుట్‌నోట్ విధానం ద్వారా ప్రకటించబడును.
సి) ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ ఏఎస్ రూల్స్‌ను అనుసరించి, వర్తించునట్లుగా లాభనష్టాల నివేదికలో మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలు సర్దుబాటు చేయబడినవి.

For Steadfast Corporation Limited
సం/-
కె.వివేక్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 07907507

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

చుక్కా రామయ్యకు సీఎం పరామర్శ

- రాష్ట్ర అవిర్భావ వేడుకలకు ఆహ్వానం



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యను సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. రామయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీఎం.. గురువారం హైదరాబాద్ నల్లకుంటలోని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 2న ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాలని ఆహ్వానించారు.

సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సంఘం జెండాల ఆవిష్కరణ
- సరళీకృత ఆర్థిక విధానాలు-సవాళ్లు- కార్మికవర్గ కర్తవ్యంపై సెమినార్లు





సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సంఘం జెండాలు ఆవిష్కరించారు. 'సరళీకృత ఆర్థిక విధానాలు- సవాళ్లు- కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశంపై పలుచోట్ల సెమినార్లు నిర్వహించారు. బైక్ ర్యాలీలు తీశారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని నేతలు సూచించారు.

నవతెలంగాణ- విలేకరులు

సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యాలయంలో అధ్యక్షులు జె.కుమారస్వామి జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ మాట్లాడారు. పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికవర్గం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, శ్రామిక మహిళా నగర కన్వీనర్ బి.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ సెమినార్లు జరిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొన్నారు. పటాన్‌చెరులో నిర్వహించిన సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ మాట్లాడారు. సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో నిర్వహించిన సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్ పాల్గొని ప్రసంగించారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరించారు. పలుచోట్ల బైక్ ర్యాలీలు తీశారు. రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొన్నారు. కాటేదాన్ డంపింగ్ యార్డ్ వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. కంపెనీల యజమానులు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటూ.. కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగిన అనేక సంఘటనల్లో సీఐటీయూ కార్మికుల పక్షాన పోరాడి వారికి న్యాయం జరిగే వరకూ అండగా ఉందని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాటేదాన్ సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్‌రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కురుమయ్య, ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు.

సింగరేణి 11వ బొగ్గు గనిలో ప్రమాదం

- ఎల్‌హెచ్‌డీ యంత్రం పడి కార్మికుడి మృతి
- మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన సీఎండీ
- యాజమాన్యం నిర్లక్ష్యమేనంటూ కార్మిక సంఘాల ఆగ్రహం


ఫైల్



నవతెలంగాణ - గోదావరిఖని

పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని 11వ గనిలో బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. రాత్రి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్‌పై ఎల్‌హెచ్‌డీ యంత్రం పడి.. అతని పై నుంచి వెళ్లింది. ఘటన జరిగిన వెంటనే అక్కడ ఉన్న కార్మికులు ప్రతాప్‌ను సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ప్రతాప్ మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకొని ఆస్పత్రికి చేరుకున్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సింగరేణి సీఎండీ ఎస్.బలరాం నాయక్ ఏరియా ఆస్పత్రికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి సింగరేణి పరంగా తగిన నష్టపరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

యాజమాన్యం నిర్లక్ష్యమే..

11వ గనిలో జరిగిన ప్రమాదానికి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సింగరేణి ఏరియా ఆస్పత్రి వద్ద మృతదేహాన్ని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆర్జీ-1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఆరెల్లి పోశం, కేంద్ర కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, టీఎస్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమవ్వడం వల్లే తరచూ జరుగుతున్నాయని, కార్మికులు ప్రాణం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం తగిన రక్షణ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్మిక వర్గ హక్కుల కోసం నిరంతర పోరాటాలు

అదే సీఐటీయూకు ప్రాణవాయువు పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'కార్మికవర్గ హక్కుల కోసం నిరంతరం పోరాడటమే లక్ష్యం. శ్రామికుడి కష్టానికి తగిన ఫలితం ఇవ్వని దోపిడిదారులపై రాజీ లేకుండా కొట్లాడటమే దాని డీఎన్‌ఏ. ఐక్యపోరాటాలకు అది వారధి. అదే సీఐటీయూ'అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం వద్ద సీఐటీయూ 54వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టజీవుల కోసమే సీఐటీయూ ఆవిర్భవించిందని చెప్పారు.

కార్మికుల కష్టాలకు కారణం చెబుతూనే..వాటి పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గమని కార్మిక, కర్షకులకు పోరాట దారి చూపిన చరిత్ర సీఐటీయూదని వివరించారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కుట్రలకు, పాలకుల దాడులకు ఎందరో కార్మిక నాయకులు చనిపోయారన్నారు. వారి పోరాట స్ఫూర్తితో మరింత పట్టుదలతో పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం పెరిగిందని చెప్పారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు అమలు చేయకపోగా హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శ్రమతో దేశాన్ని నడిపిస్తున్న కార్మికుల కష్టాన్ని దోచి, పెట్టిబడిదారుల బొక్కసాలు నింపుతున్నదని విమర్శించారు. కార్మికుల కంటే అదానీ, అంబానీలే మోడీకి అత్యంత మిత్రులయ్యారన్నారు. వారి ప్రయోజనాలు కాపడటమే ఆయన లక్ష్యంగా పదేండ్ల పాలన సాగించారని గుర్తు చేశారు. దోపిడీ, పీడన లేని సమాజాన్ని నిర్మించటం కోసమే దేశంలో ప్రత్యేకమైన ట్రేడ్ యూనియన్ అవసరమైందనీ, ఆ నేపథ్యంలోనే 1970లో సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎస్వీ రమ మాట్లాడుతూ సీఐటీయూ ఏర్పాటు నాటికే దేశంలో చాలా కార్మిక సంఘాలున్నాయని గుర్తు చేశారు. ఒక నూతన సమాజ నిర్మాణమే లక్షంగా సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన కర్తవ్యంతో పనిచేస్తున్నదని చెప్పారు. దోపిడీ, పీడన లేని సమాజం కోసం జరిగే పోరాటంలో శ్రామిక మహిళల పాత్ర విడదీయలేనిదని గుర్తించింది సీఐటీయూనే అని వివరించారు. వారు ఎదుర్కొంటున్న ప్రత్యేకమైన సమస్యలపై పని చేయాలని 1979లో శ్రామిక మహిళల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి పోరాడుతున్నదని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అనేక సమరశీల సమ్మెలు, ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో శ్రామిక మహిళల హక్కులకు విఘాతం ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు పి. శ్రీకాంత్, ఎస్‌ఎస్ఆర్ఏ ప్రసాద్, ఎ. సునీత, కార్యాలయ సిబ్బంది అనిల్, సందీప్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదం, దోపిడీపై పోరాటమే కార్మికవర్గ లక్ష్యం

- కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు
- ఐక్య పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం : సీఐటీయూ 54వ వ్యవస్థాపక దినోత్సవం సెమినార్‌లో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మతోన్మాదం, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే కార్మిక వర్గ లక్ష్యమని, ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సీఐటీయూ 54వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో 'సరళీకృత ఆర్థిక విధానాలు-సవాళ్లు - కార్మిక వర్గం కర్తవ్యం' అనే అంశంపై గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్మికవర్గ ప్రయోజనాల్ని కాపాడుకుంటూ.. కార్మిక వర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 1970 మే 30న సీఐటీయూ ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పాలక వర్గాల కుట్రలతో అనేకచీలికలుగా విడిపోయిన కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తూ 54 సంవత్సరాలుగా సీఐటీయూ సమరశీల పోరాటాలు నడుపుతోందన్నారు. మోడీ పదేండ్ల పాలనలో 44 కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చేందుకు పూనుకున్నారన్నారు. కార్మికవర్గ ప్రయోజనాల్ని కాలరాసి.. కార్పొరేట్ శక్తులకు లాభాలు తెచ్చిపెట్టేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.లేబర్ కోడ్‌లను బలవంతంగా రుద్దాలని కేంద్రం చేసిన ప్రయత్నాలను సీఐటీయూ దేశ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి తిప్పికొట్టిందని గుర్తు చేశారు. మరోపక్క వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తెచ్చి రైతుల్ని సైతం వీధిన పడేసేందుకు మోడీ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మికవర్గం కూడా రైతాంగ పోరాటాలకు మద్దతుగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో 15 ఏండ్లుగా షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు సవరణ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నిత్యం పెరుగుతున్న ధరల వల్ల కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా కార్మికవర్గం హక్కుల పరిరక్షణ కోసం బీఎంఎస్ మినహా కలిసొచ్చే సంఘాలను కలుపుకుని సమరశీల ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 74 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలను పెంచకుండా కేవలం బేసిక్‌లో కరువు భత్యం(డీఏ) కలిపి నూతన జీవోలు విడుదల చేయడం దురదృష్టకరమన్నారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోందన్నారు. స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో, హమాలీ, భవన నిర్మాణం, ట్రాన్స్‌ఫోర్ట్ రంగ కార్మికుల జీవితాలకు భద్రత కల్పించే వరకు అలుపెరగని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధపడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జిల్లాఉపాధ్యక్షులు బాగారెడ్డి, ప్రవీణ్‌కుమార్,సహాయ కార్యదర్శులు ఎం.యాదగిరి, విద్యాసాగర్, సురేష్, నాయకులు శోభ, లక్ష్మణ్, యాదగిరి, నర్సింలు, మల్లేశం, ప్రవీణ్ పాల్గొన్నారు.

రేపటినుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభం

- నేటితో ముగియనున్న వేసవి సెలవులు : ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో శనివారం నుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి. అదేరోజు నుంచి జూనియర్ కాలేజీలకు కొత్త విద్యాసంవత్సరం (2024-25) ప్రారంభమవుతుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు శుక్రవారంతో వేసవి సెలవులు ముగుస్తాయని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన అకడమిక్ క్యాలెండర్‌లోని నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. వచ్చేవిద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీలకు 227 పనిదినాలుంటాయి.

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి తపస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని తపస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)తో నిమిత్తం లేకుండా పదోన్నతులు కల్పించాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చిందనీ, ఈ నేపథ్యంలో వెంటనే షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరారు. ప్రభుత్వ బడులకు స్కావెంజర్లను నియమించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాల సమయాన్ని మార్పు చేయాలని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు గణితం బోధించాలన్న ఉత్తర్వులను పున:సమీక్షించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెంటయ్య, నాయకులు సివి శ్రీనివాస్, కోట్ల కాశీరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

దళితుడి హత్య కేసులో నిందితుల్ని తప్పించే కుట్ర

- నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- బడంపేటలో దాడి చేసిన వాళ్లందరినీ అరెస్టు చేయాలి
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దళితులకు రక్షణ కల్పించాల్సిన చట్టాల్ని పెత్తందార్ల చుట్టాలుగా మార్చుకుంటున్నారని, బడంపేటలో బేగరి నర్సింలును దారుణంగా కొట్టి చంపిన పెత్తందార్లను కేసు నుంచి తప్పించేందుకు కుట్ర జరుగుతోందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. బేగరి నర్సింలును హత్య చేసిన వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, బాధతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని బడంపేటలో బేగరి నర్సింలును కొట్టి చంపిన పెత్తందార్లను అరెస్టు చేయడంలో పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కొడుకు పెద్ద కులం అమ్మాయిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాడనే నెపంతోనే దళితుడైన బేగరి నర్సింలుపై దాడి చేసి హత్య చేశారన్నారు. ఇది ముమ్మాటికీ కులదురహంకార హత్యేనని అన్నారు. తొమ్మిది మంది నిందితుల పేర్లను మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నప్పటికీ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దళితుల నిరసన వల్ల ముగ్గుర్ని మాత్రమే రిమాండ్ చేసిన పోలీసులు మిగతా ఆరుగుర్ని ఎందుకు కాపాడుతున్నారో చెప్పాలని అన్నారు. నిందితులను కాపాడాలని చూస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. బడంపేటలో జిల్లా ఉన్నతాధికారులు పర్యటించి నర్సింలు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. తప్పుడు కేసులు పెట్టించి నర్సింలు కొడుకును జైలుకు పంపిన పెత్తందార్లు కక్షగట్టి నర్సింలును హత్య చేయడం దారుణమన్నారు. నర్సింలు భార్య అంజమ్మ ఒంటరిదైందని, దిక్కులేని పరిస్థితికి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించా లని, ఇందిరమ్మ ఇల్లు, మూడెకరాల భూమి, కొడుకుకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులు, హత్యల్ని అరికట్టేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, అంబేద్కర్ స్టడీ ఫోరం అధ్యక్షులు దర్శన్, దళిత సంఘాల నాయకులు విజయరావు, నాగరాజు, బస్వరాజ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లేశం, ప్రవీణ్, దాసు, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, నాయకులు రాజు, సుదర్శన్, శ్రీనివాస్, సాల్మన్, ఆనంద్ పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురి రిమాండ్

బేగరి నర్సింలును కొట్టి చంపిన కేసులో ముగ్గురు నిందుతుల్ని రిమాండ్‌కు పంపినట్టు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న వారిని బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నామని అన్నారు. కేసులో ఎ-1 గొల్ల మల్లేశం తండ్రి నర్సింహులు గ్రామం బడంపేట, ఎ-2గా పట్లోళ్ల సందీప్ తండ్రి రాచప్ప, గ్రామం బడంపేట, ఎ-3 పట్లోళ్ల రాహుల్ తండ్రి రాచప్పలపై క్రైం నెంబర్ 75/2క్మీ24 యూ/ఎస్302, 504ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ 3(2), ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) యాక్ట్ 1989 అండ్ ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) అమెన్‌మెంట్ యాక్ట్-2015 కేసులు నమోదయ్యాయి. పోలీసులు ముగ్గుర్ని కోర్టులో రిమాండ్ చేశారు.

నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలి

నర్సింహులు హత్య పై సమగ్ర విచారణ జరపాలిసంగారెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన కుల దురహంకార హత్యపై పోలీసులు నిర్లక్ష్యం వీడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా లోని కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలో ఈ నెల26న అగ్రకుల పెత్తందారులచేతుల్లో తీవ్ర గాయలపాలై హైదరాబాద్ ఉస్మానియాలో చికత్స పొందుతూ చనిపోయిన దళితుడు బేగరి నర్సింహులు హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. నిందితులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

పత్తి విత్తనాల కోసం ఆందోళన

- అన్నదాతల రాస్తారోకో
- విత్తనాల వాహనం అడ్డగింత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పత్తి విత్తనాల కోసం మూడ్రోజులుగా దుకాణాల వద్ద లైన్ కడుతున్న అన్నదాతలు.. చివరకు ఆందోళనకు దిగారు. తిండి తిప్పలు మాని తీవ్ర ఎండలో పడిగాపులు కాస్తుంటే.. డీలర్లు దొడ్డిదారిన విత్తనాలు అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతులు విత్తనాల కోసం రాస్తారోకో చేశారు. జిల్లాలో డిమాండ్ ఉన్న రాశి 659 విత్తనాలు లభించక ఆందోళన చెందుతుంటే.. మరోవైపు డీలర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఓ సీడ్స్ షాపు నుంచి ఒక వాహనంలో విత్తనాల సంచులు తీసుకెళ్తుండగా రైతులు పట్టణంలోని స్థానిక కిసాన్ చౌక్‌లో అడ్డుకున్నారు. రెండు, మూడు రోజులుగా లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నప్పటికీ విత్తన ప్యాకెట్లు దొరకడం లేదని, అలాంటిది సంచులకు సంచులు ఎలా తీసుకెళ్తారంటూ నిలదీశారు. అక్కడే రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోకుండా నిరసన కొనసాగించారు. దాదాపు గంటపాటు రోడ్డుపైనే నిల్చొని నినాదాలు చేశారు. చివరకు డీఎస్పీ జీవన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో రైతులు ఆందోళన విరమించారు.

కనీసం ఒక్కొక్కరికీ రెండు ప్యాకెట్లు అయినా అందించాలని రైతులు కోరారు. మరోవైపు పలు కంపెనీలకు సంబంధించి అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందకుండా తీసుకెళ్లాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. డిమాండ్ ఉన్న విత్తనాల స్టాక్ అందుబాటులో లేకపోవడంతో సమస్య ఎదురవుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో డీలర్లు చేతివాటం చూపడంతో సమస్య మరింత జటిలం అవుతోందన్న ప్రచారం సాగుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, డిమాండ్ ఉన్న విత్తనాలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



నవతెలంగాణ-చౌడాపూర్

ఎండ తీవ్రత.. వడగాడ్పులతో ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పని చేసి ఇంటికి వస్తున్న ఉపాధి కూలీ తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం బంగ్రాంపల్లి అగ్రహారం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బంగ్రాంపల్లి గ్రామానికి చెందిన బిచ్చపు చంద్రయ్య(58) రోజు మాదిరిగానే ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లాడు. పని ప్రదేశంలో ఎండ వేడి వల్ల వడదెబ్బకు గురయ్యాడు. పని ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో తీవ్ర అస్వస్థతకు గురై పడిపోయాడు. తోటి కూలీలు వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే మృతిచెందాడు.

రైలు కింద పడి ఇద్దరు బలవన్మరణం

- మిర్యాలగూడలో ఘటన


ఫైల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వివాహేతర సంబంధం రెండు కుటుంబాల్లో చిచ్చు పెట్టింది. ఇద్దరు పసికందులకు తల్లి ప్రేమను దూరం చేసింది.. చివరకు ఆ తల్లి భర్తతో గొడవ పడి.. ఇంట్లో నుంచి వెళ్లిపోయి మరో యువకుడితో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగింది. రైల్వేస్టేషన్ పరిధిలోని మిర్యాలగూడ -కుక్కడం మధ్యలో ఉన్న ఐలాపురం రైల్వే ట్రాక్‌పై వివాహిత, యువకుడు గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన ఆర్.ధనలక్ష్మి(22), జి.దుర్గాప్రసాద్(19) కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ధనలక్ష్మికి, భర్తకు గొడవలవుతున్నాయి. ఈ క్రమంలో మూడ్రోజుల కిందట ఆమె వెంకటాద్రిపాలెంలోని పుట్టింటికెళ్లింది. బుధవారం ధనలక్ష్మి, దుర్గాప్రసాద్ గ్రామం నుంచి వెళ్లిపోయి గురువారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా, తన భార్య కనిపించడం లేదని భర్త రవికాంత్ బుధవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మరుసటి రోజే దారుణం జరిగింది. దీంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలికి ఐదేండ్లలోపు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు రైల్వే ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న యువతీయువకుడి అరెస్ట్

- రూ.20 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్న యువతీ యువకున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది.ఎక్సైజ్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన తృప్తి ప్రభాకర్ హెూకం, మధ్యప్రదేశ్‌కు చెందిన అనుభవ్ సక్సేన ఇద్దరూ కలిసి హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ సరఫరా చేసున్నారు.ఐటీ, ఈవెంట్ మేనేజర్‌లను టార్గెట్‌గా చేసుకొని కొంతకాలంగా డ్రగ్స్ విక్రయిస్తున్నారు.ముఖ్యంగా ఫామ్‌హౌస్ పార్టీలకు ఈవెంట్ మేనేజర్లను టార్గెట్‌గా చేసుకొని వీరు ఈ దందా నడిపిస్తున్నారు.బుధవారం బండ్లగూడలోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర వీరిద్దరూ ఆటో దిగి అనుమానాస్పదంగా తిరుగుతుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో డ్రగ్స్ లభ్యమైంది.సుమారు 250 గ్రాముల డ్రగ్స్ దొరికింది.దాని విలువ రూ.20లక్షలు ఉంటుంది. వీరిద్దరిని విచారించగా మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన సాంబార్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వారణాసి ఫైట్

హ్యాట్రిక్‌పై మోడీ గురి

- 'ఇండియా' నుంచి బరిలో కాంగ్రెస్ అభ్యర్థి
- ఉధృతంగా అగ్రనాయకుల ప్రచారం
- జూన్ 1న పోలింగ్

లక్నో : యూపీలోని వారణాసి లోక్‌సభ స్థానం మొత్తం 543 పార్లమెంటరీ స్థానాల్లో అత్యంత ముఖ్యమైన నియోజకవర్గాలలో ఒకటి. ఇక్కడ ప్రధానమంత్రి మోడీ 2014లో బీజేపీ పీఎం అభ్యర్థిగా దీనిని లాంచ్‌ప్యాడ్‌గా ఎంచుకున్నప్పటి నుంచి ఇది కీలక నియోజకవర్గంగా మారింది. 2019లో విజయం సాధించి రెండోసారి ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. వరుసగా మూడోసారి విజయం సాధించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. చివరి దశలో జూన్ 1న ఈ నియోజకవర్గానికి పోలింగ్ జరగనున్నది. యూపీలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, నాయకులు, భారత్‌లోని ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది కార్యకర్తలు ఇక్కడకు వచ్చి క్యాంప్ వేశారు. మోడీ విజయం కోసం విపరీతంగా ప్రచారం చేస్తున్నారు.

బనారస్ కంటోన్మెంట్ రైల్వే స్టేషన్, కాశీ విశ్వనాథ్ కారిడార్ మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించడం ద్వారా నగరంలో ప్రయాణాన్ని విప్లవాత్మకంగా మార్చే కొత్త రోప్‌వే ప్రాజెక్ట్‌ను ఇటీవల ఆవిష్కరించటం, బనారస్ కాశీ సంకుల్ మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలను బీజేపీ కార్యకర్తలు పంపిణీ చేసిన కరపత్రాలు హైలైట్ చేస్తున్నాయి. "నగరం రూపాంతరం చెందింది. వచ్చే ఐదేండ్లలో వారణాసి కేంద్రంగా ఉన్న పూర్వాంచల్ ప్రాంత ముఖచిత్రాన్ని మరింతగా మారుస్తానని మోడీ హామీ ఇచ్చారు" అని స్థానిక బీజేపీ నాయకుడు మహేంద్ర పాండే అన్నారు.



2019లో మోడీ 6,74,664 ఓట్లను సాధించారు. అంటే మొత్తం పోలైన ఓట్లలో దాదాపు 63 శాతం అన్నమాట. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన అతని సమీప ప్రత్యర్థి షాలినీ యాదవ్ 1,95,159 ఓట్లను సాధించారు. ప్రధానమంత్రి 4,78,000 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత ప్రత్యర్థి ఇండియా బ్లాక్ నామినీ అజయ్ రాయ్ 1,52,548 ఓట్లు సాధించారు. అజయ్ రాయ్ కూడా 2014 లోక్‌సభ ఎన్నికల్లో మోడీపై పోటీ చేసి 75,614 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన అజయ్ రాయ్.. ఈసారి నియోజకవర్గంలో నిరంతరం ప్రచారం చేస్తూ తన స్థానిక మూలాలను ఎత్తిచూపుతూ.. 'వలస'(బయటి వ్యక్తి) నినాదాన్ని వినిపిస్తున్నారు. కాశీలోని గంగా-జమునీ సంస్కృతిని కాపాడాలని చెప్తున్నారు. ఈసారి 'బయటి వ్యక్తి'ని తొలగించేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన అన్నారు. "ప్రతి కాశీ నివాసికి ఇప్పుడు ఒకే ఒక నినాదం ఉన్నది. 'వలసదారులను తొలగించండి, కాశీని రక్షించండి'" అని భోజుబీర్ చౌరాహా వద్ద కాంగ్రెస్ హోర్డింగ్‌లో రాసి ఉన్నది. "మోడీ వారణాసిలోని 2,000 మంది ప్రజలకు ఓట్లు వేయాలని లేఖలు రాశారు. కరోనావైరస్ కాలంలో వేలాది మంది మరణించినప్పుడు, మోడీజీ ఎందుకు సంతాప లేఖ పంపలేదు"అని అజయ్ రాయ్ తన బహిరంగ సభలలో ప్రశ్నించారు. కాశీ ప్రజలు ఓట్లు వేసే ముందు ఈ ప్రశ్నలను ప్రధానిని అడగాలన్నారు. "అస్సి ఘాట్‌లో ఆవు కళేబరం గంగా నదిలో బహిరంగంగా తేలుతున్నది. పట్టించుకునే నాథుడు లేడు. అలాంటి రోజులు చూసేందుకు మా గంగ ఆయనను ఇక్కడికి పిలిపించిందా" అని కాంగ్రెస్ అభ్యర్థి మరో సమావేశంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు.

ఐదు సార్లు మాజీ ఎమ్మెల్యేగా గెలిచిన అజయ్ రాయ్.. వారణాసి అవసరాలను మట్టి కొడుకు మాత్రమే అర్థం చేసుకోగలరని చెప్పారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో సహా అనేక మంది అగ్ర ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ప్రచారాలు చేశారు. వారణాసిలో, ముస్లింలు దాదాపు 14 శాతం ఓటర్లు ఉన్నారు. బ్రాహ్మణులు దాదాపు 10 శాతంగా, యాదవ సంఘం దాదాపు 8 శాతం, భూమిహార్లు దాదాపు 5 శాతంగా ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

వారణాసి జిల్లాలోని వారణాసి ఎంపీ స్థానంలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రోహానియా అప్నాదళ్(సోనేలాల్) పార్టీ చేతిలో ఉండగా, వారణాసి నార్త్, వారణాసి సౌత్, వారణాసి కంటోన్మెంట్, సేవాపురిలు బీజేపీ ఎమ్మెల్యే స్థానాలుగా ఉన్నాయి. అంతకముందు 2014 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోడీపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేశారు. మోడీ.. కేజ్రీవాల్‌పై 3.71 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు.

'వానాకాలం సాగు'పై జూన్ 9న రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయండి : టి. సాగర్, అరిబండి ప్రసాద్‌రావు పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'వానాకాలం సాగు'పై జూన్ 9న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాద్‌రావు తెలిపారు. అరిబండి లక్ష్మినారాయణ 6వ స్మారకోపన్యాసం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వాటర్ టెక్నాలజీ సెంటర్ ఆడిటోరియంలో ఈ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ జవహర్‌నగర్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాద్‌రావు, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెమినార్‌లో నార్మ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి,రిటైర్డ్ ప్రొఫెసర్ అల్దాఫ్ జానయ్య తదితరులు ప్రసంగించనున్నారు. అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సును రైతులు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

IVRCL LIMITED

Regd.Off: "MIHIR", 8-2-350/5/A/24/1B, Road No.2 Panchavati Colony, Banjarahills Hyderabad. Website: www.ivrcl.com Email: info@ivrinfra.com
CIN: L45201TG1987PLC007959

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు పన్నెండు నెలలకు సంబంధించి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్				
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి	
		మార్చి 31, 2024 ఆడిట్‌చేయనివి	డిసెంబర్ 31, 2023 ఆడిట్‌చేయనివి	మార్చి 31, 2023 ఆడిట్‌చేసినవి	డిసెంబర్ 31, 2024 ఆడిట్‌చేసినవి	మార్చి 31, 2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,463.46	1,809.17	2,540.18	8,069.51	8,814.12
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(72,518.29)	(69,940.14)	(62,246.43)	(269,457.22)	(230,201.26)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(72,518.29)	(69,940.14)	(62,246.43)	(269,457.22)	(230,201.26)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(72,555.86)	(69,977.72)	(62,284.00)	(269,607.51)	(230,351.55)
5.	సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(72,601.70)	(69,958.67)	(62,288.38)	(269,596.20)	(230,275.35)
6.	ఈక్విటీ వాటా మూలధనం	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 2/- చొప్పున) (త్రైమాసిక ఫలితాల కొరకు వార్షికం కానిది)	(9.27)	(8.94)	(7.96)	(34.44)	(29.41)

సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి(ల) వెబ్‌సైట్స్ అనగా www.nseindia.com; www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ivrcl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

Place : Delhi
Date : May 29, 2024

Sutanu Sinha
Liquidator for IVRCL LIMITED
IBBI/IPA-003/IP-N00020/2017-18/10167

XTGLOBAL INFOTECH LIMITED

CIN: L72200TG1986PLC006644
Plot No 31P and 32, Tower A, Ramky Selenium, Financial District, Nanakramguda, Hyderabad, Telangana – 500032
E-mail- company.secretary@xtglobal.com, Tel: 040-66353456 Website: www.xtglobal.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల నివేదిక (రూ. లక్షల్లో)

వివరాలు	కన్సాలిడేటెడ్				స్టాండ్‌అలోన్			
	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	
	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
మొత్తం ఆదాయం	5,133.54	5,634.81	21,951.69	24,440.82	1,974.69	1,879.14	7,324.16	6,873.75
సాధారణ కార్యక్రమాల నుండి నికర లాభం/(నష్టం) (పన్నుకు, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	214.40	537.98	1,539.08	1,707.14	244.33	311.04	1,046.27	1,081.60
	214.40	537.98	1,539.08	1,706.85	244.33	311.04	1,046.27	1,081.31
నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపు మరియు/లేదా ఆధారణ ఐటంల తరువాత)	89.25	459.09	1,167.35	1,246.33	191.64	238.38	793.73	744.78
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	65.02	459.09	1,143.12	1,337.22	167.41	238.38	769.51	835.67
కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం)								
ఈక్విటీ వాటా మూలధనం	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68
వాటాఒక్కింటికి రాబడి (రూ. 1/-చొప్పున)								
(ఎ) బేసిక్	0.05	0.35	0.86	1.01	0.13	0.18	0.58	0.63
(బి) డైల్యూటెడ్	0.05	0.35	0.86	1.01	0.13	0.18	0.58	0.63

గమనికలు: సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.xtglobal.com నందు అందుబాటులో ఉంటాయి.

కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్ ఏఎస్)తో అనుసరించి ఫలితాలు సిద్ధం చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: మే 30, 2024

For XTGlobal Infotech Limited
వి శ్రీదేవి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02448540

FOURTH GENERATION INFORMATION SYSTEMS LIMITED

CIN: L72200TG1998PLC029999
Flat no: 301, SAAI PRIYA apart, H.No:6-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad - 82.

31.03.2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	2.53	6.26	0.00	8.83	0.00
2	పన్నుకు ముందు లాభం/(నష్టం)	(4.54)	0.53	(5.73)	(13.69)	(15.64)
3	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ. 10/- చొప్పున)	355.00	355.00	355.00	355.00	355.00
4	రిజర్వులు & మిగులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)				(408.97)	(395.27)
5	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ. 10/- చొప్పున) ఎ) బేసిక్ & డైల్యూటెడ్ (రూ):	(0.16)	(0.01)	(0.12)	(0.39)	(0.44)

గమనికలు:
పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30.05.2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ద్వారా ఆమోదించబడినవి.
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసికం /వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నది సారాంశం. త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్స్(www.bseindia.com)లో అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వులమేరకు
For Fourth Generation Information Systems Limited
సం/-
సి.ఎస్.సోమశేఖర రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02441810

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

MARUTI SECURITIES LIMITED

Regd. office: Plot No.66, Parkview Enclave, Manovikas Nagar, Secunderabad-500 009. CIN : L67120TG1994PLC018087

31.03.2024తో ముగిసిన 4వ త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ. లక్షల్లో)

	వివరాలు	ముగిసిన 3 నెలలు 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన 3 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 3 నెలలు 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31-03-2024 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	0.01	0.00	0.07	0.01
2	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నష్టం	(1.34)	(5.03)	(43.53)	(19.60)
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నష్టం (అసాధారణ ఐటంల తరువాత)	(1.34)	(5.03)	(43.53)	(19.60)
4	ఈక్విటీ వాటా మూలధనం	500.03	500.03	500.03	500.03
5	రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు గా రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)				(3962.47)
6	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంకు ముందు)(రూ. 10/-ల చొప్పున) బేసిక్ (రూ):	(0.02)	(0.10)	(0.87)	(0.39)
	డైల్యూటెడ్ (రూ):	(0.02)	(0.10)	(0.87)	(0.39)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్స్చేంజితో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉన్నాయి.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 30-05-2024

For Maruti Securities Limited
సం/- (బి. శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్

VAMA INDUSTRIES LIMITED

CIN: L72200TG1985PLC041126
Regd. Off. Ground Floor, 8-2-248/1/7/78/12, 13, Block-A, Lakshmi Towers, Nagarjuna Hills, Punjagutta, Hyderabad - 500082.
Phone No. +91-40-6684 5534, Fax No. +91-40-2335 5821
Email id: cs@vamaind.com, website: www.vamaind.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	116.40	470.21	568.41	1,281.40
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(391.08)	29.20	(518.49)	(53.30)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(231.95)	29.20	(359.37)	(53.30)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(251.28)	(10.20)	(378.38)	(91.13)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(247.07)	(12.74)	(374.16)	(93.67)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,050.80	1,050.80	1,050.80	1,050.80
7	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ. 2/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)				
	బేసిక్:	(0.48)	(0.02)	(0.72)	(0.17)
	డైల్యూటెడ్ :	(0.48)	(0.02)	(0.72)	(0.17)

గమనికలు:
1. కంపెనీ యొక్క సారాంశం ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉంది. (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	105.23	438.64	521.12	1,146.69
2	పన్నుకు ముందు నికర లాభం	(224.31)	(55.22)	(293.26)	(152.02)
3	పన్ను తరువాత నికర లాభం	(243.64)	(88.94)	(312.27)	(184.17)

2) ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 29 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజితో దాఖలుచేసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ నివేదిక పై విధంగా ఉన్నది. త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు: www.vamaind.com పై మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

For Vama Industries Limited
సం/- వి.అచ్యుత రామరాజు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00997493

SESHACHAL TECHNOLOGIES LIMITED.

Registered Office: Plot No.57, Text Book Colony, Secunderabad, Hyderabad Telangana- 500009
E.mail : Info@seshachal.com Website: www.seshachal.com CIN:L72200TG1994PLC154733

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ. లక్షల్లో)

	వివరాలు	ముగిసిన ప్రస్తుత సంవత్సరానికి 31.03.2024	ముగిసిన గత సంవత్సరానికి 31.03.2023	ముగిసిన త్రైమాసికం 31.03.2024	గత సంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 31.03.2023
		ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	7733.25	6875.14	234.31	2193.62
2	కాలవ్యవధి కొరకు కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	44.78	41.05	-3.61	27.03
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహా యింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	44.78	41.05	-3.61	27.03
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	32.87	29.82	-2.73	19.01
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	32.87	29.82	-2.73	19.01
6	ఈక్విటీ వాటా మూలధనం	69.43	69.43	69.43	69.43
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	37.49			
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/- చొప్పున) (ఎ) బేసిక్:	4.73	4.29	-0.39	2.74
	(బి) డైల్యూటెడ్:	4.73	4.29	-0.39	2.74

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతోదాఖలు చేసిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున& కొరకు
Seshachal Technologies Limited
సం/-
ప్రభాకర్ రెడ్డి అడేలా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

VIRGO GLOBAL LIMITED

Regd. Office: 3-45-117, Plot No A-23, Vikrampuri Colony, kakaguda,Hyderabad 500009
Email : csvirgo@yahoo.in Website: www.virgoglobal.in CIN: L74910TG1999PLC031187

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ. లక్షల్లో)

	వివరాలు	ముగిసిన ప్రస్తుత సంవత్సరం 31.03.2024	ముగిసిన గత సంవత్సరం 31.03.2023	ముగిసిన త్రైమాసికం 31.03.2024	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 31.03.2023
			ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	8494.84	4247.63	1368.09	1800.63
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	31.73	29.92	36.96	-3.03
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	31.73	29.92	36.96	-3.03
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	23.76	21.93	30.59	-3.61
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	23.76	21.93	30.59	-3.61
6	ఈక్విటీ వాటా మూలధనం	420.17	420.17	420.17	420.17
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-363.32			
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/-చొప్పున) ఎ) బేసిక్:	0.23	0.21	0.29	-0.03
	బి) డైల్యూటెడ్:	0.23	0.21	0.29	-0.03

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అథర్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికం/ వార్షిక ఆర్థికఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజిల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

Virgo Global Limited
సం/-
ఉమాశంకర్ మైలపూర్ ప్రకాష్ రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

COUNTRY CONDO'S LIMITED

CIN: L63040TG1987PLC007811
Regd. Office : # 7-1-19/3, 1st Floor, I.S.R. Complex, Kundanbagh, Begumpet, Hyderabad - 500016.
Tel: +91-40-66360610, Fax: +91-40—66833954;
E-mail: info@countrycondos.co.in, Website: www.countrycondos.co.in

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక (రూ. లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన 3 నెలలకు ఆడిట్‌చేసినవి 31.03.2024	ముగిసిన 3 నెలలకు ఆడిట్‌చేసినవి 31.03.2023	ముగిసిన 12 నెలలకు ఆడిట్‌చేసినవి 31.03.2024	ముగిసిన 12 నెలలకు ఆడిట్‌చేసినవి 31.03.2023
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	592.34	596.02	2,532.39	2,109.53
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	10.48	32.05	194.72	109.05
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	10.48	32.05	194.72	109.05
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటంల తరువాత)	4.71	22.46	161.35	80.50
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4.71	22.46	161.35	80.50
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	775.97	775.97	775.97	775.97
7	రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	1,174.88	1,013.53	1,174.88	1,013.53
8	సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా	499.35	499.35	499.35	499.35
9	నికర విలువ	2,220.38	2,059.03	2,220.38	2,059.03
10	చెల్లించిన డెట్ క్యాపిటల్/ బాకీపడిన డెట్	-	-	-	-
11	బాకీపడిన రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-
12	డెట్ ఈక్విటీ రేషియో (నికర)	0.01	0.07	0.01	0.07
13	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 1/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ :	0.01	0.03	0.21	0.10
	డైల్యూటెడ్ :	0.01	0.03	0.21	0.10
14	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-
15	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-
16	డెట్ సర్వీసు కవరేజీ రేషియో	3.51	7.95	11.42	8.38
17	ఇంట్రెస్ట్ సర్వీసు కవరేజీ రేషియో	40.63	27.53	83.85	33.81

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నది సారాంశం. త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీ వెబ్‌సైట్స్ అనగా: www.bseindia.com & www.nseindia.com పై అందుబాటులో ఉన్నాయి. అవి కంపెనీ వెబ్‌సైట్లు: www.country condos.co.in, www.countrycondos.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Country Condo's Limited
Sd/-
D. Krishna Kumar Raju
Vice Chairman & CEO
DIN 00115553

Place : Hyderabad
Date : 30-05-2024

ACS TECHNOLOGIES LIMITED

CIN: L62099TG1993PLC015268
Regd. Off: Pardha Picasa Level 7, Durgam Cheruvu Road, Madhapur, Shaikpet, Hyderabad, Telangana, India, 500081. Email : cs@acstechnologies.co.in, Phone No: 040 49034464

31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్	
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం		ముగిసిన సంవత్సరం	
		31-3-2024	31.12.2023	31.03.2023	31-3-2024	31.03.2023	31-3-2024	31.03.2023
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	2797.36	2481.95	0.00	8089.27	6888.74	8209.16	6888.74
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	160.56	127.98	0.00	353.15	299.99	362.05	299.99
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహా యింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	160.56	127.98	0.00	353.15	299.99	362.05	299.99
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహా యింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	228.00	127.63	0.00	419.90	286.80	426.65	286.80
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	225.69	127.63	0.00	417.59	286.80	421.03	290.21
6	ఈక్విటీ వాటా మూలధనం	6074.19	5774.19	0.00	6074.19	5574.19	6074.19	290.21
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహా)	-	-	-	3331.23	2613.64	3345.76	2620.93
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషనల్ కొరకు) (ఎ) బేసిక్	0.37	0.22	0.00	0.73	0.61	0.73	0.61
	(బి) డైల్యూటెడ్	0.37	0.22	0.00	0.73	0.61	0.73	0.61

గమనిక:
ఎ) పై ఆడిట్‌చేసిన ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30.05.2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
బి) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.acstechnologies.co.in నందు అందుబాటులో ఉంటాయి.
సి) సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్‌స్టాండర్డ్స్‌ను అనుసరించి కంపెనీ ఆర్థిక ఫలితాలు సిద్ధంచేయబడినవి.

For ACS TECHNOLOGIES LIMITED
సం/-
అశోక్ కుమార్ బుద్ధరాజు
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
DIN: 03389822

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

జూన్ 2- రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ వేడుకల షెడ్యూల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా జూన్ 2న నిర్వహించనున్నట్టు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ రోజు హైదరాబాద్‌లో నిర్వహించబోయే ప్రభుత్వ షెడ్యూల్..

- ఉదయం 9.30కు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పిస్తారు.
- ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో సీఎం జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం ఆవిష్కరణ
- అనంతరం ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం
- పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డుల ప్రదానం. అవార్డు స్వీకర్తలతో ఫొటో సెషన్.
- సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభం.
- హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు.
- సాయంత్రం 6.30కు సీఎం ట్యాంక్ బండ్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ల సందర్శిస్తారు.
- అనంతరం తెలంగాణ కళారూపాల ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వాహణ.
- ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు.
- అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్‌పై ఇటు నుంచి అటు చివరి వరకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహణ.
- అందులో 5 వేల మంది పాల్గొంటారు.
- ఫ్లాగ్‌వాక్ జరుగుతున్నంత సేపూ జయ జయహే తెలంగాణ ఫుల్‌వర్షన్ (13.30 నిమిషాల) గీతం వినపడుతుంది.

అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం.

- రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా (ఫైర్‌వర్క్) కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలి

- ఇంటి స్థలం ఇచ్చి.. ఇల్లు నిర్మించివ్వాలి
- అక్రమ కేసులను ఎత్తేయాలి : రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు గోధుమల కుమారస్వామి, దోనేటి కృష్ణలత ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి పాశం యాదగిరి, గాదె ఇన్నన్న, 1969 ఉద్యమకారులు పృధ్వీరాజ్, తెలంగాణ విఠల్‌తో కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల నుంచి పోలీస్ కేసుల ఎఫ్ఐఆర్ నంబర్, జైలు కార్డుల ఆధారంగా దరఖాస్తు తీసుకుందని, త్వరితగతిన విచారణ జరిపి వారికి 250 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాల్లో ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించాలని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఆ గుర్తింపు కార్డుతో ప్రత్యేక హెల్త్, విద్యలాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆర్థికంగా చితికిపోయిన ఉద్యమకారులకు తగిన సంక్షేమం, ఆర్థిక సహాయం, రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా ఉద్యమకారులపై అక్రమంగా కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో కమిటీ వేసి ఆ కేసులను ఎత్తేయాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఉచిత విద్య, వైద్యం అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులు సిద్దులు, అన్వర్ పటేల్, పృధ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ విలీన అపాయింట్‌మెంట్ డే ప్రకటించాలని, ఆర్టీసీ నుంచి తొలగించిన సుమారు 1872 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సింగరేణిలో ఓపెన్ కాస్ట్ రద్దు చేసి నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలన్నారు. విభజన హామీల ప్రకారం కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు సూర్యం, బీఎస్ రాములు, మాజీ మంత్రి రాపోలు ఆనందభాస్కర్, సోగర బేగం, గొల్లపల్లి నాగరాజు, కంచర్ల బద్రి, హరిత్ రూడ, సోమ రామ్మూర్తి పాల్గొన్నారు.

కోడ్ ముగిసిన వెంటనే సమస్యలపై దృష్టి పెట్టాలి

- లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు : తెలంగాణ ఆల్ నర్సెస్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే తమ సమస్యలపై దృష్టి పెట్టాలని తెలంగాణ ఆల్ నర్సెస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులు, ఇనిస్టిట్యూట్‌లలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. గౌరవాధ్యక్షులు భూపాల్ (సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు), ఫెడరేషన్ అధ్యక్షురాలు వి.భూలక్ష్మి, ప్రధాన కార్యదర్శి స్వర్ణలత నేతృత్వంలో నాయకులు హైదరాబాద్ కోఠిలో గురువారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నర్సింగ్ సిబ్బంది పదోన్నతులు లేకుండానే రిటైర్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలుగా కోర్టు కేసుల పేరిట కాలయాపన చేస్తూ నర్సులకు పదోన్నతులు లేకుండా అన్యాయానికి గురి చేస్తున్నారని విమర్శించారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు మూడు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలి

- హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల పెండింగ్ జీతాలనువెంటనే చెల్లించాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను పెండింగ్‌లో పెట్టడం సరికాదని తెలిపారు.

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ తదితర 78 విభాగాలలో పనిచేస్తున్న 17,541 మంది జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వైద్య సిబ్బందికి నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శమని విమర్శించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న మాటలు వట్టివేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా : కాసం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును నీరు గార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సమగ్ర విచారణ కోరుతూ 31న ఉదయం 10 గంటల నుంచి ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com



సైదాబాద్ డివిజన్‌లో చెట్ల కొమ్మలు నరికి పది రోజులు గడుస్తున్నా.. నేటికీ వాటిని తొలగించలేదు. చెట్ల కొమ్మల దగ్గర నీరు చేరి దోమలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని తొలగించాలని అధికారులకు ఫోన్, మెసేజ్ చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
నవతెలంగాణ - సంతోష్‌నగర్

నేడు కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురంలోని ఎన్జీవోస్ కాలనీ బస్ స్టాప్ దగ్గర సీఐటీయూ యూనియన్ అడ్డా వద్ద సిఎస్‌సి హెల్త్ కేర్ సోమాజిగూడ ఆధ్వర్యంలో సీఐటీయూ యూనియన్ సౌజన్యంతో కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదైన కార్మికుల కోసం మే 31 (శుక్రవారం)న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. హెల్త్ క్యాంపునకు వచ్చేటప్పుడు తప్పకుండా లేబర్ కార్డు, ఆధార్ కార్డులను తీసుకొని రావాలని కార్మికులకు సూచించారు.



ఎమ్మెల్యేను కలిసిన
న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసులు

నవతెలంగాణ - ఎల్బీనగర్

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసులు గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. చిన్నపాటి వర్షానికే కాలనీ మొత్తం డ్రైనేజీ నీటితో అతలాకుతలం అవుతుందని అన్నారు. పక్క నియోజకవర్గం ఐ.ఎస్.సదన్ నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మాకు కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నికల కోడ్ రాకముందే నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ కొంత ఆలస్యమైందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే నూతన బాక్స్ డ్రైన్స్ కోసం టెండర్లు వేయించి, వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. పనులు సకాలంలో పూర్తి అయితే మీకు, చుట్టుపక్కల కాలనీ వాసులకు ముంపు సమస్యల నుండి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, కాలనీ అధ్యక్షులు రఘు, ప్రసాద్, రామ్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన ఇద్దరు వ్యక్తులు



నవతెలంగాణ - సంతోష్‌నగర్

రోడ్డుపై డబ్బులు పోగొట్టుకున్న ఓ వ్యక్తికి ఆ డబ్బును ఇద్దరు వ్యక్తులు తిరిగి అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. చంపాపేటకు చెందిన రాములు తన కుటుంబ అవసరాల కోసం బంగారాన్ని పాన్ బ్రోకర్ దుకాణంలో తాకట్టుపెట్టి వచ్చిన రూ.26 వేలను తీసుకెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా కింద పడిపోయాయి. ఈ విషయాన్ని గమనించకుండా ఇంటికెళ్లిపోయాడు. ఇంటికి వెళ్లి చూసుకోగా కన్పించకపోవడంతో లబోదిబోమంటూ తిరిగి వచ్చి వెతకసాగాడు. అయితే అదే దారిలో వెళ్తున్న హాజీ అనే యువకుడికి ఆ డబ్బు దొరకడంతో ఐఎస్ సదన్ చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వి.కృష్ణయ్య అందజేశాడు. ఆ డబ్బులను తిరిగి బాధితుడికి అందజేసి వారు నిజాయితీని, మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం రాములు వారికి కృతజ్ఞతలు తెలిపాడు.

సమ్మె నోటిస్ అందజేసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ - సంతోష్‌నగర్

మలక్‌పేట్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మలక్‌పేట్ రైస్ హోల్‌సేల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీకి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రావణ్ కుమార్ మాట్లాడుతూ మలక్‌పేట్ హమాలీలు మూడేండ్లకు ఒకసారి హమాలీల కూలిరేట్ల మీద అసోసియేషన్‌తో అగ్రిమెంట్ చేయించుకున్నారన్నారు.

ఆ గడువు పూర్తి కావడంతో జనరల్ బాడీ సమావేశం పెట్టి తమ డిమాండ్ల పరిష్కారం కోసం యజమాన్యానికి రాతపూర్వకంగా డిమాండ్ల నోటీసు అందజేసినట్టు తెలిపారు. రోజు పెరిగే ధరలకు అనుగుణంగా హమాలీల కూలి రేట్లు పెంచకపోవడంతో వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అసోసియేషన్ ఆలోచించి వీళ్ళ కూలి రేట్లు తమ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హమాలీల పట్ల చిన్నచూపు చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏండ్ల తరబడి బస్తాలు మోసి 40ఏండ్లు నిండకముందే నొప్పులతో అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హమాలీలను ఆదుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమలీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు చేసి ఇప్పటి వరకు కూడా దానిపై ఉసేలేదని మండిపడ్డారు. వెంటనే సంక్షేమ బోర్డు ద్వారా హమాలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ హమాలీ యూనియన్ నాయకులు యూనియన్ అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి జి.చిన్న బాలప్ప, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జి.మల్లయ్య కోశాధికారి జి.అంజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం





నవతెలంగాణ - సంతోష్‌నగర్

సంతోష్ నగర్ సీఐటీయూ కార్యాలయం ఎదుట గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, కార్మిక, కర్షక వ్యతిరేక విధాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపైన వేధింపులు ఆపాలని కోరారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ సౌత్ ప్రాంతంలో లక్షలాదిమంది అసంఘటిత రంగ, వలస కార్మికులు ఉన్నారన్నారు. వారందరికీ ఒక నిర్దిష్టమైనటువంటి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, ప్రసాద్, యుగంధర్ రెడ్డి, ఆవాస్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, లాలమ్మ, కిష్టమ్మ, నిర్మల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డిలు హాజరై జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సీఐటీయూ ఆవిర్భవించి 54 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, సీఐటీయూ నాయకులు దయానంద్, రాజకుమార్, కాటము, నాగేష్, కొండల్, సచిన్, రాములు, బాలాజీ, దయానంద్, గణపతి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - నాగోల్

పెట్టుబడిదారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అన్నారు. సరూర్‌నగర్ సర్కిల్ నాగోల్ శాఖ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్లోని జైపూర్ కాలనీలో 54వ సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకముల చైతన్య అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. ఎల్బీనగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలకు బదులుగా నాలుగు కోడ్స్ చేసి కార్మికులను ఇబ్బంది పెడుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌరవ వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు ఎండి లతీఫ్, శంకర్, జీహెచ్ఎంసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కుర్మగూడ డివిజన్ మాదన్నపేటకు చెందిన బోగ చక్రపాణి గత సోమవారం వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకొస్తాని చెప్పి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి వెళ్లారు. రాత్రైనా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడి కోసం అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. చక్రపాణి కుమారుడు మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.


అంబేద్కర్ జయంతి వేడుకలో
వినూత్న కార్యక్రమం



నవతెలంగాణ - కల్చరల్

రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుక సందర్భంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళా నిలయం నిర్వహణలో 133 నర్తకీమణులు నాట్య నివాళులు అర్పించారు ఈ వినూత్న కార్యక్రమం తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ లో నమోదైనట్టు సంస్థ స్థాపకుడు చింతపట్ల వెంకటాచారి ప్రకటించారు. ఈ సందర్భంలో అధ్యక్షత వహించిన ప్రముఖ నాట్య గురువు డాక్టర్ ఎస్.పీ.భారతి మాట్లాడుతూ శాస్త్రీయ సాంకేతిక నేటి కాలంలో ఇంకా కుల వివక్షత కొనసాగడం మానవత్వానికి మచ్చ అన్నారు. అంబేద్కర్ గురించి ఆయన జయంతి రోజున వేడుక జరుపుకోవటంతో సరిపోదని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రవర్ధమాన నటుడు శివ మాట్లాడుతూ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించడానికి కారణం కులాలకు అతీతం బౌద్ధం అని భావించడం వలన అన్నారు. సంఖ్య శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు నాట్య ప్రక్రియతో జరపడం విశేషమన్నారు. అనంతరం తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ యోగ్యతా పత్రంను సంస్థ అధ్యక్షులు పుష్పలతకు బహుకరించి, నర్తకీమణులకు ప్రశంస పత్రాలు అందజేశారు. సంస్థ కార్యదర్శి సురేందర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. వేదిక పై ఎం.వీ రావు, మురళీధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దళారులదే హవా..



నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్ రవాణా అధికారి కార్యాలయంలో 28న అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక తనిఖీలు చేసి కార్యాలయంలో ఏజెంట్లు, దళారులు రాకుండా చర్యలు చేపట్టారు. వాహనదారులు నేరుగా ఆన్‌లైన్ సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో మంగళవారం, బుధవారం ఏజెంట్లు తమ కార్యాలయాలను మూసివేశారు. కానీ తిరిగి గురువారం నాడు ఏజెంట్ల కార్యాలయాలు తెరుచుకున్నాయి. అది చూసిన వారు దళారులదే హవా నడుస్తుందని ఆరోపిస్తున్నారు. స్వయంగా ఏసీబీ అధికారులు అవినీతిని నిరోధించేందుకు చర్యలు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోయింది. తమదే రాజ్యం అంటూ దళారుల కార్యాలయాలు ప్రారంభించటంతో వాహనదారులు అవాక్కవుతున్నారు. కార్యాలయంలోకి నేరుగా వాహనదారులు వెళ్లినా.. ఆర్టీవో శాఖ అధికారులు పలు నిబంధనలు అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతుండడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా వారి కార్యాలయాల ద్వారానే పనులు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆన్‌లైన్ ద్వారా సేవలు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటే దళారి వ్యవస్థ ఉండదని వాహనదారులు కోరుతున్నారు.



కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన చేస్తాం

- బీఆర్ఎస్ పార్టీ జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బుర్హన్‌ఖాన్ చెరువు పరిధిలో ముంపునకు గురయ్యే ఉస్మాన్ నగర్ తదితర బస్తీల ప్రజలను రెవన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ హెచ్చరించారు. జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ఉస్మాన్‌నగర్ తదితర బస్తీలలో ఇంటింటికీ వెళ్లి ఇళ్లపై మార్కింగ్ చేస్తున్నారని స్థానికులు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు షర్ఫుద్దీన్ హమేద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి ఉస్మాన్‌నగర్‌కు వెళ్లి ఇళ్లపై మార్కింగ్ చేస్తున్న మున్సిపాలిటీ సిబ్బందికి వెంటనే ఇక్కడి నుండి వెళ్లి పోవాలని సూచించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సమాచారం ఇచ్చి ఇక్కడికి రావాలని అన్నారు. అనవసరంగా ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దని అన్నారు.

రాజకీయ కుట్రతోనే రాజముద్ర మార్పు

- రామ్ నరసింహా గౌడ్

నవతెలంగాణ - చైతన్యపురి

రాజకీయ కుట్రతో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రాజముద్రను మార్పు చేయాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ ఆరోపించారు. గురువారం చార్మినార్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆర్కేపురం నుండి భారీ ఎత్తున కార్యకర్తలతో సహా తరలివెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గుర్తులు ఎవరు చెరిపి వేయలేరని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి చేసి ప్రజల మనస్సును గెలవాలన్నారు. ఇలాంటి చిల్లర చేష్టల వలన కాంగ్రెస్ అంటేనే ప్రజల్లో చులకన భావం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, అర్వి మహేందర్, వీరమళ్ళ కల్పన తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్ తొలగింపు సమంజసం కాదు



నవతెలంగాణ-కీసర

తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్ తెలంగాణ సాంస్కృతిక వారసత్వ సంపదకు చిహ్నాలు అని వాటిని ఎలా తీస్తారని బీఆర్ఎస్ నాయకుడు బందెల పరమేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అమరవీరుల స్తూపానికి సంబంధించి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ వాటిని మార్చాల్సిన అవసరం ఏముందన్నారు. కచ్చితంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని తుడిచివేయాలని కాంగ్రెస్ కుట్రపూరితంగా తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్ తొలగింపును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఆదిత్య ఆస్పత్రిలో ఉచిత వినికిడి వైద్య శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని ఆదిత్య ఆస్పత్రిలో ఉచిత మెగా వినికిడి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా ఆస్పత్రి ఎండీ డాక్టర్.పి.కిశోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల జూన్ 3,4వ తేదీలలో ఆదిత్య ఆస్పత్రిలో వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు రెండు రోజుల పాటు ఉచిత సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి డా.ఆరీఫ్, డా.ఎం.కృష్ణయ్య ఆధ్వర్యంలో అత్యాధునిక పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. వినికిడి లోపం ఉన్న వారికి అందించే నాణ్యమైన పరికరాలపై రాయితీ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మేడ్చల్ మున్సిపల్, చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఆదిత్య స్పెషాలిటీ హాస్పిటల్ ఆఫీస్ నంబర్లను 8328393002, 9966296799లను సంప్రదించాలని తెలిపారు.

విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం, రాజబొల్లారం తండా, డబిల్ పూర్, కోనాయిపల్లి గ్రామాల్లో విత్తనాల కొనుగోలుపై గురువారం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తేజస్విని, సుమీత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు రశీదును తప్పనిసరిగా దుకాణదారుడి నుంచి తీసుకోవాలని కోరారు. విత్తనాలకు సంబంధించిన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆఫీసులో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ సౌత్ కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీసులో నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు గడ్డె వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ సూచించారు. నిరుద్యోగులకు, గృహిణీలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతినెల 01వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 30 రోజులు పాటుగా నిర్వహించబడుతుంది. సాయంత్రం 6:00 గంటల నుంచి 7:30 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులను ఎస్ఎఫ్ఐ, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మరింత సమాచారం కోసం 9642819000, 9618604620 సంప్రదించాలని కోరారు.

తెలంగాణ సాధనకు ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్



- నీళ్లు, నిధులు, నియామకమే ఉద్యమ లక్ష్యం
- పీర్జాదిగూడలో దశాబ్ది వేడుకలను విజయవంతం చేద్దాం
- ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ఆవిర్భవించి దశాబ్ది కాలం అవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారని పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి తెలిపారు. మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ సూచనల మేరకు వేడుకల నిర్వహణపై గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షకార్యదర్శులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అని, 14 ఏండ్లు శాంతియుతంగా పోరాటం చేసి రాష్ట్రం సాధించిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని సహించలేక కేసీఆర్ పట్టుదలతో రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడకపోతే కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మాణం జరిగేది కాదన్నారు. 24గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. మూడు కోట్ల 20లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించామంటే తెలంగాణ ఉద్యమ ఫలితమేనన్నారు. జూన్ 1వ తేదీన గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమరజ్యోతి వరకు సాయంత్రం 7గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, రాష్ట్ర సాధనలో ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు ఘననివాళి అర్పిస్తారన్నారు. జూన్ 2న ముగింపు వేడుకల సభను తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాల్లో అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారని వివరించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలానీ పాషా, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, వెంకన్న, యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి, శంకర్ రావు, నాయకులు జోగిరెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన ఏసీపీ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా ఆలయాన్ని గురువారం మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ ధాత్రిక సింహం ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలు యాదవ్, సాంబ మూర్తి, సంతోష్ కుమార్ గుప్తా, రమేష్ గుప్తా, పేరుక రమేష్, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

- పలు చోట్ల జెండా ఆవిష్కరించిన నాయకులు
- సంఘం లక్ష్యాలను తెలిపిన నేతలు



నవతెలంగాణ-కాప్రా

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాచారం పారిశ్రామిక వాడలోని సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యదర్శి పి. గణేష్ మెడ్డేవల్ యునైటెడ్ స్పీడ్స్ కంపెనీ వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సీఐటీయూ 1970 మే 30వ తేదీన కలకత్తాలో మాజీ సీఎం జ్యోతిబస్, బీటీ రణదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. చిన్న సంఘంగా ప్రారంభమై నేడు దేశంలో అతిపెద్ద సంఘంగా కొనసాగుతుందన్నారు. కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటలు చేస్తున్నదని చెప్పారు. ప్రయివేట్ పరిశ్రమల్లో కార్మికులకు నిజమైన వేతనాలు ఇవ్వాలని, పోరాటు చేస్తున్న చరిత్ర సీఐటీయూ కార్మిక సంఘానికి ఉన్నదని తెలిపారు. కార్మిక చట్టాల పరిరక్షించడానికి ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పార్లమెంటు ముట్టడి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కార్మికు, కర్షకుల ఐక్యతతో రైతు నల్ల చట్టాలను వ్యతిరేకించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండీ అబ్దుల్లా, రాజకుమార్, ప్రకాష్, శ్రీహరి, శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, గౌడ్, పరమేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, వెంకట్ నారాయణ రెడ్డి, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలో..

సీఐటీయూ ఏర్పడి 54 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మల్కాజిగిరి సీఐటీయూ కార్యాలయంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. గురవారం సీఐటీయూ నాయకులు కుర్ర యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మల్కాజిగిరి మండల కార్యదర్శి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ నాయ కులు బంగారు నర్సింగరావు బంగారు నర్సింగరావు మాట్లాడుతూ.. కార్మిక వర్గ రాజ్యస్థాపనే లక్ష్యంగా సీఐటీయూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్మిక, కర్షక మైత్రిని కొనసాగిస్తూ అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. సీఐటీయూ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏ రంగంలోనైనా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కార్మిక హక్కుల కోసం, కార్మిక చట్టాల పరిరక్షణకు నిరంత రం కృషి చేస్తున్నదని చెప్పారు. సమ సమాజ స్థాపన జరగాలంటే కార్మిక వర్గ దృక్పథం కలిగి ఉండాలని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి, సోషలిస్టు వ్యవస్థను నిర్మాణానికి సీఐటీయూ యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, దోపిడీకి వ్యతిరేకంగా నిరం తరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల సుమిత్ర, సోమనపల్లి నాగమణి, స్వప్న, బాలయ్య రాజు, ముత్యాలు, పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ పరిధిలోని చిల్కానగర్‌లో సీఐటీయూ జెండాను ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జి. వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మిక సంఘాలను, కార్మికులను కలుపుకొని ఈ 54 ఏండ్ల చరిత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికు పక్షాన నిలబడి పోరాటం చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, శివ, శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు : ఉప కమిషనర్ ఆంజనేయులు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఇంటి యజమానులు బాధ్యతా రహితంగా ఎక్కడపడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఇంటి యజమానులకు, ఇంటి వ్యర్థాలు పడవేసే వాహనదారులకు అవగాహన కల్పించుటకు హెచ్చరిక బోర్డులతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ బోర్డులను దేవేందర్ నగర్ రోడ్డు నుండి రామంతపూర్ అలీకేఫ్ నాలా రోడ్డు పక్కల డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయుటకు అవకాశం ఉన్న స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేశారు. ఇట్టి విషయంపై జీహెచ్ఎంసీ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఏర్పాటు చేశారు. వాహనదారు నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థాలను పడవేస్తే మొట్టమొదటిసారి రూ.25 వేలు, రెండోసారి పట్టుబడితే రూ.50 వేలు, మూడోసారి పట్టుబడితే రూ.1లక్ష జరిమానా విధించి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. ఇంటి యజమానులు కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ వేస్ట్ మెటీరియల్ దేవేందర్ నగర్ రోడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ సెకండరీ కలెక్షన్ పాయింట్‌లో వేయాలని తెలిపారు. ఒక మెట్రిక్ టన్నుకు రూ.175, మినీ టిప్పర్‌కు రూ.350 చెల్లించి అధికారికంగా డెమోలిషన్ అండ్ కన్స్ట్రక్షన్ వేస్ట్ వేయవచ్చునని పేర్కొన్నారు. ఇంటి వ్యర్థాలను ఇంటి వద్దకే వచ్చి కలెక్ట్ చేయుటకు ఆన్‌లైన్ సౌకర్యం ఉన్నదని తెలిపారు. ఇందుకు ఒక టన్నుకు రూ.407, 40 పైసలు చెల్లించాలని తెలిపారు. ఇందుకు ఫోన్ నంబర్లు 18001201159, వాట్సాప్ నంబర్ 9100927073 సంప్రదించాలని కోరారు.



తోట ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-అల్వాల్

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని అల్వాల్ సొసైటీ మాజీ చైర్మెన్ తోట దేశమంతారెడ్డి అల్వాల్‌లోని తోట ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వెయ్యి నూట పదహారు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. తన గెలుపు కోసం అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని ఆలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో తనకు విజయం చేకూరుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, జీడి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆదుకోవాలి

- మెరుగైన వైద్యం అందించి, ఖర్చులు ప్రభుత్వమే భరించాలి
- మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్



నవతెలంగాణ-జవహర్ నగర్

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు గాయపడిన మున్సిపల్ సిబ్బందిని ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ ఆదుకోవాలని, వారికి ఉచిత వైద్య సహాయం అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ అన్నారు. బుధవారం మల్కారం చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రవి, సబార్డినేట్‌గా పనిచేస్తున్న నరేష్‌ల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డీఈ మాధవాచారికి సీపీఐ పార్టీ తరఫున వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయం నుండి జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయానికి వస్తూ మల్కారం వద్ద జరిగిన ప్రమాదంలో రవి కుడి చెయ్యిని పూర్తిగా కోల్పోగా, నరేష్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వీరిరువురు పేద కుటుంబానికి చెందిన వ్యక్తులని, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేసి వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో పనిచేసే తోటి ఉద్యోగులు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ దశరథ, రొయ్యల కృష్ణమూర్తి, సహదేవ్, నిమ్మల నరసింహ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలో కలుపొద్దు

నవతెలంగాణ-కీసర

కీసర మండలంలోని ఔటర్ రింగ్ రోడ్డు లోపలున్న ఐదు గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే ప్రయత్నాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ బోడ శ్రీనివాసరావు, కీసర మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కీసర మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. గత డిసెంబర్‌లో ఒక వ్యక్తి ప్రజావాణిలో ఓఆర్ఆర్‌లోని గ్రామాలను మున్సిపాలిటీలో కలిపేందుకు చేసిన దరఖాస్తుపై రాష్ట్ర మున్సిపల్ విభాగం జిల్లా యంత్రాంగం ఆగమేఘాలపై చర్యలు ప్రారంభించడంలో ప్రభుత్వం కుట్రపూరిత చర్యగా భావిస్తున్నామన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న చీర్యాల, గోధుమకుంట, కరీంగూడ, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలు తక్కువ జనాభా, వందలాది ఎకరాల వ్యవసాయ భూములు కలిగిన గ్రామాలను మున్సిపాలిటీలో కలపడంతో అధిక ట్యాక్స్‌లతో పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందన్నారు. గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ పాలనతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం మున్సిపాలిటీల విలీనం పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. విలీనం ఆలోచన వెనక్కి తీసుకోకుంటే బీజేపీ తరపున న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు కోల బాలరాజ్ యాదవ్, వంగేటి బాపిరెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి దొబ్బల శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య పాల్గొన్నారు.



ప్రమాదకర విద్యుత్ స్తంభాలను తొలగించాలి



- కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని నాగారం మున్సిపల్ విద్యుత్ అధికారి కామేశ్వర్ రావుకు 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా కాలనీలోని పలు విద్యుత్ సమస్యలను ఏఈకి వివరించారు. ఈస్ట్ గాంధీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ నాలుగులో ఎలక్ట్రికల్ పోల్స్‌కు క్రాక్స్ వచ్చిందన్నారు. వెంటనే కొత్త పోల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రశాంత్ నగర్, సాయి కృపా, సాయి మహిమ, గాంధీ నగర్ ఫేజ్-2, సాయి బాబా కాలనీల్లో ఎలక్ట్రికల్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వంకోజు శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు కే. సుదర్శన్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్తా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్యవైశ్యులు వ్యాపారులకే పరిమితం కాకుండా సామాజిక, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్తా వైశ్యులకు పిలుపునిచ్చారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపురం గ్రామం ఉమామహేశ్వరంలో ఐవీఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరై, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో వంశీ కృష్ణతో కలిసి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వైశ్యుల ఎన్నో ఏండ్ల కల ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలు నిరుపేద వైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులు ఆర్యవైశ్యులకు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవుల్లో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ప్రమాణ స్వీకారంలో జిల్లా అధ్యక్షులుగా పీ్వరబొమ్మ దామోదర్ శెట్టి, ప్రధాన కార్యదర్శిగా పాపిశెట్టి శ్రీనివాస్, లగిశెట్టి ప్రశాంత్ మిరియాల సుధాకరయ్య, ఐవీవిఎఫ్ జిల్లా కోశాధికారిగా అశోక్ గుప్తా, జిల్లా యూత్ అధ్యక్షుడిగా రాజు గుప్తా జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సాయి జ్యోతితో ఐవీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబ చంద్రశేఖర్, మహిళ ప్రధాన కార్యదర్శి మంజుల, అశోక్ గుప్తా, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, యూత్ కోశాధికారి నరేష్ గుప్తా, శ్రీధర్, లోకేష్ , సికింద్రాబాద్ అధ్యక్షుడు నామ రవి కుమార్, సహాయ కార్యదర్శి కటకం శ్రీనివాస్, ఐవీఎఫ్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మంజుల, అంజయ్య స్వామి, భువనగిరి శ్రీనివాస గుప్తా, కొత్త రమేష్ గుప్తా, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పాండు గుప్తా, రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్, తదితరులున్నారు.



మహిళల రక్షణకే షీ టీమ్స్ : ఎస్సై శ్రీనివాస్



నవతెలంగాణ-అల్వాల్

మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని సైబరాబాద్ షీ టీమ్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూంకుంట గణేష్ టెంపుల్ వద్ద షీ టీమ్ సేవలపై యుతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మహిళలు తమపై జరిగే వేధింపులపై మౌనంగా భరించాల్సిన అవసరం లేదన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో, బస్సు స్టాప్‌లో, రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్ ఎక్కడైనా ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. యువకులు మహిళలు, విద్యార్థినిల పట్ల సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది చంద్రమోహన్, వెంకటేష్, సంధ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కెవి ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని భాగ్యనగర్ ఎఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:00 గంటల నుండి 12:30 గంటల వరకు శుభోదయ కాలనీ, ఆదిత్యనగర్, 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి వినాయక ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుంచి 5:00 గంటల వరకు శాతవాహన నగర్ తదితర ప్రాంతాలలోవిద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

డీఎంహెచ్ఓ ఆఫీసలో సమావేశ మందిరం ప్రారంభం



నవతెలంగాన-సిటీబ్యూరో
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాలు, సమీక్షా సమావేశాల నిర్వహణకు ఏర్పాటు చేసిన సమావేశ మందిరాన్ని అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. అడల్ట్ బియాజి టీకాపై జిల్లా స్థాయి క్యాస్కేడ్ శిక్షణకు హాజరైన వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బందిని ఉద్దేశించి అభిషేక్ అగస్త్య తమ విధులను శ్రద్ధగా నిర్వహించడం, క్షయవ్యాధిని నిర్మూలించడం ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు.

పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం



- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ఐక్యత పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతంలో షాపూర్ నగర్ రైతు బజార్ ముందు సీఐటీయూ జెండాను మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ...1970 మే 30వ తేదీన భారతదేశంలో ఐక్యత పోరాటం అనే నినాదంతో సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. అన్ని రంగాల కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం పోరాటం చేస్తూన్నాం. పాలక ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, దేశంలో ఉన్న వివిధ కార్మిక సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తుందని పేర్కొన్నారు. పని గంటల అమలు కోసం, కనీస వేతనాలు ఇవ్వాలని పీఎఫ్, ఇఎస్ఐ, సెలవులు, గ్రాడ్యూటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, బోనస్, సౌకర్యం కల్పించాలని అన్నారు. దేశంలో ఉన్న 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించి, సమగ్ర చట్టం చేయాలని 60 సంవత్సరాలు పైబడిన అసంఘటితరంగా కార్మికులకు కనీసం రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని పోరాటాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తగా అన్ని రంగాల్లో పని చేస్తున్న ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేసి, పర్మినెంట్ చేయాలని తెలిపారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన, ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కార్మికుల, పేదల ఓట్లతో గెలిచి యజమానులకు పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారే తప్ప.. పేదలకు, కార్మికులకు ఏండ్లు గడిచిన ఏమి వరగడం లేదని పేర్కొన్నారు. కార్మిక హక్కులను కాలారాస్తూ.. కార్మికులను కట్టు బానిసల్లాగా మార్చే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి, పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ స భ్యులు ఈ.దేవదానం, పసుల అంజయ్య, బి.సత్యం, కరు ణాకర్, కే.శీను, మల్లారెడ్డి, బీరయ్య, తిమ్మప్ప, నర్సింలు, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కూకట్‌పల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డాలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కూకట్‌పల్లి మండల అధ్యక్షులు రాములు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

సిగరెట్‌తో ఆరోగ్యానికి ముప్పు

- కామినేని ఆస్పత్రి కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్, డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు
- నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాన-సీటీబ్యూరో
సిగరెట్ అయినా.. ఈ-సిగరెట్ తాగినా దీర్ఘకాలంలో ఆరోగ్యానికి ముప్పు అని కామినేని హాస్పిటల్ కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు అన్నారు. నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలు విషయాలను పంచుకున్నారు. సమాజంలో అత్యంత తీవ్రంగా ఉన్న అలవాట్లు, వాటివల్ల కలిగే దీర్ఘకాల దుష్ప్రభావాలు వాస్పింగ్ (ఈ-సిగరెట్లు), స్మోకింగ్ (మామూలు సిగరెట్లు) అని తెలిపారు. ఈ-సిగరెట్లు కాల్చే అలవాటు వల్ల దీర్ఘకాలంలో కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకోకుండా మగువలు, మగవాళ్ల ఇద్దరూ వాటిని కాల్చడం ఒక విలాసంగా భావిస్తున్నారని తెలిపారు. మామూలు సిగరెట్లు కాల్చడం మానేయడానికి ప్రత్యామ్నాయంగా ఈ-సిగరెట్లను చూస్తున్నారు తప్ప, ఆ విషయంలో నిపుణులను సంప్రదించట్లేదు అన్నారు. నిజానికి ఈ రెండింటిలో ఏదైనా కూడా ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావాన్నే చూపిస్తాయని శాస్త్రీయ పరిశోధనలలో తెలుస్తోంది అన్నారు.

వాస్పింగ్ (ఈ-సిగరెట్లు) : సరికొత్త తలనొప్పి
ఈ-సిగరెట్లు కాల్చేవాళ్లు దాన్ని మామూలు పొగతాగడానికి సురక్షితమైన ప్రత్యామ్నా యమని వాదిస్తారు. అందులో నిజానికి నికోటిన్, ఫ్లేవర్లు, కొన్ని ఇతర రసాయనాలు ఉంటాయి. వాటితో కూడిన ఏరోసోల్‌ను పీలుస్తారు. దీనివల్ల ఊపిరితిత్తుల్లో వాపు, ఇరిటేషన్, కీలక అవయవాలు పాడవ్వడం, దానికి బానిసలు కావడం లాంటివి ఉంటాయి. దీర్ఘకాల ప్రభావాల గురించి అంతగా తెలియదు గానీ, వీటిలో ఉపయోగించే డయాసిటైల్, భారలోహాలు, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌం డ్లు (వీఓసీలు) ఊపిరితిత్తుల్లోకి నేరుగా వెళ్తాయి. శాస్త్రీయ ఆధారాలు లేకుండానే నికోటిన్ మానేయడానికి ఇది మంచి ప్రత్యామ్నాయమని, సురక్షితమని చాలామంది భావిస్తున్నారు తప్ప, ఇది తమ ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని తెలుసుకోవట్లేదు.



పొగతాగడం : తీవ్ర సమస్య
పొగతాగడం వల్ల ఆరోగ్యానికి ముప్పని ఎప్పట్నుంచో తెలుసు. పొగాకులో 6 వేలకు పైగా రసాయనాలు ఉంటాయి. ఇవన్నీ విషపూరితం, క్యాన్సర్ కారకాలు. పొగతాగడం వల్ల గుండె వ్యాధులు, స్ట్రోక్, సీఓపీడీ, ఇంకా కొన్నిరకాల క్యాన్సర్ వస్తాయని చాలా మందికి తెలుసు. అది దాదాపుగా శరీరంలో అన్ని అవయవయాలనూ ప్రభావితం చేస్తుంది, నివారించదగ్గ మరణానికి ప్రధాన కారణం ఇదే అని వర్గీకరించారు.

శాస్త్రీయ ఆధారాలు :
రెస్పిరేటరీ రీసెర్చ్ అనే పత్రికలో ప్రచురితమైన పరిశోధన ప్రకారం, సాధారణ సిగరెట్ల కంటే ఈ-సిగరెట్లతో ముప్పు కొంత తక్కువే అయినా, వాటివల్ల కూడా దీర్ఘకాలంలో చాలా ప్రమాదాలు ఉంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ వారు నిర్వహించిన మరో పరిశోధనలో.. దీర్ఘకాలంలో ఈ-సిగరెట్ల వల్ల రక్తనాళాల పనితీరు దెబ్బతింటుందని, గుండెకవాటాల వ్యాధుల ముప్పు పెరుగుతుందని తేలింది.

దారుణమైన ముగింపు :
ఈ-సిగరెట్లు అయినా, ఇంకే సిగరెట్లు అయినా వాటివల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఇబ్బందులు ఉంటాయి. ఈ-సిగరెట్లు సురక్షిత ప్రత్యామ్నాయం అని తరచు మార్కెటింగ్ చేస్తుంటారు గానీ, వాటిపై దీర్ఘకాల పరిశోధనలు జరగకపోవడం, వాటిలో ప్రమాదకరమైన రసాయనాలు ఉండటంతో ముప్పు ఉంటుంది. మామూలు సిగరెట్ల విషయంలో పరిశోధన జరగడంతో, అవి ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని మాత్రం స్పష్టమైంది.

కేఎల్ యూనివర్సిటీకి ప్రభుత్వ భూమి కేటాయించొద్దు

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్
- విద్యా వ్యాపారంగా మార్చే ప్రయివేట్ యూనివర్సిటీకి ప్రభుత్వ భూమి కేటాయిస్తే పోరాటం తప్పదు
- ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ విద్యాసంస్థలు అభివృద్ధి చేయాలి కానీ, ప్రయివేట్ యూనివర్సిటీలకు ఇవ్వడం సిగ్గుచేటు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
కేఎల్ ప్రయివేట్ యూనివర్సిటీకి ప్రభుత్వ భూమి కేటాయించొద్దు అని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం గ్రామం సర్వే నెంబర్ 411,412,413, 427,428 వివిధ సబ్ డివిజన్‌లో ఉన్న 5.05 ఎకరాల భూమి కే.ఎల్ యూనివర్సిటీ 2014 నుంచి 2018 మధ్య కాలంలో రైతుల వద్ద నుంచి పట్టా భూములు కొనుగోలు చేసి యూనివర్సిటీ పేరు మీద మార్చుకుంటున్నారు. ఇట్టి స్థలం పక్కన ఉన్నటువంటి సర్వే నెంబర్ 354 లో 15.30 ఎకరాలు గల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని అడగడాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. పక్కన ఉన్నటువంటి సర్వే నెంబర్ 354 అట్టి ప్రభుత్వ భూమిని ఎమ్మార్వో రెవెన్యూ ఉన్నతాధికారులు భూమి మార్పిడికి సిద్ధమైనట్టు సమాచారం ఉందన్నారు. ఇట్టి ప్రభుత్వ భూమి దుండిగల్ గండి మైసమ్మ నుంచి మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉందని పేర్కొన్నారు. కోట్ల రూపాయలో దాని ధర ఉన్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అత్యుత్సహంతో ప్రయివేట్ కే.ఎల్ యూనివర్సిటీకి భూమి మార్పిడి ప్రక్రియ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్టు అనిపిస్తున్నది. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని భూమి మార్పిడి ప్రక్రియను ఆపేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి, నిఖిల్, సిద్ధార్థ్, వెంకటేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



రాబోయే కాలంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి



- జేఎన్‌టీయూహెచ్ రెక్టార్. ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ
రాబోయో కాలంలో వచ్చే నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్. ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రొ.వెంకటరామరెడ్డి పదవీ విరమణను పురస్కరించుకుని గురువారం జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయం, బయోటెక్నాలజీ విభాగంలో "జీవశాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేధస్సు " అన అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రెడ్డి కన్వీనర్‌గా, డాక్టర్ సైదానాయక్, డిప్యూటి డైరెక్టరీ కో కన్వీనరీగా వ్యవహరించిన ఈ సదస్సుకు ఆయనతోపాటు రిజిస్ట్రార్ ప్రొ. వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.వెంకట నరసింహా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు (పీజీ), పరిశోధక విద్యార్థులు జీవశాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేధస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేయాలన్నారు. కృత్రిమ మేధస్సు యొక్క ఆవశ్యకతను విద్యార్థులు ఆకళింపు చేసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి పదవీ విరమణను పురస్కరించుకొని ఆయన మృదుస్వభావి, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి, ఉత్తమ ఉపాధ్యాయుడు అని వక్తలు కొనియాడారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఫార్మా బయోటెక్ పరిశ్రమల నుంచి పరిశోధకులు హాజరు అయ్యారని సదస్సు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ వెంకటేశ్వర్లు జంపాల, డాక్టర్ పెరుగుశ్యామ్, ప్రొఫెసర్ కరుణలు పాల్గొన్నారు.

వాల్మీకి నగర్‌లో పెరుగుతున్న వాహనాల చోరీ

- రంగు, రూపు మార్చి ఇతర ప్రాంతాలకు తరలింపు
- సొమ్ము చేసుకుంటున్న వాహన చోరులు
- పోలీసులు ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యం
- వాహన చోరీలను అరికట్టాలని వాహనదారుల విజ్ఞప్తి





నవతెలంగాణ-బాలానగర్
మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్‌లో వాహనాల దొంగల బాధ ఇటీవల గత కొద్ది రోజులుగా వాల్మీకినగర్‌లో నగర్‌లో అధికంగా ఉంటోంది. ఇతరత్రా పలు విధాలుగా వాహనాలను దొంగలు ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు రంగు రూపు మార్పు చేసి, ఎంతో కొంత వచ్చిన కాడికి అమ్ముకుంటున్నారని వాహనదారులు తెలుపుతున్నారు. వాహనదారుల వాహనాలకు తాళాలు ఏర్పాటు చేసుకుని ఇండ్లల్లో లేని సమయాన్ని చూసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతు న్నారని తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. వాహన చోరులను కట్టడి చేయాల్సిన పోలీసులు ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్నప్పటికీ వాహన చోరులు వాహనదారులను ఏమార్చి ద్విచక్ర, త్రీచక్ర వాహనాలను రాత్రికి రాత్రే మాయం చేస్తున్నారని పలువురు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సనత్ నగర్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంతో పోలీసులు చాకచక్యంతో చోరీకి గురైన కొన్నింటిని స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ విషయంపై టీపీసీసీ సెక్రటరీ సూరజ్ తివారి, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్యల దృష్టికి స్థానిక నాయకుడు అశోక్ చారి తీసుకెళ్లారు. దీంతో వారు సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. అవసరమైన చోట సీసీ కెమెరాల ఏర్పాటు ను పెంచుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానికులు వాహనాలకు చైన్ ద్వారా తాళాలు వేసిన వాహనాలను కాపాడుకోవచ్చని తెలిపారు. వాహనాదారులు భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు కాబట్టి తక్షణమే స్థానిక నాయకులు అధికారులు వెంటనే బస్తీ వాసులకు శాశ్వత రక్షణ కావాలని కోరుతున్నారు. స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎమ్మెల్యే కృష్ణారావుతో కెమెరాలు ఏర్పాటు చేశారని, వాటిని కూడా దొంగలు తీసుకెళ్లారు. మరికొన్ని సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించారు. కాబట్టి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ హైదరా బాద్ కాంగ్రెస్ మాజీ సంయుక్త కార్యదర్శి ఎర్రవెల్లి అశోక్‌చారి, శ్రీహరి తదతర స్థానిక నాయకులు కోరారు.

మొగులమ్మ బస్తీ సమస్యలు పరిష్కరిస్తాను



- ఎమ్మెల్యే అరేకేపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తీ కాలనీలో గల, పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగులమ్మ బస్తీలో గత కొన్ని రోజులుగా మంచి నీటి సమస్య కలుగుతుందని, తక్కువ ప్రెజర్‌తో మంచి నీరు వదులుతున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను త్వరితగలిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు సరిపడా మంచి నీరు అందించాలని తెలియచేసారు. అదేవిధంగా అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ప్రేమ పేరుతో యువతి వెంటపడి వేధించాడు యువకుడు. ప్రేమించకపోతే ప్రాణం తీసుకుంటానన్నాడు. తనను కాదంటే తను చాలిస్తానన్నాడు. తీరా నమ్మి ప్రేమాయణం కొనసాగిస్తే, పెళ్లి చేసుకోనంటూ ముఖం చాటేశాడు. దీంతో ఆ యువతి ఆత్మహత్యకు పాల్పడిందని బాధితురాలి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్బీనగర్‌లో నివాసముండే అఖిల(22) ఓ ప్రయివేటు సంస్థలో ఉద్యోగం చేసేది. షాపూర్‌నగర్‌కు చెందిన ఓరుగంటి అఖిల్ సాయిగౌడ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో అఖిలను వేధించేవాడు. తన ప్రేమను అంగీకరించాలంటూ ఆమె వెంట పడ్డాడు. అతని ప్రేమను ఒప్పుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఈ విషయం యువతి కుటుంబ సభ్యలకు తెలియడంతో బంధువుల సమక్షంలో అఖిల్ సాయిగౌడ్‌ను పిలిపించి మాట్లాడారు. వివాహం చేసుకుంటా నని హామీ ఇవ్వడంతో అతని ప్రేమను అంగీకరించారు. ఏడేండ్లుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. గత మూడు, నాలుగు నెలల నుంచి అఖిలపై వేధింపులు ఎక్కువయ్యాయి. చిన్నచిన్న విషయాలకు రోడ్డుపైనే దుర్భాషలాడుతూ కొడుతుండేవాడు. దీనికితోడు అతను పెళ్లికి నిరాకరించడంతో తన కుమార్తె మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితురాలి తండ్రి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

ఆకలికి అన్నమందించి అండగా ఉంటాం



- మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మెన్ శివకుమార్ యాదవ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావిస్తూ ఆకలితో ఉన్న అభాగ్యులకు అన్నమందించి అండగా ఉంటామని మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మెన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మేము సైతం మీకోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ హాస్పిటల్ సమీపంలో సుమారు 225 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నల్లమల కోటేశ్వరరావులు మాట్లాడుతూ ప్రపంచ ఆకలి సూచి 2023 ప్రకారం ఆకలి నిర్మూలనలో మనదేశం యొక్క స్థానం 111 గా ఉందని ఇది ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. ప్రతీ 9 మందిలో ఒకరు ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ రోజు ఆకలి కడుపుతో నిద్రిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి నిర్మూలన బాధ్యత ప్రభుత్వాలదే కాదని... ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు బాధ్యతగా తీసుకోవాలని ఆకలి నిర్మూలన దిశగా అడుగులు వేయాలని ఆకలి మీద అందరు కలిసి కట్టుగా నిరంతర పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మేము సైతం మీకోసం ఫౌండేషన్ నేతృత్వంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగ్యశ్రీ యాదవ్, హాలిగే నర్సింగ్, ఓంకార్‌లు తదితరులు పాల్గొన్నారు.

గోడను తొలగించి, ప్రమాదాలను కాపాడండి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్
కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ శివాలయం బస్తీకి సమీపంలో పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఐలా స్థలంలో గోడ నిర్మించడం వల్ల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందా నేపథ్యంలో ప్రమాదాలకు కారణమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆయా ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో అనేకమంది వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఇదే ప్రాంతంలో బస్తీవాసులు అనేక మంది ఉన్నందున ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే, కార్పొరేటర్ సతీష్ గౌడ్‌ల దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి, డీసీఐల కమిషనర్, ఐలా జోనల్ కమిషనర్‌తో చర్చించారు. స్థలం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య, ఎర్ర నరసయ్య, డేవిడ్, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు, సిబ్బందికి కొత్త చట్టాల పై శిక్షణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి, కొత్త చట్టాలపై 4 రోజుల శిక్షణను విజయవంతంగా అధికావరులు పూర్తి చేశారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ అనంతరం, శిక్షణ చివరి రోజు అయిన గురువారం రోజు ట్రైనీలకు పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా విజేతలకు కూకట్‌పల్లి ఏసీపీ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేశారు. మొదటి బహుమతి అల్లాపూర్ పీఎస్ సిబ్బంది సతీష్ కుమార్, పీసీ 4773, రెండవ బహుమతి కూకట్‌పల్లి పీఎస్ రమాకాంత్ పీసీ 9900కు అందజేశారు.

మినీ హబ్, అల్ట్రాసౌండ్ సేవలు షురూ



నవతెలంగాన-సిటీబ్యూరో
ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మినీ హబ్, అల్ట్రాసౌండ్ సేవలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ నారాయణరావు, డాక్టర్ పి. పద్మావతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ మినీ హబ్స్, డాక్టర్ పుష్పాంజలి, రేడియాలజిస్ట్ అండ్ డాక్టర్ సౌందర్య లత, మెడికల్ ఆఫీసర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. రఘునాథ్ స్వామి మాట్లాడుతూప్రభుత్వ హాస్పిటల్స్ పై ఆధారపడిన రోగులకు ఉచిత వైద్య సేవలు, గర్భిణులకు అల్ట్రాసౌండ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ స్కానింగ్ మెషిన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ బుధవారం, శుక్రవారం, శనివారం అల్ట్రాసౌండ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

'తలసేమియా బాధితులు ఉచిత వైద్య సేవలను సద్వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తలసేమియా బాధితులు ఉచిత వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవాలని మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చేపూరి శంకర్ కోరారు. గురువారం బషీర్ బాగ్‌లో మాట్లాడు తూ తలసేమియా బాధితులకు విద్యా నగర్, రెడ్ క్రాస్ సొసైటీ వారు ఉచితంగా బ్లడ్, మెడిసిన్, ఉచిత ట్రాన్స్ పోర్ట్, భోజనం, వసతి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్ భవన్ నుండి వచ్చిన ప్రశంసా పత్రాలను డాక్టర్ ఎం.ఉమాపతి రాంప్రసాద్ రక్తదానం చేసిన వారికి అందజేశారు. రక్తం కావాలనుకునే తలసేమియా బాధితులు 9885123131 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, సుమన్, చైతన్య, వైద్య బృందం, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పెన్షనర్ల చిరకాల వాంఛను నేరవేర్చాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పెన్షనర్ల చిరకాల వాంఛను నేరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం కొమరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోట్ల సూర్యకళ, ఉపాధ్యక్షులు ఎస్.వేణుగోపాల స్వామి, కోశాధికారి రామనాథం చెట్టి, సంయుక్త కార్యదర్శి జె.ఝాన్సీ రాణి తదితరులు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కానుకగా ఉద్యోగులకు కేటాయించిన ఇండ్ల స్థలాల పంపిణీకి నిర్ణయం తీసుకుని 33 ఏళ్ల ఉద్యోగులు, పెన్షనర్ల చిరకాల వాంఛను నేరవేర్చాలన్నారు. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గోపన్ పల్లిలో ఉద్యోగులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల పంపిణీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యాన్ని నివారించి టీఎన్జీఓ గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీకి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు కానుకగా ఇవ్వాలని విన్నవించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

మహిళ సాధికారతకు కృషి..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళా సాధికారత కోసం కృషి చేస్తామని, నాయి బ్రాహ్మణ మహిళా సేవా రాణి రుద్రమదేవి మహిళా సంఘం ఎన్నికలు గోషామహల్ నియోజకవర్గంలోని గోడిక కబర్ మున్సిపల్ కమిటీ హాల్‌లో నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్ ఎం.దుర్గా నేతృత్వంలో మహిళా ప్రెసిడెంట్‌గా వజ్రమ్మ, వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరి, అనిత, ట్రెజరర్ ఆర్.లక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిగిద్ద వినోద్ కుమార్, సంఘ సభ్యులు ఉప్పల శ్రీనివాస్, నాయి ఉప్పల రాజు, నాయి ఆనంద్ కుమార్, నాయి పయ్యావుల దేవేందర్, నాయి పయ్యావుల శివకుమార్ నాయి, 11మంది మహిళా సభ్యులు మహిళా సాధికారత కోసం కృషి చేస్తామన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిస్తే కేసులు నమోదు చేస్తాం

- అబిడ్స్ డీఐ కే.నరసింహ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై అబిడ్స్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో డీఐ కే.నరసింహ మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను డిటైన్ (సేజ్) చేస్తున్నామని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల వల్ల దొంగతనాలు, చైన్ స్నాచింగ్, వాహనం ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించడం ఇబ్బందిగా మారుతుందన్నారు. నేరస్తులు, దొంగలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను అదునుగా చేసుకొని వాటిపై ప్రయాణిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడతారని వివరించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామన్నారు. నెంబర్ ప్లేట్ బిగించిన తర్వాతనే వాహనాలను తిరిగి వాహన యజమానులకు అప్పగిస్తున్నామన్నారు. గత వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారం రోజులపాటు విజయవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.

గ్రామీణ వైద్యులపై టీఎస్ఎంసీ చేసే దాడులను ఆపాలి

- తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్రామీణ వైద్యులపై టీఎస్ఎంసీ చేసే దాడులను ఆపాలని, సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. గురువారం నారాయణగూడలో సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేసామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు, శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలు పెట్టిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులు ఉండి రోగులకు ప్రాథమికంగా చికిత్స అందించి కాపాడుతారే తప్ప వారికి హాని కల్గించారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వం తక్షణమే గ్రామీణ వైద్యులపై చేసే దాడులను నిలిపివేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం మోహన్, ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, పిట్టల నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గట్ల రమాశంకర్, నాయకులు నాగేష్, శంకరయ్య, రవి, శ్రీనివాస్, వెంకటాచారి, మల్సూర్, పోలు రాజు, ఎండి.జానీమియా తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత పోరాటాల ద్వారానే కష్టజీవుల రాజ్యం స్థాపన సాధ్యం

- సీఐటీయు నగర ఉపాధ్యక్షులు మల్లేష్



నవతెలంగాణ-మెహిదీపట్నం

కార్మిక కర్షక ఐక్యత పోరాటాల ద్వారానే కష్టజీవుల రాజ్యం స్థాపన సాధ్యమవుతుందని సీఐటీయు నగర ఉపాధ్యక్షులు సి.మల్లేష్ అభిప్రాయపడ్డారు. సీఐటీయు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయు నాయకులు, మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో టోలిచౌకిలో సీఐటీయు జెండా ఎగరవేసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మికులను భాగస్వాములు చేయాలని తలంపుతో ఆనాడు కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్రం సంపాదించడంతో పాటు కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించాలనే అంతిమ లక్ష్యంతో కార్మిక సంఘాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాలని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం కార్మికులు కర్షకులు సంఘటితంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దీనికోసం కార్మికులను నిరంతరం చైతన్య పరుస్తూ ఉండాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సీఐటీయు హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ఏకమై తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు లక్ష్మణ్, గణేష్, నరసింహా, వెంకటేష్ ,రాజయ్య మున్సిపల్ కార్మికులు యాదమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జాగ్రత్త

- ఈసీఐ నియమ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం లెక్కించాలి
- హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్వో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జూన్ 4న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అప్రమత్తంగా, జాగ్రత్తగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం లెక్కించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పార్లమెంట్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఏఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 7టేబుల్స్ ఏర్పాటు చేసి.. లెక్కింపు ప్రక్రియను కచ్చితత్వంతో వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు కంటే ముందే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవు తుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోస్టల్ బ్యాలెట్‌లను ఉదయం6.00 గంటలకు తీసుకువచ్చి ఉదయం 8.00 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి, డిక్లరేషన్, వ్యాలీడ్, ఇన్ వ్యాలిడ్ ఓట్లను వేరు చేసి జాగ్రత్తగా ధ్రువీకరించుకొని బండల్స్ చేసి లెక్కింపునకు సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎక్కడ పొరపాటు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. కౌంటింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ వెంకటాచారి, ఈ-డీఎమ్ రజిత, తహసీల్దార్లు(ఏఆర్వో), ఎలక్షన్స్ తహసీల్దార్ జహురోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కుల జనగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- బీఎల్ఎఫ్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్



నవతెలంగాణ-ముషీరాబాద్

కుల జనగణన అనంతరం బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలుతోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం "స్థానిక ఎన్నికలు- బీసీ రిజర్వేషన్లు" అనే అంశంపై - బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మెన్ నల్ల సూర్యప్రకాష్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బహుజన లెఫ్ట్ పార్టీ-బీఎల్ పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వాతలు, ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, మార్క్సిస్టు- లెనినిస్టు రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాజేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్ , ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్ లాంటి ఆధిపత్య పెట్టుబడిదారీ పార్టీలు ఎన్నికలను లాభసాటి వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. తెలంగాణ సమాజంలో నూటికి 65 % ఉన్న బీసీ కులాల ఓట్లు దండుకోని గద్దెనెక్కడానికి ఎన్నికల ముందు బీసీ కులాలపై ఎనలేని ప్రేమను ఒలకబోస్తూ, ఎన్నికల అనంతరం బిసి కులాలను రాజకీయ, ఆర్థిక,సామాజికంగా విస్మరిస్తాయని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ ద్వారా చేసిన వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో కుల జనగణన అనంతరం బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం రిజ ర్వేషన్ అమలుతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జనాభా దాదాపు 65 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో వాటా లేకుండా రాష్ట్ర సమగ్రా భివృద్ధి అనేది అసాధ్యమైన విషయంగా భావిస్తున్నామన్నారు. బీసీ, ఎంబీసీలకు వర్గీకరణతో కూడిన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్, బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్ల సాయి కృష్ణ, మాస్ సావిత్రి, ధన లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పల్లే మురళి,గడ్డం నాగార్జున,అలాగే శ్రీశైలం, బీబీ నాయక్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువుటద్దం మంత్రి ఉత్తమ్

- ఆయనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం
- కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

నిజాయితీకి నిలువుటద్దం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అని అవాస్తవాలను వాస్తవంగా చిత్రీకరించి కాంగ్రెస్ పార్టీపై బురదచల్లేందుకు ప్రతిపక్షాలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కలిసి కుట్ర చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో పప్పులు ఉడకక కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి ఉత్తమ వ్యక్తిపై ఉత్త ప్రకటనలు చేస్తూ తమ పబ్బం గడు పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి దేశ రక్షణకు కృషి చేసిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై అవాకులు చెవాకులు పేలుతున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో అమెరికాలో ఉన్న వ్యక్తి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఇంకా ఆయన రాజుగానే ఉన్నట్లుగా అనుకోవడం దురదృష్టకరమ న్నారు. కేటీఆర్ చిల్లర మాటలు ఆయన హోదాకు తగవని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత ప్రచారం కోసమే భారతీయ జనతా పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి తమ ప్రభుత్వంపై పదేపదే ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. బాధ్యత గల స్థానంలో ఉన్న ప్రతిపక్షాలు అబద్ధాలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయన్నారు.

రేవంత్ సారథ్యంలో పారదర్శక పాలన

రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తుందని భారత రాష్ట్ర సమితి పాలనలో పౌరసరఫరాల శాఖను పూర్తిగా పట్టించుకోలేదని ఫలితంగా కుంభకోణాల వేదికగా మారిందని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. 11వేల కోట్ల నష్టాలు తెచ్చిందని ఆరోపించారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ రూ.58 వేల కోట్లు రుణాలు తీసుకుందని వాటికి సంబంధించి 100 రోజుల్లోనే కొంత మొత్తం బకాయిలు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని శ్రీకాంత్ అన్నారు.

కార్మికవర్గ విశాల ఐక్యత కోసం సీఐటీయు కృషి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

54 ఏండ్లుగా కార్మికవర్గ విశాల ఐక్యత కోసం సీఐటీయు కృషి చేస్తుందని సీఐటీయు హైదరబాద్ సౌత్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నాగేశ్వర్ పేర్కొన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఎంజీబీఎస్ సీఐటీయూ ఆటోస్టాండ్ లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల మోడీ పాలనలో కార్పొరేట్ల, (దోపిడీదార్ల)ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత నివ్వడంలో భాగంగా 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రంగాల కార్మికులు విశాల దృక్పథంతో ఐక్యత - పోరాటం అనే సీఐటీయూ నినాదాన్ని ముందుకు తీసుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఎస్.జానుభాయి, ఎం.కృష్ణ, వి.రమేష్, జైల్సింగ్, వి.శ్రీనివాస్, హన్మంతు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై కబ్జాలను తొలగించాలి

- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ ట్రాఫిక్ ఏసీపీకు వినతి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బన్నాక నుండి చార్మినార్ వరకు రోడ్డుకు ఇరువైపుల అక్రమ షాపు కబ్జాలను తొలగించాలని సీపీఐ(ఎం) జోన్ కన్వీనర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ ట్రాఫిక్ ఏసీపీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బన్నాక ఏసీపీ ఆఫీసు నుండి అన్మోల్ హెరిటల్ చౌరస్తా, తలాబ్కట్ట, విక్టోరియ హెరీటల్ వరకు ఇరువైపుల షాపు యాజమానులు రోడ్డును ఆక్రమించి తమ సామాగ్రి, వసువులు రోడ్డుపై పెట్టి క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారన్నారు. దీంతో పాదచారులు, వాహనదారులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రయాణికుల రాకపోకల సమస్యగా మారి గొడవలకు దారితీస్తున్నాయని వివరించారు. ట్రాఫిక్ పెరిగిపోతున్నదని, ట్రాఫిక్‌తో గొడవలు పెరిగే అవకాశాలున్నాయన్నారు. తక్షణమే ట్రాఫిక్ జామ్ చేస్తున్న అక్రమషాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయనే నివారించాలని కోరారు. వాహనదారులు, ప్రజల రాకపోకలను ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ ఉపాధ్యక్షులు బాబర్ ఖాన్, జోన్ కమిటీ సభ్యులు గులాం నసీర్, షేక్ యాకూబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులు ప్రజలకు అందించడమే సీఐటీయు పోరాటం

- సీఐటీయు అంబర్‌పేట జోన్ కన్వీనర్ రాములు



నవతెలంగాణ-అంబర్‌పేట:

కార్మికుల కోసం వారి హక్కుల కోసం సీఐటీయు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అంబర్‌పేట జోన్ కన్వీనర్ కార్యదర్శి రాములు అన్నారు. గురువారం సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గంలో సీఐటీయు జెండా కార్యక్రమాలు నిర్వహించారు. సీఐటీయు కార్మిక సంఘం 54 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గంలో వివిధ కార్మిక అడ్డాలలో బతుకమ్మ కుంట లేబర్ అడ్డా, గోల్నాక లేబర్ అడ్డా, కోరంటి మట్టి లారీల లేబర్ అడ్డా, వేజిటేబుల్ మార్కెట్ ఆటో స్టాండ్ తదితర కార్మిక అడ్డాలలో సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు హాజరై మాట్లాడుతూ సీఐటీయు 1970 మే 30వ తేదీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో కామ్రేడ్ బీటీ.రణదీవే కామ్రేడ్ పి.రామ్మూర్తి అధ్యక్ష కార్యదర్శులుగా, కామ్రేడ్ జ్యోతిబాసు ఉపాధ్యక్షులుగా ఏర్పాటు చేశారు. సీఐటీయు యొక్క నినాదం ఐక్యత, పోరాటం, ఈ 54 సంవత్సరాలలో సీఐటీయు సంఘం అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన పోరాడి దేశంలో ఇప్పటివరకు 22 దేశవ్యాపిత సమ్మెలు చేసి కార్మికులకు అండగా నిలిచిందని కార్మికుల హక్కులు వేతనాలు వారి ప్రయోజనాలను మెరుగుపరచడం కోసం సీఐటీయు పనిచేస్తుందన్నారు. సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోపిడి సమాజాన్ని కూలదోషి కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా కార్మికులంతా ఐక్య పోరాటాలతో ముందుకు సాగి కార్మిక రాజ్యాన్ని స్థాపించాలని వారు కార్మికులకు అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు అంబర్‌పేట జోన్ నాయకులు ఎల్.సోమన్న, ఎం.ధనరాజ్, అడ్డా నాయకులు బి.లక్ష్మణ్, నరసింహ ,మాలోతు వీర్య, తిరుపతి, డి.చెన్నయ్య ఎన్.రామలు, నర్సిరెడ్డి, కాశన్న, సాయిలు, శోభా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



- జస్టిస్ చంద్రకుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ ద్వారా దేశ ప్రజలకు సమానత్వాన్ని జీవించే హక్కులను అందించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. గురువారం దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) నాల్గవ మహసభ సందర్భంగా సుందరయ్య భవన్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం నిర్వహించారు. ఈ సభలో జస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలన్నారు. ఆదివాసీలను నక్సలైట్‌ల పేరుతో హత్యలు వేయడం తగదన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగపురి ప్రీతం మాట్లా డుతూ ప్రస్తుతం ఆర్థిక అసమానతలు కొనసాగుతున్నాయి. దళితులకు జరిగే అన్యాయాలను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి వారం ఎస్సీ హస్టల్‌లో నిద్రపోయి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పార్లమెంటులో జాతీయ విద్యా విధానంపై చర్చించకుండా తీసుకురావడం తగదన్నారు. సామాజిక కార్యకర్త కే.సంజయ మాట్లాడుతూ హక్కుల పరిరక్షణ కోసం డీబీఎఫ్ పని చేస్తుందన్నారు. మహసభలకు ముందు డీబీఎఫ్ జెండాను డీబీఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ ప్రదాన కార్యదర్శి మేళం బాగ్యా రావు, జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, ఎస్.ఆర్.ఐ మంతెన రాయదాస్, పియంసి రాష్ట్ర కన్వీనర్ శివ లింగం, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట రాములు, పట్టా వెంకటెశ్వర్లు, సిస్టర్ లిజి, సినియర్ జర్నలిస్టు ఆసశ్రీ రాములు, మైసయ్య, వనపర్తి నాగరాజు, అంబేద్కర్ విద్యార్థి సంఘం నాయకులు దివాకర్, డీబీఎఫ్ నాయ కులు పులి కల్పన, బొర్ర సంపూర్ణ, లావణ్య చుంచు రాజేం దర్, దాసరి ఎగొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయు ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-ధూల్ పేట్

సీఐటీయు చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ కార్యదర్శి ఎస్. కిషన్, కోటయ్య, రాం కుమార్, కృష్ణ నాయక్ స్థానిక కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయు చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ కార్యదర్శి ఎస్. కిషన్, కోటయ్య, రాంకుమార్, కృష్ణ నాయక్‌లు మాట్లాడుతూ.. సీఐటీయు సంఘం 1970 మే30న ఏర్పడి ఇప్పటికి 54 సంవత్సరం పూర్తి చేసుకుందన్నారు. అనేక దఫాలుగా కార్మిక సమస్యలపై పోరాటచేసిన ఘనత సీఐటీయూకి ఉందన్నారు. భవిషత్తులో సీఐటీయూ స్ఫూర్తితో కార్మిక సమస్య లపై ఐక్య ఉద్యమం ఉవ్వెత్తున చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఘనంగా ముగిసిన బాలసాహిత్య సమ్మేళనం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

విద్యార్థుల్లో పుస్తక పఠనం, రచనాభిరుచిని పెంపొందించడం ద్వారానే సామాజిక వికాసానికి బాటలు వేయగలుగుతామని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకురాలు ఎం.రాధారెడ్డి అన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయంలో కీలకమైన బాధ్యత నిర్వహించాలని కోరారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళన సమాపనోత్సవంలో గురువారం ఆమె పాల్గొని ప్రసంగించారు. బాల్య దశలోనే ఉత్తమ గుణాలను, మాతృ భాషాభిమానాన్ని పాదుకొల్పడం ఆవశ్యకమని తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రత్యేక కృషితో బాలల సమగ్ర మూర్తిమత్వ వికాసానికి రూపొందించిన ఐదు గ్రంథాలను రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం తరపున అందిస్తామని రాధారెడ్డి హామీ ఇచ్చారు. పరిషత్తు బాలల కథా సంకలనాలకోసం ఆహ్వానించిన కథల్లో ఉత్తమమైన కథలకు రాధారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. 8 మంది పెద్దలు, 5 మంది విద్యార్థి రచయితలు రూ.1000, రూ.500ల చొప్పున నగదు బహుమతులు, శాలువా సత్కారం అందుకున్నారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ వచ్చే సంవత్సరం నుంచి బాల సాహిత్య రంగంలో ఉత్తమ గ్రంథానికి రూ.20,000ల నగదు పురస్కారం అందజేస్తామని ప్రకటించారు. ఇటీవల కాలంలో బాలసాహిత్య వికాసానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పద్మభూషణ్ డాక్టర్ కె.ఐ. వరప్రసాద్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, రచయితలు, రచయిత్రులు పాల్గొన్నారని శివారెడ్డి తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్స్ విభాగం సంయుక్త సంచాలకురాలు పాలడుగు సరోజినీ దేవి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బాలల వ్యక్తిత్వ వికాసం కోసం పరిషత్తు చేస్తున్న కృషిని ప్రశంసించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ రెండు రోజుల్లో పాఠశాలలో తెలుగు భాష, పత్రికలు- బాలసాహిత్యం,కథ చెప్పే కళ, బాల సాహిత్యం- ప్రమాణాలు, బాలసాహిత్యం- గ్రంథాలయాలు చర్చాగోష్ఠులు సదస్సులతోపాటు సంగీతం, నృత్యం ,నాటకం, చిత్రలేఖన శిల్పకళ, జానపద కళల పరిచయ కార్యక్రమం కూడా నిర్వహించామని,మంచి స్పందన లభించిందని వివరించారు.ప్రముఖ బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ నివేదిక సమర్పించారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి సోదరుడు మృతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గుండె పోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పహడీ షరీఫ్‌లో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నాసర్ అవల్గి సోదరుడు అశ్రఫ్ అవల్గి గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంట వరకు మామిడిపల్లి గ్రామంలోని అలీగూడ, జల్వా అపార్ట్‌మెంట్, మధ్యాహ్నం 11కే వీ పహడీ షరీఫ్ ఫిడర్‌లో 2:00 నుంచి 4:30 వరకు పహడీ షరీఫ్ ఉమర్ కాలనీ, రంగనాయకుల కాలనీ, దేవేంద్రనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పహడీషరీఫ్ ఏఈ, ఎల్.వి. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు ఆయా కాలనీల ప్రజలు, సహకరించాలని కోరారు.

పొగాకు పరిశ్రమ జోక్యం నుంచి పిల్లలను రక్షించడం

- ఈ ఏడాది పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్
- రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్ డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ'

నవతెలంగాన-సిటీబ్యూరో

సరదాగా ఒకసారి మొదలైన ధూమపానం వ్యసనంగా మారి ఎందరో బలి అవుతూనే ఉన్నారు. ధూమపానం మానేయాలని, దాని హానికరమైన ప్రభావాల గురించి తెలుసుకోవాలని ప్రజలను కోరడానికి ప్రపంచ పొగాకు వ్యతిరక దినోత్సవం పాటిస్తారని ఒనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్ డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ తెలిపారు. 'అకాల మరణానికి నివారించగల అతి పెద్ద కారణాలలో ధూమపానం ఒకటి. గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో సహా తీవ్రమైన మరియు తరచుగా ప్రాణాంతక పరిస్థితులకు ఇది ప్రధాన కారణాలలో ఒకటి. పొగాకు వాడకం లో భారతదేశం రెండో స్థానంలో ఉందని సర్వేలు చెబుతున్నాయి' అని అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన పలు విషయాలను పంచుకున్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 2024 థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుంచి పిల్లలను రక్షించడం." కొత్త తరం ధూమపానం, నికోటిన్ వినియోగదారులను ఉపయోగించాలనే లక్ష్యంతో పొగాకు పరిశ్రమల మోసపూరిత మైన వ్యూహాల నుంచి యువతను రక్షించాల్సిన తక్షణ అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది. సిగరెట్ ధూమపానాన్ని తగ్గించడంలో పురోగతి సాధించినప్పటికీ, పరిశ్రమ ఇ-సిగరెట్లు, నికోటిన్ పౌచ్‌ల వంటి కొత్త ఉత్పత్తులతో యువతను లక్ష్యంగా చేసుకునే మార్గాలను అన్వేషిస్తూనే ఉంది. ఈ హానికరమైన ప్రభావాల నుంచి పిల్లలు, యుక్త వయస్సు వారిని రక్షించే విధానాలను అమలు చేయాలని ప్రభుత్వాలను కోరడానికి ఒక వేదికను అందిస్తుంది.

పొగాకు వాడకం వల్ల కలిగే అనారోగ్య ప్రభావాలు:



1.క్యాన్సర్ : ఊపిరితిత్తులు, నోటి, గొంతు, లివర్, కడుపు, ప్రేగు, అండాశయ క్యాన్సర్లతో పాటు వివిధ రకాల క్యాన్సర్లకు పొగాకు వాడకం ప్రధాన కారణం. **2.గుండె జబ్బులు** : పొగాకు గుండె పోటులను, స్ట్రోకులు, కొరోనరీ ఆర్టరీ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. **3.శ్వాసకోశ వ్యాధులు** : ధూమపానం క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్‌కి కారణమవుతుంది. ఆస్తమాను తీవ్రతరం చేస్తుంది.

4.సంతానోత్పత్తి: ధూమపానం పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. **5.బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ** : పొగాకు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్లకు గురి చేస్తుంది.

6.మధుమేహం: ధూమపానం చేసేవారిలో టైప్ 2 మధుమేహం సాధారణ వ్యాధి.

7.అకాల వృద్ధాప్యం : పొగాకు వాడకం వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది. ముడతలు, చర్మం దెబ్బతింటుంది.

8.దంత సమస్యలు : ధూమపానం చిగుళ్ల వ్యాధి, దంతాల నష్టం, నోటి క్యాన్సర్‌లకు దారితీస్తుంది.

ధూమపానం మానినట్లయితే.. జీవితంపై నమ్మకం పెరుగుతుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. అందం వికసిస్తుంది. కుటుంబ, సంసార సంబంధాలు ఇంకా బలపడతాయి. మానసిక చురుకుదనం ఉంటుంది. సొమ్ము ఆదా అవుతుంది. ధూమపానం మానిన 20 నిమిషాల్లోపే రక్తపోటు, గుండె కొట్టుకోవడం లాంటివి సాధారణ స్థితిలోకి వస్తాయి.

1. 128 గంటల్లోపు రక్త ప్రసరణ సాధారణ స్థితికి వచ్చేస్తుంది. 2. 24 గంటల్లో నికోటిన్ శరీరం నుంచి వైదొలుగుతుంది. 3. 48 గంటల్లో వాసన, రుచి చూడటం మెరుగవుతుంది. 4. 78 గంటల్లో శ్వాసక్రియ బాగా అభివృద్ధి చెందుతుంది. 5. 9 నెలలలోపు దగ్గు 10శాతం తగ్గిపోతుంది. 6.12 నెలల లోపు గుండె జబ్బుల ప్రమాదం 50 శాతం తగ్గిపోతుంది. 7. 10 సంవత్సరాలలోపు ఊపిరితిత్తుల క్యాన్సర్ 50 శాతం తగ్గిపోతుంది.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

- 22 ద్విచక్ర వాహనాలు,1 ఆటో స్వాధీనం
- సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లతో పాటు మెదక్, సంగారెడ్డి జిల్లాలలో చోరీలు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ హనుమంతరావు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ద్విచక్ర వాహనాలు చోరీ చేయడంలో అతడు మహా ఘనాపాటి, మద్యం షాపుల ముందు ఉన్న ద్విచక్ర వాహనాలే టార్గెట్‌గా చోరీ చేయడంలో సిద్ధహస్తు డయ్యాడు. ఈ మేరకు బాలానగర్ జోన్ డీసీపీ టీ.శ్రీని వాసరావు ఆదేశాల మేరకు ఏసీపీ హనుమంతరావు, సీఐ క్రాంతి కుమార్, డిటెక్టివ్ సిఐ.అంజయ్యలతో కలిసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిందితుడు మెదక్ జిల్లా, శివంపేట మండలం, లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వరెం చంద్రారెడ్డి కుమారుడు వరెం ఆనంద్ రెడ్డి కుత్బుల్లాపూర్ సూరారం కాలనీలోని, శ్రీకృష్ణ నగర్ లో నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలం నుంచి జల్సాలకు అలవాటు పడిన ఆనంద్ రెడ్డి దొంగగా మారి వాహనాల చోరీలకు పాల్పడుతున్నాడు. వివిధ ప్రాంతాల లోని మద్యం దుకాణాల వద్ద పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్ర వాహనాలు ఆటోలను గత కొన్నెండ్లుగా చోరీ చేస్తున్నాడని తెలిపారు. నిందితుడు సైబరాబాద్ కమిషనరేట్ జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను, కూకట్‌పల్లి, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, ఆర్.సి.పురం, మేడ్చల్, పేట్ బషీరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ పిఎస్‌లో ఒకటి మెదక్ జిల్లా పరిధిలోని శంకరంపేట, తూప్రాన్, గజ్వేల్, ఐడిఏ బొల్లారం, పోలీస్ స్టేషన్‌లలోని చోరీ చేశాడు. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి పిఎస్ పరిధిలో ఒక్కొక్క వాహనం చోరి చేసినట్లు ఏసీపీ హనుమంతరావు తెలిపారు. నిందితుడు ఆనంద్ రెడ్డి సైబరాబాద్ రాచకొండ కమిషనరే ట్లతోపాటు మెదక్ సంగారెడ్డి జిల్లాల పరిధిలో 15 వరకు పలు ఆస్తీ వివాదాల నేరాలలో ప్రమేయం ఉంది. అవే కాకుండా ఫిర్యాదులలో అందిన వాటితోపాటు ఎటువంటి ధ్రువపత్రాలు, ఆధారాలు లేని మరో 11 ద్విచక్ర వాహనా లను నిందితుడి నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నా రు. జగద్గిరిగుట్ట పోలీసులు తమదైన శైలిలో విచారించగా మొత్తం 22 ద్విచక్ర వాహనాలతో పాటు 1 ఆటోను జగద్గిరిగుట్ట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితు డు ఆనంద్ రెడ్డిని పట్టుకోవడంలో జగద్గిరి గుట్ట క్రైమ్ సిబ్బంది వ్యవహరించిన పనితీరును ఏసీపీ ప్రశంసించడం తోపాటు వారికి నగదు పారితోషకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



532 మంది నుంచి రూ. 200కోట్లు వసూళ్లు

- బిచాణా ఎత్తేసిన ఫైనాన్స్ సంస్థ డైరెక్టర్‌తోపాటు ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అధిక వడ్డీల ఆశచూపి రూ.200కోట్ల సేకరించి బిచాణ ఎత్తేసిన ఫైనాన్స్ సంస్థ డైరెక్టర్‌తోపాటు అతని భార్య, కుమారున్ని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం సీసీఎస్ డీసీపీ శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. నిమ్మగడ్డ వాణిబాల టీఎస్‌కాబ్ (తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అఫెక్స్ బ్యాంక్) జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త మేక నేతాజీతో తిలక్‌రోడ్డులో కోపఅరేటివ్ బ్యాంకు కార్యాలయం సమీపంలో ప్రియాంక చిట్‌ఫండ్ పేరుతో ఫైనాన్స్ సంస్థను 1985లో ఏర్పాటు చేయించింది. 24 శాతం వడ్డీలు ఇస్తామని కోఅపరేటివ్ బ్యాంకులో పని చేస్తూ తన తోటి ఉద్యోగులు, బ్యాంకుకు వచ్చిన డిపాజిట్ దారులతోపాటు తెలిసిన వారిని, స్నేహితులను బంధు వులను నమ్మించారు. చాల మంది రిటైర్‌మెంట్ డబ్బుల ను ఇక్కడ డిపాజిట్ చేశారు. చిట్‌ఫండ్‌లో దాదాపు 532 మంది నుంచి రూ. 200 కోట్ల వరకు డిపాజిట్లు సేకరిం చారు. కోట్లలో డిపాజిట్లు సేకరించి, బిచాణ ఎత్తేశారని బాధితులు కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ సీసీఎస్ ముందు ఆందోళనకు దిగారు. నిందితులను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని డీసీపీని కోరారు. బాధితుల ఫిర్యాదుతో సీసీఎస్‌లో కేసునమోదు చేశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపడంతో సీసీఎస్ ఐదో టీమ్ ఏసీపీ కేఎం కిరణ్ నేతృత్వంలోని బృందం విచారణ చేపట్టింది. దర్యాప్తులో వాణిబాల తన తోటి ఉద్యోగులు, తెలిసిన 140 మంది నుంచి రూ. 26 కోట్ల వరకు డిపాజిట్ చేయించినట్టు గుర్తించారు. ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్‌లో డిపాజిట్లు సేకరించి నేతాజీ, తన కొడుకు శ్రీహర్షలు ప్రియాంక గ్రాఫిక్ సిస్టమ్స్ ప్రయివేటు లిమిటెడ్, శ్రీ ప్రియాంక గ్రాఫిక్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థలను ప్రారంభించి జీడిమెట్లలో స్టీల్ వ్యాపారంలోను పెట్టుబడులు పెట్టారని ఏసీపీ కేఎం కిరణ్ గుర్తించారు. ఈ క్రమంలో మోసం చేసిన వాణిబాల, ఆమె భర్త నేతాజీ, కొడుకు శ్రీహర్షలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది.

దేశ కార్మికుల హక్కుల ఐక్యతకు సీఐటీయు పోరాటం



జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశ కార్మికుల హక్కుల ఐక్యతకు సీఐటీయు పోరాటాలు చేస్తుందని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ అన్నారు. మే 30న సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ సీఐటీయు కార్యాలయం ముందు జెండా ఎగరవేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. భారత కార్మిక ఉద్యమ చరిత్రలో సీఐటీయు 1970 మే 30న ఏర్పడి పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో మే 30 నాటికి 54 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదన్నారు. జాతీయ కార్మిక ఉద్యమ నేతలు కామ్రేడ్ బీటీ రణ దేవ్ కామ్రేడ్ కృష్ణమూర్తి తొలి అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్నారన్నారు. ఐక్య పోరాట నినాదంతో సీఐటీయును దేశ కార్మిక సంఘాంగా స్థాపించి ముందుకు నడిపారన్నారు. ఈ దేశంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలు సవాల్‌గా మారుతున్న నేపథ్యంలో మా వారసత్వాన్ని మనమంతా ముందుకు తీసుకెళ్లాలనే బాధ్యత మన మీద ఉందన్నారు. ఆనాటి సవాళ్లను ఎదిరించి నేటికీ 22 దేశవ్యాప్త సమ్మెలో కోట్లాదిమంది కార్మిక వర్గాన్ని సమీకరిస్తూ కార్మిక పోరాటాలు, నిరంతరం వాళ్ళ హక్కుల సాధన కోసం పోరాడుతు సీఐటీయు కార్మికుల పక్షపాతిగా నిలిచిందన్నారు. కేంద్రంలో పాలిస్తున్నటువంటి బీజేపీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను కాలరాస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో తీసుకొస్తున్నటువంటి 29 కార్మిక చట్టాలను నాలుగు కోడుగా మార్చి కార్మిక వర్గాన్ని బీజేపీ చిన్న భిన్నం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకే నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులందరం అప్రమత్తంగా ఉండి యజమాన్యాలకు ఊడిగం చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని వారికి పర్మనెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల పైన వేధింపులు ఆపాలని తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ సౌత్ ప్రాంతంలో లక్షలాదిమంది అసంఘటిత రంగ కార్మికులు వలస కార్మికులు అనేక రాష్ట్రాల నుండి జిల్లాల నుండి హైదరాబాదుకు బతుకుతెరువు కోసం వచ్చిన వలస కార్మికులకు ఎలాంటి భద్రత లేదన్నారు. ఇలాంటి కార్మికులందరికీ ఒక నిర్దిష్టమైనటువంటి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, ప్రసాద్, యుగంధర్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, లాలమ్మ, కిష్టమా, నిర్మల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీ బ్రహ్మశ్రీ కిరణ్ కుమార్‌ని కలిసి జై గణేశా భక్త సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జైన్ కుమార్ చారి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-అంబర్‌పేట


'డబుల్' ఇండ్ల జాబితాపై చర్యలు తీసుకోండి

- బీజేపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా పరిధిలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని, గతంలో లబ్ధి పొంది మరల రెండోసారి లబ్ధి పొందిన వారి ఇండ్ల మంజూరు తక్షణమే రద్దుచేసి అర్హులైన వారికి ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారం బీజేపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహిం చి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లబ్ధిదారుల ఎంపిక జాబితా పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అలాగే గతంలో లబ్ధిదారుడు మరల రెండవసారి డబుల్ బెడ్ రూమ్ లబ్ధి పొందడంలో నిర్లక్ష్యం వహిం చిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా బయట పెట్టడమే కాకుండా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. మేడ్చల్ జిల్లా పరిధిలో గతంలో జేఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే ఆర్‌జికే పథకం కింద గతంలోనే ఇండ్లు పొందిన వారు, తల్లి, కూతుర్లకి, భార్యా భర్తల వంటి ఆధారాలతో దాదాపు 22 మంది మళ్లీ 2 బీహెచ్ కె ఇండ్లు పొందడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ చుట్టుపక్కల, జీహెచ్ఎంసీ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లకి లబ్ధిదారుల ఎంపిక పాదదర్శక ఉంటుందని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్,కేటీఆర్ ఈ తప్పులకు సమాధానం ఏం చెబుతారన్నారు. లబ్ధిదారుల ఎంపిక కంప్యూటర్ ద్వారా రాటిఫికేషన్ చేసి ఎంపిక చేసామని గొప్పలు చెప్పుకున్న వీరు, లబ్ధిదారుల గతంలోనే హౌసింగ్ బోర్డ్ స్కీమ్ కింద డబుల్ బెడ్ ఇండ్లు పొందారని వారు ఇండ్లు ఎలా పొందగలిగారని ప్రశ్నించారు. అదేవిధంగా ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రాలో పొందడానికి అవకాశం ఉంది. కానీ నాలుగు ఇండ్లకు రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం ఎలా సాధ్యమైంది? అని అంతేకాకుండా పెండ్లి కానీ అమ్మాయి కూడా డబుల్ బెడ్ రూమ్ ఏ విధంగా కేటాయించారన్నారు. ఈ కొద్దీ పార్టీ సమాచార సేకరణతో అర్థం అవుతున్నద న్నారు. అంతేకాకుండా నిజాంపేట్ బాచుపల్లి డబుల్ బెడ్ రూంల ఎంపికలో కులం కూడా తప్పుగా నమో దుగా ఉండడం, వారికే ఏ విధంగా ఎలా లబ్ధిదారులుగా ఎంపికయ్యారు తెలియదు అని అన్నారు. లబ్ధిదారుల జాబితాపై మరొకసారి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నిజమైన లబ్ధిదారులకే ఇండ్లు కేటాయిం చాలన్నారు. అదేవిధంగా జిల్లా పరిధిలో అన్ని డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అర్హులైన వారికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ ముఖేష్, ఉపాధ్యక్షుడు కుమార్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, కిషన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవరావు, సీనియర్ నాయకుడు ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఔట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలి

- యూనియన్ అధ్యక్షుడు నారాయణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను కేటగిరి మార్చి వేతనాలు పెంచాలని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నారాయణ కోరారు. ఈ మేరకు గురువారం జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఏంఏం కార్మికులకు మేయింటనెన్స్ సేవలు, మ్యాన్‌పవర్ సేవల నుంచి వేరు చేసి జీతాలివ్వాలని డైరెక్టర్ ప్రాజెక్టు శ్రీధర్ బాబు, సీజీఎం ఖాదర్ దృష్టికి సైతం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్‌వర్క్స్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు జీఓ 11 నుంచి జీఓ 60కి మార్చిన సందర్భంగా కేటగిరి 2లో చేర్చాల్సినప్పటికి మిగిలిపోయిన కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేటగిరిని సరి చేయాలని పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దాంతో కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, మీటర్ రీడర్స్ కేటగిరి 2కి మార్చాలని, సివరేజ్ కార్మికులకు రూ. 1000 మే డే కానుక ఇవ్వాలని కోరారు. ఇందుకు ఎండీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, నాయకులు కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

'ఇంజినీరింగ్ కాలేజీల అడ్డగోలు ఫీజుల దందాను కట్టడి చేయాలి'

- ఒక్కో సీటుకు రూ.12 నుంచి 25 లక్షల వరకు వసూళ్లు చేస్తూ ప్రయివేటు కన్సల్టెన్సీల ద్వారా సీట్లను రిజర్వ్ చేసుకుంటున్నారు
- 'బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఉన్నత విద్యా మండలి చైర్మెన్, అధ్యాపకులు లింబాద్రికి ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం వినతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల అడ్డగోలు ఫీజుల దందాను కట్టడి చేయాలని, ఇంజినీరింగ్ ఫలితాలు వచ్చి వారం రోజులు కాకముందే 'బీ' కేటగిరి సీట్లను అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ విద్య పూర్తిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా మోసగిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్, అధ్యాపకులు లింబాద్రికి రాష్ట్ర బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందని, ప్రయివేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని వివిధ బ్రాంచ్‌ల సీఎస్సీ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు అమ్ముకుంటున్నాయని వారు ఆరోపించారు. కన్వీనర్ కోటా కటాఫ్ కంటే అధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సీట్ల టెన్షన్ పట్టుకుందని, ఇదే అంశం ఇంజనీరింగ్ కాలేజీలకు కాసుల వర్షం కురిపిస్తోందన్నారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని, కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే పేరొందిన ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీల నిబంధనలను గాలికొదిలి సీట్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాయని ఆరోపించారు. దీంతో కన్వీనర్ కోటా వర్తించని విద్యార్థుల తల్లిదండ్రులకు కన్సల్టెన్సీల ఫోన్ల తాకిడి అధికమైందన్నారు. టాప్ టెన్ అంటూ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని గాలం వేస్తున్నాయన్నారు. సీటు రిజర్వేషన్ చేసుకొని మరో 20 రోజుల్లో మొదటి సంవత్సరం ఫీజు చెల్లిస్తే సీటు ఇస్తామని స్పష్టం చేస్తుండగా, ఇంకొన్ని కాలేజీలు మాత్రం మొత్తం ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తేనే సీటు, విడతల వారీగా చెల్లిస్తే ఆ డొనేషన్ పెరుగుతుందని తేల్చి చెప్తున్నారన్నారు. సీటు అంశం మాట్లాడేటప్పుడు మాత్రం యాజమాన్యాలు జాగ్రత్త పడుతున్నాయని, సదరు పేరెంట్స్ అడ్మిషన్ల కోసం కళాశాలలకు వస్తే మొబైల్ ఫోన్లను సెక్యూరిటీలో పెట్టి లోపలికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు. బేర సారాలు ముగియగానే తక్షణమే రూ.50 వేలు చెల్లించి రిజర్వేషన్ చేసుకునే విధంగా ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు ఈ విషయాలను తమకు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీలు మెకానికల్, సివిల్ విభాగాల్లో సీట్లు తగ్గించుకుని, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ కోర్సుల సీట్లు పెంచుకున్నాయని, ఆ సీట్లకు ఉన్న డిమాండ్ ను సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, బోధనా రుసుములతో సంబంధం లేకుండా అన్ని సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జేఎన్టీయూ పరిధిలోనే 149 కాలేజీలు ఉండగా ప్రైవేట్ కాలేజీల్లో 70 శాతం సీట్లు కన్వీనర్ కోటా ('ఏ' కేటగిరీ) ద్వారా మిగిలిన 30 శాతం సీట్లు మేనేజ్మెంట్ కోటా ('బి' కేటగిరీ)లో భర్తీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.కన్వీనర్ కోటా పూర్తి అయిన తర్వాత మేనేజ్మెంట్ కోటాను భర్తీ చేయాలని, కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే మేనేజ్మెంట్ కోటా సీట్లు అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయని విమర్శించారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, ఎం.శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, మాజీద్, అనీల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మేయర్‌కు అభినందనల వెల్లువ



నవతెలంగాణ-బడంగ్ పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పెండ్లి రోజు సందర్భంగా మహేశ్వరం నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు ఆమెను బాలాపూర్ లోని వారి నివాసంలో కలసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.రాజకీయ జీవితంలో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి సమాజంలో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

పార్క్ చేసిన కార్లపై కూలిన గోడ



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలి హయత్ హోటల్ సమీపంలో తృటిలో పెనుప్రమాదం ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ హోటల్ పార్కింగ్ స్థలం అంటూ కార్లను హోటల్ సిబ్బంది పార్కింగ్ చేశారు. అయితే హయత్ హోటల్ నిర్వాహకులు నిర్మాణం పనులు చేపడుతుండగా గోడ కూలి పార్కింగ్ చేసిన కార్లపై పడింది. దాంతో రెండు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాద సమయంలో కార్లలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టయింది. కార్ల యజమానులు తమ వాహనాలను బాగు చేయించాలంటూ హయత్ హోటల్ ముందు ధర్నా చేపట్టారు.

నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

నవతెలంగాణ-బంజారా హిల్స్

వరల్డ్ నో టొబాకో డే ను పురస్కరించుకొని మే 31న శుక్రవారం (నేడు) పొగాకు తాగే వారికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించనున్నట్టు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.వరల్డ్ నో టొబా కో డే అనగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రధానంగా పొగాకు వినియోగం ద్వారా ఏర్పడే దుష్ఫలితాలు, వాటిని ఎలా నివారించాలనే అంశంపై ప్రజలలో అవగాహన కలిపించడానికి ఈ డేను నిర్వహిస్తారన్నారు. అంతే గాకుండా టొబాకో వినియోగం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలలో ప్రధానమైన క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించే కార్యక్ర మాలను విజయవంతంగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పొగాకు వాడే వారి కోసం ప్రత్యేకంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ఏర్పాటు చేసిం దని ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది. నిపుణులైన వైద్యులు ఉచితంగా ప్రాథమిక పరీక్షలు నిర్వహించి తగు రీతిన క్యాన్సర్ లక్షణాలను నిర్ధారించే ప్రయత్నం చేస్తారన్నారు. అనుమానం ఉన్న వారికి 20 శాతం డిస్కౌంట్‌తో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ సదుపాయాన్ని పొగాకు వినియోగించే వారు వినియోగించుకోవాలని మరిన్ని వివరాల కోసం 040-23551235,2335,2354,2216 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

ఓయూలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఓయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నిర్వహిస్తున్నట్టు ఓయూ జేఏసీ కన్వీనర్ తలమల్ల శ్వేత ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి జేఏసీ నాయకులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, పీజీ పీహెచ్డీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

చరిత్ర తెలుసుకుని మోడీ మాట్లాడాలి

- కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ప్రధాని మోడీ ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ గురించిన చరిత్ర తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో హితవు పలికారు.1982 సంవత్సరం గాంధీపై సినిమా విడుదలయ్యే కంటే ముందు ఆయన గురించి ప్రపంచానికి తెలియదని మోడీ చెప్పడాన్ని తీవ్రం గా ఖండించారు. గాంధీని హత్య చేసిన వ్యక్తి సైద్ధాంతిక వారసుల నోటి నుంచి ఇంతకంటే ఎక్కువ ఏం ఊహిస్తామని అన్నారు. స్వార్థ రాజకీయాలతో ఎన్నికల్లో లబ్ది పొంది, తిరిగి అధికారం చేజిక్కించుకునేందుకు మోడీ, షా ద్వయం కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఈ ఓట్ల రాజకీయాలను గమనిస్తు న్నారని, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. నిత్యావసర ధరల పెంపు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సాధారణ ప్రజానీకానికి బతుకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో యూపీఏ అధికా రంలో ఉన్నప్పుడు, ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ చమురు ధర అంతే ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపయ్యాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో అంతర్జాతీయంగా రూపాయి విలువ కూడా దిగజారిందని నిప్పులు చెరిగారు. మోడీ ఏ దేశంలో పర్యటించినా, కొన్ని రోజుల్లోనే ఆ దేశంలో అదానీకి వాణిజ్యపరంగా మేలు జరుగుతోందని, ఇది దేశాన్ని తాకట్టు పెట్టి అదానీకి మేలు చేసే చర్యగా అభివర్ణించారు.



ఓయూలో శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

ప్రజా పాలనకు పునాదులు వేసిన మ్యానిఫెస్టో రూపకర్త, రాష్ట్ర ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు గురువారం ఓయూలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పులి గంటి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓ యూ జేఏసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు కోట శ్రీనివాస్, బీఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ యువ నాయకులు వేణుగోపాల్, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ చంద్రశేఖర్, బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు అంబేద్కర్‌తో పాటు యూనివర్సిటీ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సరళీకృత ఆర్థిక విధానాలు- సవాళ్లు- కార్మికవర్గ కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు హాజరైన సీఐటీయూ నాయకులు, కార్మికులు.

కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర

- లెబర్ కోడ్‌లతో కార్మికులకు ప్రమాదం
- దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ప్రతిజ్ఞ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్
- సీఐటీయూ ఆవిర్భావం సందర్భంగా నగర కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మోడీ సర్కారు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులను బానిసలుగా మార్చి.. దోచుకో వడానికి అవకాశం కల్పిస్తాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయాలి ఆయన పిలుపు నిచ్చారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సరళీకృత ఆర్థిక విధానాలు- సవాళ్లు- కార్మికవర్గ కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అంతకుముందు నగర కార్యాలయంలో సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి జెండాను ఎగురవేశారు.

అనంతరం జరిగిన సెమినార్‌లో ముఖ్య వక్తగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ఆర్థిక విధానాలలో భాగంగానే కార్మిక చట్టాలన్నింటిని తొలగించి.. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చిందని, ఆ చట్టాలను తొలగించి లేబర్ కోడ్‌లుగా మార్చడం అంటేనే కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా మార్చి.. యాజమాన్యాలను దోచుకోవాలని చెప్పడమేనన్నారు. పదేండ్ల కాలంలో మోడీ సర్కారు అవలంభించిన విధానాల వల్ల దేశంలో సంపద మొత్తం ఒక శాతంగా ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు పనిచేస్తుండగా.. వారి నిజవేతనాలు పడిపోయాయన్నారు. ధరలు పెరిగా యని, ఉద్యోగాలు ఊడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాల ఫలితమేనన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేట్ శక్తుల చేతుల్లోకి పెట్టే విధంగా మోడీ సర్కారు ఈ పదేండ్ల కాలంలో ప్రయత్నం చేసిందన్నారు. దీనివల్ల రైల్వే రంగం మొత్తం ప్రయివేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లడంతో పాటు రహదారులు, భారీ పరిశ్రమలు, విమానాలు, పోర్టులు ఇవన్నీ పెట్టుబడిదారుల చేతు ల్లో పెట్టిన ఘనత మోడీదన్నారు. పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికవర్గం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, నగర అధ్యక్షులు జె. కుమారస్వామి, శ్రామిక మహిళ నగర కన్వీనర్ బి.కిరణ్మయి, నగర కోశాధికారి కె.అజయ్ బాబు, నగర ఉపాధ్యక్షులు జి. రాములు, నగర సహాయ కార్యదర్శి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.





మురుగునీటి మంచినీటి సమస్యలు ఇంకెన్నాళ్లు..

- కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి

నవతెలంగాణ-బంజారా హిల్స్

మురుగునీటి మంచినీటి సమస్యలపై వాటర్ బోర్డు అధికారులు స్పందించి త్వరితగతన పరిష్కారానికి చొరవ చూపాలని వాటర్ బోర్డు మేనేజర్ రాంబా బును వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి గురువారం కలిసి కోరారు.డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10, బసవతారకం ఇండో అమెరికన్ ఆస్పత్రి నుంచి సిటీ సెంటర్ వరకు, రోడ్ నెంబర్ 1 చిలకమ్మా వెంగళరావు పార్క్ నుంచి నాగార్జున సర్కిల్ ప్రతాప్ నగర్ టీవీ9 రోడ్డు, ఎల్వీ ప్రసాద్ మార్గం నుంచి కేబీఆర్ పార్కు ప్రధా న రహదారి భాగ్యనగర్ స్టూడియో వరకు ప్రధాన సమస్యగా ఉన్నాయని తెలిపారు. త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టి మురుగు, మంచినీటి సమ స్యలకు పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పరస్పర సహకారంతోనే ఈ పనులు పూర్తిచేయాలని, పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన టెండర్ ప్రక్రియ పనులు, ప్రస్తుత పనులు పూర్తిచేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

రిటైర్డ్ కార్మికులకు ఉచిత వైద్యం అందించాలి

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం. వెంకటేష్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రిటైర్ అయిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని పంజాగుట్ట నిమ్స్ కాంట్రాక్ట్ ఎంపా యిస్ అసోసియేషన్ (సీఐటీయూ) యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ కోరారు. గురువారం పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పంజాగుట్ట నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎం.వెంకటేష్ మాట్లాడుతూ... పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరా డేందుకు కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయాలన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం అవలంభించిన విధానాల వల్ల దేశంలో సంపద మొత్తం ఒక శాతంగా ఉన్న పెట్టుబడి దారుల చేతుల్లోకి వెళ్లిందన్నారు.దేశంలో 50 కోట్ల మంది కార్మికులు పనిచేస్తుండగా కార్మికుల నిజవేతనాలు పడిపో యాయని, ధరలు పెరిగాయని, ఉద్యోగాలు ఊడిపోయాయి అన్నారు. ఇదంతా మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాల ఫలితమే అన్నారు. మోడీ ప్రభుత్వం సరళీకత ఆర్థిక విధానాలలో భాగంగానే కార్మిక చట్టాలన్నింటిని తొలగించి వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని చెప్పా రు. చట్టాలను తొలగించి లేబర్ కోడ్‌లుగా మార్చడం అంటే నే కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా మార్చి, యాజమాన్యాలను దోచుకోమని చెప్పడమే అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఈఎల్, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇ.నర్సింహులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావం చారిత్రక అవసర ఘట్టం



- సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె. స్వామి, అశోక్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ రెండు బొమ్మల వద్ద సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు గురువారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్క రించిన అనంతరం సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె. స్వామి, అశోక్ మాట్లాడుతూ కార్మికులకు పట్టణ ఉపాధి హామీ కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ. 26,000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. భారత కార్మికోద్యమ చరిత్రలో సీఐటీయూ ఆవిర్భావం ఒక చారిత్రక అవసర ఘట్టం అన్నారు. 54 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన నిలబడి నేటికీ దేశవ్యాప్తంగా 22 సమ్మెలు చేసి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించడంలో ముందుండి పోరా టం చేసింది సీఐటీయూ అన్నారు. సరళీకరణ ఆర్థిక విధానా లను వ్యతిరేకిస్తూ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా, రైతులకు మద్దతుగా కార్మిక లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ దినదినం అభివృద్ధి చెందుతోందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సం ఘాలను ఐక్యం చేసింది సీఐటీయూ అన్నారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఇల్లు లేని కార్మికులందరికీ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రహమత్ నగర్ డివిజన్ కార్య దర్శి దేవదాసు, నాయకులు భాగ్యరాజు, ఏఆర్ నరసింహ, బాలయ్య, రాజు, కురుమూర్తి ,కాశప్ప పాల్గొన్నారు.

జూన్ 7న జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ప్రదర్శన



- హెచ్‌జేఎఫ్ అసోసియేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ నగరంలోనీ హైటెక్స్‌లో జూన్ 7 నుంచి 9 వరకు 16వ ఎడిషన్ హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ అండ్ జెమ్ ఫెయిర్ (హెచ్‌జెఎఫ్)నిర్వహించనున్నట్టు ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్,హైటెక్స్ సిటీ జువెలరీ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేంద్ర తయాలు తెలిపారు. అమీర్‌పేటలోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు.

హైటెక్స్‌లో నిర్వహిస్తున్న మూడురోజుల ప్రదర్శనలో 350 మంది ఎగ్జిబీటర్లు 700 బ్రాండ్లకు చెందిన 2 లక్షలకు పైగా డిజైన్లు, కలెక్షన్లను ప్రదర్శించనున్నారని తెలిపారు. 8 వేల మంది సందర్శకులు వస్తారని అంచనా ఉందన్నారు. ఈ ప్రదర్శన కోసం భారతీయ రత్నాలు,ఆభరణాల మార్కెట్ విలువ 2023లో 43.71 బిలియన్లుగా అంచనా వేశారని, ఈ పరిశ్రమ ప్రతీ ఏడాది 17.35 శాతం పెరిగి 2030 నాటికి 133.96 బిలియన్లకు చేరవచ్చని తెలిపారు. ఈ ప్రదర్శనకు హైటెక్ సిటీ జ్యువెలరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (హెచ్‌జేఎంఏ) తెలంగాణ బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ఫెడరేషన్ (టీబీజేఏ) మద్దతును అందిస్తున్నాయని వైస్ ప్రెసిడెంట్ ముకేష్ అగర్వాల్, తెలంగాణ బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ జగదీష్ ప్రసాద్ వర్మ, ట్విన్ సిటీస్ జ్యువెలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కైలాష్ చరణ్ జీ, తెలంగాణ పాన్ బ్రోకర్స్ జ్యువెలర్స్ అసోసియేషన్ పరస్మల్ రంక,పిఒటి మార్కెట్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ షెర్మల్ జైన్లు భాగస్వాములవుతూ తెలియజేశారు.

ఓయులో ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలి



- ఓయూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ

ఓయులో ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలని ఓయూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టీ.మహేందర్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఉస్మానియా యూనివర్శిటీ లోని ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఐటీయూ ఆవిర్భావ దినత్సవం సందర్భంగా గురువారం సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ దాదాపు 54 సంవత్సరాలుగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం నికరంగా నిలబడి అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో దాదాపు 382 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎలాంటి హక్కులు లేకుండా కట్టు బానిసలుగా పని చేస్తున్నారన్నారు, వారికి ఎలాంటి హక్కులు లేకపోతే సీఐటీయూ పోరాడి ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కోసం పోరాడి సాధిం చిందన్నారు. 3 ఏండ్ల నుంచి వేతనాలు పెంచటం లేదని పోరాడితే కొంత మందికే పెంచి కొంత మందికి పెంచ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో యూనివర్సిటీ నుండి వేతనాలు కార్మికులకు వచ్చేది కానీ కొన్ని సంవత్సరాలకు ఔట్ సోర్సింగ్ కు ఇచ్చి కార్మికులకు అన్యాయం చేశారన్నారు.ఇప్పటికైనా ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా ,కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు. డీజిల్,పెట్రోల్ ,వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచే విధంగా తన విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు.నిత్యావసర సరుకల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా కనీస వేతనం 26,000 నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రజల సమస్యలను రోజురోజుకు తీవ్రతరం చేస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతోందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలని వ్యతిరేకించి బీజేపీని మళ్ళీ అధికారంలోకి రాకుండా చేయకపోతే పేద ప్రజలకు మరింత పేదలుగా కార్మిక వర్గం బానిసత్వంలో వెళ్లేటు వంటి ప్రమాదం ఉందన్నారు. వీటన్నిటిని ప్రతిఘటించేందు కు దేశంలో అతిపెద్ద సంఘమైన సీఐటీయూ సభ్యులు గా చేరి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు ఔట్ సోర్సిం గ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, ఉపాధ్యక్షులు అనసూయ, శ్రీను, నాగరాజు, మహేందర్, మోహన్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం



- టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహకులు కోట శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఓయూ

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబం జైలుకెళ్ళడం ఖాయమని తెలంగాణ ఉద్యమ నాయకులు, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహకులూ కోట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి, ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న తెలం గాణ అస్తిత్వ పోరాటానికి చిహ్నం టీజీ అని దాన్ని తీసేసి టీఎస్‌గా కేసీఆర్ పెట్టాడన్నారు. తెలంగాణలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక పోరాట చరిత్ర ఉందని, దానిని తుడ పేసి ఎటువంటి శాస్త్రియ పరమైన చర్చ లేకుండా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లాల చరిత్రను, అస్తిత్వాన్ని కేసీఆర్ ధ్వంసం చేశాడని ఆరోపించారు. అలాగే కేసీఆర్ ఎంచుకున్న రాజముద్రలో గాని తెలంగాణ తల్లి విగ్రహం లో కానీ ప్రజల ఉద్యమ ఆనవాళ్లు లేవని, మట్టి తల్లుల ఆనవాళ్లు ప్రతిబింభించలేదన్నారు. రాచరికపు పోకడలు ఉన్న రాజ ముద్ర మనకెందుకు అన్నారు. రాచకొండ చివరి రాజుగా ఉన్న వెలమ రాజు సర్వజ్ఞ సింగభూ పాలుడు అని.. కేసీఆర్ కూడా తనకు తాను అభినవ సింగభూపాలుడుగా అభివర్ణించుకున్నాడన్నారు. అందుకే రాచకొండ కమిషనరేట్‌గా పేరు పెట్టాడన్నారు. ఆ అహం కారం నుంచే ఒక దళితుడు రాసిన పాటను పదేండ్లు రాష్ట్ర గీతంగా లేకుండా ప్రజల్ని మభ్యపెట్టాడన్నారు. గతంలో జయ జయహే గీతాన్ని రమణ అనే రాయలసీమ అతనితో కేసీఆర్ పాడించాడని, మరి దాన్ని ఎం అంటా రని ప్రశ్నించారు. బీఆర్ఎస్ భవన్ కట్టే పని శ్రీకాకుళం మేస్త్రీలకిచ్చాకరని, సచివాలయం కాంట్రాక్ట్ మధ్యప్రదేశ్ కాంట్రాక్టర్‌కు, యాదగిరిగుట్ట పునరుద్ధరణ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయికి, కాళేశ్వరం కాంట్రాక్ట్ మేఘా కృష్ణారెడ్డికి ఇచ్చారని తెలిపారు. అలాగే తెలంగాణ బ్రాండ్ అంబాసి డర్ గా సమంతను పెట్టారని, ఆంధ్ర ప్రాంతానికి చెందిన చిన్నజీయర్‌కు సాష్టాంగ నమస్కారం కేసీఆర్ చేశాడని.. మరి అప్పుడు తెలంగాణ అస్తిత్వం గుర్తు రాలేదా అని అంటూ ఎద్దేవా చేశారు.పదేండ్ల పెత్తందారి అహంకార పాలనపై తిరుగుబాటే నేటి ప్రజాపాలన అన్నారు. ప్రజల ఉద్యమ ఆకాంక్షల్ని ప్రతిబింభించే విధంగా రాష్ట్ర గీతం ఉంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రజల త్యాగాల నిలువ ఆనవాళ్లకు చిరునామాగా రాజ ముద్ర ఉంటుందన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసును పక్కదారి పట్టించి కేసీఆర్, కేటీఆర్,హరీశ్‌రావు,సంతోష్‌రావులను కాపాడేందుకు కొందరు యూట్యూబ్‌లో ఇక ఈ రాద్ధాంతం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను, దాని వెనుక ఉన్న నాయకులందరినీ అరెస్ట్ చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల సతీష్, వెంకట్ నాయక్, పవన్ ,జశ్వంత్, కొరివి బాలకృష్ణ, నాంపల్లి వెంకటరమణ,రాము, కొంపల్లి వినయ్, రామకృష్ణ పాల్గొన్నారు.

రేపటిపై ఉత్సాహాన్ని నింపుతూ..







పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలంటే తల్లిదండ్రులకు ఎంతో ఓర్పు ఉండాలి. ఇక ప్రత్యేక పిల్లలను చూసుకోవాలంటే అంతకు మించిన ఓర్పు, సహనం చాలా అవసరం. అలాంటి పిల్లల కోసమే ప్రత్యేకంగా ఓ స్కూల్ ప్రారంభించారు పి. శ్యామలా దేవి. ప్రత్యేక బిడ్డకు తల్లి అయిన ఆమె వారి కోసం ప్రత్యేక పాఠశాలల అవసరాన్ని గుర్తించారు. వారు ఒకరిపై ఆధారపడకుండా ఉండేలా అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. వారిలో రేపటి రోజుపై ఉత్సాహాన్ని నింపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్న ఆమె పరిచయం మానవి పాఠకులకు ప్రత్యేకం...

నేను పుట్టింది చిత్తూరు జిల్లాలోని కార్వేక్‌నగర్‌లో. అమ్మ నాగమణి, గృహిణి. నాన్న శ్రీరామారావు. వాళ్ళకు మేము ఆరుగురం పిల్లలం. నేను రెండో కూతుర్ని. నాన్న అగ్రికల్చర్ ఆఫీసర్‌గా చేసేవారు. బదిలీపై అనేక గ్రామాలకు వెళ తుండేవాళ్ళం. నా చదువు చాలా ప్రాంతాల్లో కొనసాగింది. ఆదోని దగ్గర ప్రాథమిక విద్య పూర్తి చేశా. హైస్కూల్ మర్కాపురంలో చదువుకున్నాను. నాన్న ఆదర్శ భావాలున్న వ్యక్తి. అధికారిగా ఉన్నా సైకిల్‌పైనే ఆఫీసుకు వెళ్ళేవారు. అటెండర్లతో సొంత పనులు చేయించేవారు కాదు. చాలా సాదాసీదాగా ఉండేవారు. నాన్నకు రాసే అలవాటు కూడా ఉంది. అప్పటి ఇంగ్లీష్ డైలీలో నాన్న ఆర్టికల్స్ వచ్చేవి.

నా కాళ్ళపై నిలబడాలని

నా తోబుట్టువులు నాకు అన్ని విధాలా చాలా సహకరించారు. ఇప్పటికీ సహకరిస్తునే ఉన్నారు. అయితే సహకారం తీసుకోవడం వేరు ఒకరిపై ఆధారపడడం వేరు. నాకు ఆధారపడం ఇష్టం లేదు. ఏది ఏమైనా నా కాళ్ళపై నేను నిలబడాలి. అందుకే ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువు ఆపకూడదని నిర్ణయించుకున్నాను. ఇంటర్ చదవకుండా దూర విద్య ద్వారా డిగ్రీ చేశాను. తర్వాత పీజీ, బిఎడ్, లా కూడా చేశాను. నేనూ, మా బాబు పక్క పక్క కాలేజీల్లో చదువుకున్నాం. టైప్, షార్ట్‌హాండ్, సంగీతం, డ్యాన్స్ ఇలా నాకు ఇష్టమైనవన్నీ నేర్చుకుంటూ ఉండేదాన్ని. చదువుకుంటూనే పిల్లలకు పాఠాలు చెప్పడం మొదలుపెట్టాను. హిందీ పండిట్ చేసిన తర్వాత వేరే రాష్ట్రాల్లో ఉద్యోగాలు వచ్చినా పిల్లల కోసం వెళ్ళలేకపోయాను. చివరకు పశ్చిమ గోదావరిలో సొంతంగా ఓ స్కూల్ ప్రారంభించి 12 ఏండ్లు నడిపాను. లా చేసిన తర్వాత విజయవాడలో నవజీవన్ అనే సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్‌గా కావాలంటే అందులో చేరాను. అంతకు ముందు వాళ్ళతో కలిసి పని చేసిన అభిమానంతో స్కూల్ వదిలేసి విజయవాడ వచ్చేశాను. దీని ఆధ్వర్యంలో పిల్లల హక్కులు, న్యాయం కోసం చాలా పని చేశాను. ఏడెనిమిదేండ్లు అందులో ఉన్నాను.

లైట్ స్థాపించి...

అప్పటికే మా పెద్ద బాబు ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వచ్చేశాడు. మా చెల్లి వాళ్ళతో కలిసి చిన్న బాబు కూడా హైదరాబాద్‌లోనే ఉంటున్నాడు. దాంతో నన్ను కూడా ఇక్కడకు రప్పించాలని, నా ఇష్టాయిష్టాలు తనకు తెలుసు కాబట్టి 2007లో మా చిన్నబాబు లైట్ అనే సంస్థ స్థాపించాడు. సమాజంలో సమానత్వం వస్తే ఎలాంటి సమస్యలు ఉండవు, అది రావాలంటే మనుషుల ఆలోచనా విధానం మారాలి. దానికి మెడిటేషన్ ఓ మంచి మార్గం అని అతని ఉద్దేశం. అందుకే లైట్ స్థాపించాడు. దీన్ని ప్రారంభించిన మూడేండ్లకు నేను వచ్చాను. విజయవాడలో ఏమేం చేశానో అవన్నీ ఇక్కడ మొదలుపెట్టాను. ముందు మహిళల సాధికారత గురించి ఆలోచించాను. తర్వాత సంగీతం, డ్యాన్స్, మెడిటేషన్, పిల్లల కోసం ఇలా మెల్లమెల్లగా కార్యక్రమాలు ప్రారంభించాం. లీగల్ సర్వీసెస్ కూడా ఉంది.

ఇక భరించలేక...

పదోతరగతి పూర్తి చేసిన ఏడాదికి పెద్ద బాబు పుట్టాడు. అలా నాకు 20 ఏండ్లు వచ్చే సరికి ముగ్గురు కొడుకులు. ఆ తర్వాత చదువు కొనసాగించాను. అయితే రెండో బాబు కాస్త అనారోగ్యంతో పుట్టాడు. మానసిక స్థితి సరిగ్గా ఉండదు. ప్రతి మూడు నెలలకు హైదరాబాద్ తీసుకొచ్చి ట్రీట్‌మెంట్ చేయించాలి, జాగ్రత్తగా చూసుకోవాలి. దాంతో మూడో బాబు పుట్టిన వెంటనే మా చెల్లికి ఇచ్చేశాను. మా అత్తగారింట్లో చదువుకుంటే ఆడవాళ్ళు మాట వినరు అనే భావన బాగా ఉండేది. దాంతో నా చదువుకు ఆటంకం చెప్పారు. అయినా నేను వినకుండా చదువుకున్నా. దాంతో విడాకుల వరకు వెళ్లాల్సి వచ్చింది. అనేక సమస్యలు ఎదుర్కొన్ని ఇక భరించలేక ఆ బంధం నుండి బయటకు వచ్చాను. అప్పటికే పిల్లలు పెద్దవాళ్ళయ్యారు.

బాబు అడగబట్టే...

నా పని రీత్యా మా రెండో బాబును ఏడెనిమిది స్కూళ్ళకు మార్చాల్సి వచ్చింది. అప్పుడు తనతో నా ఉద్యోగం అయిపోయిన తర్వాత మనమే ఓ స్పెషల్ స్కూల్ పెడదాం అనేదాన్ని. తనకు అర్థమైనా కాకపోయిన మిగిలిన ఇద్దరు పిల్లలతో ఎలా మాట్లాడతానో తనతో కూడా అలాగే అన్నీ షేర్ చేసుకునేదాన్ని. నేను స్పెషల్ స్కూల్ పెడదామన్న విషయం గుర్తుపెట్టుకొని హైదరాబాద్ వచ్చిన తర్వాత 'స్కూల్ ఎప్పుడు పెడదాం' అని అడుగుతుండేవాడు. ఒక వేళ తను అడగక పోతే ఈ రోజు ఈ స్కూల్ ఉండేది కాదేమో. స్కూల్ ప్రారంభిం చడానికి ఏడాది తిరిగాను. కానీ పర్మిషన్ రాలేదు. ఏం చేయాలని ఆలోచిస్తుంటే మెడిటేషన్ కోసం మా దగ్గరకు మహిళలు వచ్చేవారు. అలాగే కౌన్సెలింగ్ కూడా ఉండేది. వాళ్ళలో ఐదారుగురు ప్రత్యేక పిల్లల తల్లులు కనిపించారు. ముందు ఆ తల్లుల కోసం 2013లో ఫ్లవర్ డెకరేషన్, బిస్కెట్, చాక్లెట్ మేకింగ్ వంటి ఒకేషనల్ కోర్సులు ప్రారంభించాను. 2016 వరకు ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌గా నడిచింది. తర్వాత ప్రభుత్వ పర్మిషన్ తీసుకొని స్పెషల్ స్కూల్ ప్రారంభించాం. ప్రస్తుతం 32 మంది పిల్లలు మా దగ్గర ఉన్నారు. అందరినీ ఉచితంగా చేర్పించుకుంటాము. అయితే బాలాపూర్ నుండి రోహింగ్యాల పిల్లలు 8 మంది వస్తారు. వాళ్ళకు మాత్రం ఓ ఎన్‌జీఓ వాళ్ళు స్పాన్సర్ చేస్తారు.

కష్టాలు రాబట్టే...

అప్పట్లో ఆడపిల్లలకు త్వరగా పెండ్లి చేయాలనే ఆలోచన బాగా ఉండేది. నాన్నకు ఇష్టం లేకపోయినా బంధువుల ఒత్తిడి తట్టుకోలేక నాకూ, అక్కకు ఒకే సారి పెండ్లి చేశారు. అప్పుడు నాకు 12 ఏండ్లు. చాలా చిన్నదాన్ని కావడంతో పదో తరగతి పూర్తయ్యేంత వరకు మా పుట్టింట్లోనే ఉన్నాను. అత్తింటికి వచ్చిన తర్వాత బాల్య వివాహం చేసుకుంటే ఓ అమ్మాయి ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో అన్ని సమస్యలూ ఎదుర్కొన్నాను. ఒక్కోసారి ఆలోచిస్తే అప్పుడు సమస్యలు రాబట్టే పట్టుదలతో కసిగా చదువుకొని ఈ స్థాయికి వచ్చాను అనిపిస్తుంది. సొంత ఆలోచనలు చేయగలిగాను. ఒక ఫెల్యూర్ నుండి ఓ సక్సెస్ వచ్చింది అనుకుంటాను.



ఉద్యోగులుగా తీర్చి దిద్దాలి

మా దగ్గరకు వచ్చిన తర్వాత 12 మంది పిల్లలు ఇండిపెండెంట్‌గా తయారయ్యారు. వాళ్ళ పనులు వాళ్ళు చేసుకోవడమే కాకుండా ఎర్నింగ్ అనేది వాళ్ళకు నేర్పించి వాళ్ల చేసిన పనికి స్టైఫండ్ కూడా ఇస్తున్నాం. వీరిని ఉద్యోగులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. వీరికి డ్యాన్స్, మ్యూజిక్ కూడా నేర్పిస్తాం. అలాగే సైకాలజిస్ట్, స్పీచ్, ఫిజియో థెరపిస్టులు కూడా వస్తారు. తల్లిదండ్రులు తమకు తెలియకుండానే ఇలాంటి పిల్లల పట్ల వివక్ష చూపిస్తుంటారు. అందుకే నెలకు ఒకసారి తల్లిదండ్రులకు కూడా ట్రైనింగ్ ఇస్తాం. ఈ స్కూల్ ప్రారంభించక ముందు నా పనంతా ఉద్యమాలతో కూడుకొని ఉండేది. దానికి ఇది పూర్తి భిన్నం. గతంలో ఎన్ని చేసిన ఈ స్కూల్ నాకు చాలా తృప్తినిస్తుంది. ఇక్కడకు వచ్చే ప్రతి ప్రత్యేక విద్యార్థి మాకు ఓ గ్రంథం. వాళ్ళ నుండి ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉంటాం.

లిటిల్ బుద్ధ చిల్డ్రన్స్ క్లబ్

మేము బస్తీలో పేద పిల్లల కోసం ట్యూషన్ సెంటర్లు కూడా నడిపిస్తున్నాం. వీరందరితో 'లిటిల్ బుద్ధ చిల్డ్రన్స్ క్లబ్' అని ఒకటి ఏర్పాటు చేశాం. అందులో నార్మల్ పిల్లలు, స్పెషల్ పిల్లలు ఇద్దరూ సభ్యులుగా ఉంటారు. ప్రతి ఆదివారం వాళ్లూ వీళ్లూ అందరూ కలుసుకుంటారు. కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహిస్తాం. అన్నీ వాళ్ళే ప్లాన్ చేసుకుంటారు. వీళ్ళకు ఆ పిల్లలు, ఆ పిల్లలకు వీళ్ళు అలవాటవుతారు. భోజనం కూడా మేమే ఏర్పాటు చేస్తాం.

సెల్ఫ్ అడ్వకసీ...

వీళ్లలో చాలా నైపుణ్యం ఉంటుంది. దాన్ని గుర్తించలేకపోతున్నాం. అంటే లోపం మనలోనే ఉంది. వాళ్ళు ఉన్నంత వరకు హ్యాపీగా ఉండడం చాలా అవసరం. అందుకే ఇలాంటి స్పెషల్ స్కూల్స్ అన్నీ కలిసి దేశ వ్యాప్తంగా ఒక అసోసియేషన్‌గా ఏర్పడ్డాం. దీని ఆధ్వర్యంలో సెల్ఫ్ అడ్వకసీపై అవగాహన కల్పిస్తు న్నాం. ఇలాంటి పిల్లలను తల్లిదండ్రులు ఎప్పుడూ తమవెంటనే ఉంచుకుంటారు. దీని వల్ల వాళ్ళు సొంతంగా ఆలోచించే లక్షణం కోల్పోతారు. అందు కే తల్లిదండ్రుల తోడు లేకుండా పిల్లలే వివిధ కార్య క్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నాం. ఇలాంటి సెల్ఫ్ అడ్వకసీ ప్రోగ్రామ్‌లు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున చేయాలను కుంటున్నాను. దీంతో పాటు నేటి అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పిల్లలతో ఎలా మెలగాలి అనే దానిపై టీచర్ ట్రైనింగ్ కూడా ఇస్తున్నాం.

- సలీమ

రోళ్లు పగిలేలా ఎండలు

(మొదటిపేజీ తరువాయి)

భూపాలపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఎండ కొట్టింది. ఈ మేరకు ఆయా జిల్లాలు రెడ్ అలర్ట్ జాబితాలో చేరాయి. పలుచోట్ల వడగాల్పులు కూడా వీచాయి. ఉక్కపోత తీవ్రంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ పలుచోట్ల పగటిపూట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటాయి. శుక్రవారం కూడా రాష్ట్రంలో పలు జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో వచ్చే రెండు రోజులు వాతావరణం పొడిగా ఉంటుందనీ, అక్కడక్కడా తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వాన పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. జూన్ 1, 2 తేదీల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముంది.

జమ్మూకాశ్మీర్‌లో ఘోరప్రమాదం

జమ్మూ: యాత్రీకులతో వెళుతున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిన ప్రమాదంలో 21 మంది మరణించారు. మరో 47 మంది తీవ్రంగా గాయపడ్డారు. జమ్మూ జిల్లాలోని అఖ్నూర్ ప్రాంతంలోని చౌకీ చౌరా సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. జమ్ము-పూంచ్ జాతీయరహదారిపై చుంగి మోర్ సమీపంలో వాగులోకి బోల్తా పడిన బస్సు దాదాపు 200 మీటర్ల మేర కొట్టుకుని పోయింది. దీంతో బస్సు బోల్తా పడ్డంతో పాటు పూర్తిగా ధ్వంసమైయింది.ఉత్తరప్రదేశ్‌లో హత్రాస్ నుంచి బయలుదేరిన ఈ బస్సు జమ్మూలోని రియాసి జిల్లాలోని శివ ఖోరి యాత్రకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

ప్రమాద వార్తను తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు. దీనికి ముందే స్థానికులు అక్కడకు చేరుకుని ప్రయాణీకుల్ని రక్షించడానికి ప్రయత్నించారు. ప్రమాద స్థలంలోనే 21 మంది మరణించారు. ఈ మృతదేహాలను అఖ్నూర్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పటల్ (ఎస్‌డిహెచ్)కు తరలించారు. గాయపడిన వారిలో ఏడుగుర్ని ఎస్‌డిహెచ్‌లో చేర్చారు. మిగిలిన 40 మందిని జమ్ములోని ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ)కి తరలించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా తీవ్రంగా స్పందించారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన ప్రతీ వ్యక్తి కుటుంబానికి రూ 2 లక్షలు, గాయపడిన వారికి రూ 50 వేలు పరిహారం ప్రకటించారు.

మోడీ పుట్టకముందే..

(మొదటిపేజీ తరువాయి)

ఎప్పుడూ అవార్డు ఇవ్వలేదు. జాతిపిత, మహాత్మా గాంధీ తనను తాను ప్రపంచానికి పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆయన తరతరాలుగా శాంతి, అహింసకు రాయబారిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడ్డారు' అని ఏచూరి తన పోస్టులో పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా... కాంగ్రెస్‌ని టార్గెట్ చేసిన మోడీ గాంధీజీపై ఈ వ్యాఖ్యలు చేశారు. సుదీర్ఘ కాంగ్రెస్ హయాంలో కాంగ్రెస్ గాంధీని ప్రపంచానికి అందించలేకపోయిందని మోడీ వ్యాఖ్యానించారు. ప్రపంచం మొత్తానికి నెల్సన్ మండేలా లేదా మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తెలిసినట్టుగా గాంధీని ఎందుకు తెలియజేయలేదు? ఇది ఎవరి వైఫల్యం?" అని మోడీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ స్పందించారు. 'మొత్తం పొలిటికల్ సైన్స్'లో గ్రాడ్యుయేట్ స్థాయిలో చదివిన వ్యక్తి మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు చేయగలడు. యాదృచ్ఛికంగా, మోడీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ గురించి ఓ ప్రశ్న ఉత్పన్నమౌతోంది. పొలిటికల్ సైన్స్‌లో తాను పట్టభద్రుడయ్యాడని చెబుతున్నారు. అయితే, తాను చదివినట్టు ఎక్కడా పట్టా లేదు' అని రాహుల్ ఎద్దేవా చేశారు.

విద్వేష ప్రసంగాలతో ప్రతిష్టను దిగజార్చారు

(మొదటిపేజీ తరువాయి)

పాలనను ప్రారంభించడానికి నిరంకుశ ప్రభుత్వం పదే పదే చేస్తున్న దాడుల నుండి ప్రజాస్వామ్యాన్ని, మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇదే చివరి అవకాశమని అన్నారు. గత పదేండ్లుగా, పంజాబ్‌ను, పంజాబీలను, పంజాబ్‌తత్వాన్ని దూషించడంలో బీజేపీ ప్రభుత్వం ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోలేదన్నారు. ముస్లింలకే మొదటి హక్కు వుంటుందని తాను చేసిన వ్యాఖ్యలను తప్పుగా భాష్యం చెప్పారంటూ మోడీని విమర్శించారు.

ఈ ఎన్నికల సందర్భంగా సాగిన రాజకీయా ప్రచారాన్ని నిశితంగా పరిశీలించానని, ప్రధాని మోడీ తన హోదాకు తగిన రీతిలో కాకుండా అత్యంత విషపూరితమైన విద్వేష ప్రసంగాలకు పాల్పడారు. ఆయన ప్రసంగాలన్నీ విభజనరీతిలోనే సాగాయి. ఈ పదవి స్థాయిని తగ్గించిన తొలి ప్రధాని ఆయనేనని అన్నారు. ప్రతిపక్షాలను ఉద్దేశించో లేదా సమాజంలోని ఏదొక వర్గాన్ని లక్ష్యంగా చేసుకునో మోడీ తన ప్రచారాన్ని సాగించారని మన్మోహన్ విమర్శించారు. తనపైన కూడా కొన్ని అబద్ధపు ప్రకటనలు చేశారన్నారు. ఒక కమ్యూనిటీని మిగిలిన వారి నుండి వేరు చేయడమనేది బీజేపీకే వున్న హక్కని అన్నారు. దేశ ప్రజలు ఇవన్నీ చూస్తునే వున్నారన్నారు.

మోడీ ప్రభుత్వం అనుసరించిన వ్యవసాయ, ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శించారు. 750మందికి పైగా రైతులు ముఖ్యంగా పంజాబ్‌కి చెందినవారు నెలల తరబడి ఢిల్లీ సరిహద్దుల్లో వేచిచూసి అమరులయ్యారని అన్నారు. లాఠీలు, రబ్బర్ బుల్లెట్లు చాలవన్నట్టు స్వయాన ప్రధానే మన రైతులను 'ఆందోళనాజీవులు' పరాన్నజీవులు అంటూ పార్లమెంట్ వేదికగా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తమను సంప్రదించకుండా తమపై రుద్దిన మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించాలన్నదే వారి ఏకైక డిమాండ్ అని అన్నారు. గత పదేండ్లుగా ఆయన అనుసరించిన విధానాలు రైతుల ఆదాయాలను తుడిచిపెట్టేశాయన్నారు. రైతుల జాతీయ సగటు నెలవారీ ఆదాయం కేవలం రోజుకు రూ.27 అని అన్నారు. కానీ వారి సగటు రుణ భారం రూ.27వేలు వుందన్నారు.

దేశభక్తి, ధైర్యసాహసాలు, సేవలు విలువ కేవలం నాలుగేండ్లకే పరిమితం చేయాలని బీజేపీ భావించిందని, అందుకే అగ్నివీర్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. బూటకపు జాతీయవాదాన్ని ఇది ప్రదర్శిస్తోందన్నారు.

పదేండ్ల బీజేపీ ఆర్థిక విధానాలను మన్మోహన్ ఘాటుగా విమర్శించారు. పెను విపత్తుగా మారిన పెద్ద నోట్ల రద్దు, లోపభూయిష్టమైన జీఎస్‌టీ, కోవిడ్ సమయంలో నిర్వహణాలోపాలు, జీడీపీ వృద్ధిరేటు క్షీణత ఇవన్నీ కూడా దేశ ఆర్థిక వ్యవస్థను ఊహించలేని సంక్షోభంలోకి నెట్టివేశాయన్నారు.

దేశంలో ప్రేమ, శాంతి, సోదర భావం, సామరస్యత విల్లివిరియడానికి గల చివరి అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపిచ్చారు.

బీర్ల కొరత వెనుక..

(మొదటిపేజీ తరువాయి)

అనుమతివ్వాలి. కొన్నేండ్లుగా రాష్ట్రంలో ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు. దీంతో బీర్ల తయారీ నిరంతరంగా సాగుతున్నది. కాని ఈసారి ఎక్సైజ్ శాఖ రెండు షిఫ్టులకే అనుమతివ్వడంతో డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసం భారీగా పెరిగింది. రెండు షిఫ్టుల్లో జరుగుతున్న బీర్ల ఉత్పత్తిని మూడు షిఫ్టుల్లో జరిగేలా చూసుకోవాలి. కానీ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ఈ ఏడాది కావాలనే అలాంటి ప్రయత్నం చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్న కంపెనీలకు మూడో షిఫ్టునకు అనుమతివ్వకుండా కొత్త బ్రాండ్లను మార్కెట్లో ప్రవేశ పెట్టడంపై దుమారం చెలరేగుతోంది. ఒక్క సోమ డిస్టలరీస్‌కే కాక మరికొన్ని కొత్త బ్రాండ్లకూ అనుమతిచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఐదు నెలల పాటు కృత్రిమ కొరత సృష్టించి కొత్త బ్రాండ్లకు అనుమతులివ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

రోడ్డున పడ్డ 1,402 మంది కార్మికులు

ప్రభుత్వ చర్యల వల్ల బీర్ల కంపెనీల్లో పని చేసే 1,400 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. రాష్ట్రంలో ఆరు బీర్ల కంపెనీల్లో (పర్మినెంట్, కాంట్రాక్ట్) 3,937 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. సర్కార్ తీరు వల్ల 1,402 మంది ఉద్యోగులను ఆయా కంపెనీలు తొలగించాయి. గత ఐదు నెలలగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా కంపెనీలు తమంతట తామే ఉత్పత్తిని తగ్గించేలా వారిని పలు రకాలుగా ఇబ్బందులు పెడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023 అక్టోబర్ నుంచి బీర్ల కంపెనీలకు చెల్లించాల్సిన రూ.1,265 కోట్లను కాంగ్రెస్ సర్కార్ ఇప్పటి వరకు విడుదల చేయలేదు. అలాగే 2018 నుంచి రెండు సార్లు బీర్ల ధరలను పెంచినా, కంపెనీలకు మాత్రం నయా పైసా పెంచలేదు.. 2014లో రూ.2.50 కోట్లున్న లైసెన్స్ ఫీజు ప్రస్తుతం రూ. 7.5 కోట్లకు సర్కార్ పెంచింది. ఫలితంగా కంపెనీలు నిర్వహణ ఖర్చులను భరించలేక తమ ఉత్పత్తిని తగ్గించుకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికులు ఉపాధి కోల్పోతున్నారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన మరిన్ని కంపెనీలు ప్రవేశిస్తే వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతారనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది.

ఉత్పత్తి పెంచేందుకు సర్కార్ చర్యలు చేపట్టాలి

చుక్క రాములు, రాష్ట్ర అధ్యక్షులు, సీఐటీయూ

డిమాండ్‌కు తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. సర్కార్ అనుసరిస్తున్న తీరు వల్ల బీర్ల కంపెనీలు ఉత్పత్తిని తగ్గించుకోవడంతో 1,400 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. 2023 నుంచి బీర్ల కంపెనీలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. పెంచిన బీర్ల ధరల సగటుకు అనుగుణంగా కంపెనీలకు చెల్లించాల్సిన రేట్లను సవరించాలి. కంపెనీలకు పెంచిన లైసెన్స్ ఫీజును తగ్గించాలి. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెండు షిఫ్టుల్లో జరుగుతున్న బీర్ల ఉత్పత్తిని మూడు షిఫ్టుల్లో జరిగేలా తెలంగాణ బ్రెవరేజ్ కార్పొరేషన్ చర్యలు చేపట్టాలి. అలా కాకుండా ఇతర రాష్ట్రాల కంపెనీలకు అనుమతులిస్తే స్థానికులు ఉపాధి కోల్పోతారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులను ఆదుకోవాలి.

కేరళను తాకిన నైరుతి

(మొదటిపేజీ తరువాయి)

వస్తాయి. నెమ్మదిగా జులై 15నాటికి దేశమంతా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకకు అవసరమైన వాతావరణ పరిస్థితులన్నీ సానుకూలంగా వున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతునే వచ్చారు. ఈ ఉదయం తొలకరి జల్లులు కేరళను పలకరించాయి. కేరళ, ఈశాన్య భారతంలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఐఎండీ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. వరుసగా రెండు రోజుల పాటు కేరళలోని 14 ప్రాంతాల్లో 2.5మి.మీ వర్షపాతం నమోదైంది. రుతుపవనాల బలాన్ని సూచించేలా పశ్చిమ దిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. నాలుగు మాసాల పాటు వుండే నైరుతి రుతుపవనాల సీజన్‌లో కేరళ సగటు వర్షపాతం 2018.7మి.మీగా వుంటుంది. అందులో ప్రారంభ మాసమైన జూన్‌లో కురిసే వర్షం దాదాపు 648.3 మి.మీగా వుంటుంది. 123 సంవత్సరాల కేరళ రుతుపవనాల డేటాను పరిశీలిస్తే జులైలో అధిక వర్షపాతం నమోదవుతుంది. సగటున 653.4 మి.మీ వుంటుంది.

ఈసంవత్సరం కేరళకు, మొత్తంగా దేశానికి సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతుందని ఐఎండి అంచనా వేసింది. రుతుపవనాల ప్రారంభంలో లానినా ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు వుండడం కూడా లాభించే అవకాశంగా వుంది.



ఇటీవల సంభవించిన రెమాల్ తుపాను కారణంగా పరిస్థితులన్నీ సానుకూలించి ఈశాన్య ప్రాంతాలకూ రుతుపవనాలు ముందుగా, త్వరగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్, అసోంలకు సాధారణంగా రుతుపవనాలు వచ్చే తేదీ జూన్‌గా వుంటుంది. ఈసారి నాలుగైదు రోజులు ముందుగానే వస్తున్నాయి.

కార్మికవర్గ ఐక్యతకు సీఐటీయూ కృషి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించిందన్నారు. గత 54 ఏండ్లలో సీఐటీయూ ఐక్యత, పోరాటాల దిశగా ముందుకు వెళ్తుందన్నారు. కార్మిక వర్గ ఐక్యతను ముందుకు తీసుకెళ్లడం కోసం, ఈ సమాజంలో పెట్టుబడిదారీ దోపిడీని అంతం చేయడం కోసం శాశ్వత లక్ష్యం వైపు సీఐటీయూ పయనిస్తుందన్నారు. ఈ క్రమంలో అనేక ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో వేలాది మంది కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా దేశంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్లడం కోసం సీఐటీయూ తన స్వతంత్ర కార్యాచరణను, మొత్తం కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే క్రమంలో ఐక్య పోరాటాలను కూడా ముందుకు తీసుకెళ్లడం కోసం తన కృషిని కొనసాగిస్తుందన్నారు. దేశంలో కులం, మతం, ప్రాంతం, జాతి పేరుతో ప్రజల మధ్య తీసుకొస్తున్న విభజన రాజకీయాలకు పాల్పడుతున్న మతోన్మాదుల పట్ల కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని, అలాగే కార్మిక వర్గాన్ని చైతన్యం చేసేందుకు సీఐటీయూ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు దేవరాయ్, జెఎస్ మజుందార్, ఎఆర్ సింధూ, ఆర్.కరుమలైయన్, ఎంఎల్ మల్కోటియ, హర్‌పాల్ సింగ్ రాజ్ పుత్ పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలు ఏడింతలు

(మొదటిపేజీ తరువాయి)

అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది. ఈ తరహా మోసాల వల్ల కోల్పోయిన మొత్తం గడిచిన రెండేండ్లలో రూ.155 కోట్ల నుంచి రూ.1,457 కోట్లకు పెరిగింది. గడిచిన రెండేండ్లలో మోసం జరిగిన తేదీకి, గుర్తించడానికి మధ్య చాలా సమయం పట్టింది." అని ఆర్‌బీఐ విశ్లేషించింది.

ఆర్‌బీఐ వద్ద రూ.70 లక్షల కోట్లు

ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాలెన్స్ షీట్ 11.08 శాతం పెరిగి రూ.70.47 కోట్ల నిల్వలు ఉన్నాయని ఆర్‌బీఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ షీటు ఉంది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో ఆర్‌బీఐ నికర ఆదాయం రూ.2.11 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.87,420 కోట్లుగా నమోదయ్యింది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బీఐ తమ నివేదికలో వెల్లడించింది.


అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంతగా 2023-24కు గాను రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను కేంద్రానికి చెల్లించడానికి ఇటీవల ఆర్‌బీఐ బోర్డు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2022-23లోని రూ.87,416 కోట్లు డివిడెండ్‌తో 140 శాతం అదనం. బ్యాలెన్స్ షీట్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బీఐ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు 26 శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరాయి. పదేండ్ల కంటే ఎక్కువ కాలం క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు ఆర్‌బీఐకి చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డీఈఏ) నిధికి బదిలీ చేస్తాయి.

రిజర్వేషన్‌ను కొల్లగొట్టడమే ట్రాక్ రికార్డ్

(మొదటిపేజీ తరువాయి)

ట్రాక్ రికార్డ్ ఆ పార్టీల సొంతమని ఆరోపించారు.

రాజ్యాంగ స్ఫూర్తిని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని విపక్షాలు అవమానిస్తున్నాయని మండిపడ్డారు. దళితులు, ఓబీసీల రిజర్వేషన్లకు కోత విధించి వాటిని ముస్లింలకు కట్టబెట్టాలని ఆ పార్టీలు కోరుకుంటున్నాయని అన్నారు. వారి కుట్రను మోడీ బహిర్గతం చేయడంతో నన్ను నిందించడమే పనిగా పెట్టుకున్నాయని ఆరోపించారు.


దుల్కర్ సల్మాన్

భిన్న కథతో లక్కీ భాస్కర్

దుల్కర్ సల్మాన్ నటిస్తున్న తాజా చిత్రం 'లక్కీ భాస్కర్'. సాధారణ మనిషికి చెందిన అసాధారణ కథతో ప్రేక్షకులను అలరించడానికి ఆయన సిద్ధం అవుతున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు.

'తొలిప్రేమ, సార్/వాతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల రచయిత-దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. 1980- 1990 పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. నాటి బొంబాయి(ముంబై) నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. సాధారణ బ్యాంకు క్యాషియర్ లక్కీ భాస్కర్ ఆసక్తికరమైన, అసాధారణమైన జీవిత ప్రయాణాన్ని ఈ సినిమా వివరిస్తుంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని తెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల చేయనున్నారు.

దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: శ్రీకర స్టూడియోస్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, రచన, దర్శకత్వం: వెంకీ అట్లూరి, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, ఛాయాగ్రాహకుడు: నిమిష్ రవి, కూర్పు: నవీన్ నూలి.

నవచిత్రం

జేమ్స్‌బాండ్ ఇన్ కుప్పం

హీరో సుధీర్ బాబు నటించిన తాజా మూవీ 'హరోం హర'. ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు.

ఇటీవల సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన మేకర్స్, సూపర్ స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్‌ని లాంచ్ చేశారు.

ట్రైలర్ గురించి మహేష్ బాబు సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ,'హరోం హర స్క్రీన్ పైకి ఏం తీసుకువస్తుందో చూడాలని ఎదురు చూస్తున్నాను! ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది! సుధీర్‌బాబు, టీమ్‌కు శుభాకాంక్షలు' అని తెలియజేశారు.

డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, సంపత్ నంది ముఖ్య అతిధులుగా హాజరైన ట్రైలర్ లాంచ్ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'కృష్ణ జయంతి సందర్భంగా ట్రైలర్ లాంచ్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా చాలా స్పెషల్. తెలుగు, ఇండియన్ సినిమాలో హరోం హర లాంటి బ్యాక్‌డ్రాప్ ఉన్న సినిమా రాలేదని అనుకుంటున్నాను. ఇందులో సుబ్రహ్మణ్యం గన్ స్మిత్. ఇలాంటి క్యారెక్టర్‌తో ఏ సినిమా రాలేదు.


మాళవిక శర్మ, సుధీర్‌బాబు

క్యారెక్టర్ పెరిగేకొద్దీ రకరకాల గన్స్, ల్యాండ్ మైన్స్, రాకెట్ లాంచర్స్.. ఇలా చాలా చాలా తయారు చేస్తాడు. సింగిల్ లైన్‌లో చెప్పాలంటే జేమ్స్ బాండ్ ఇన్ కుప్పం. లేదా రాంబో ఇన్ కుప్పం అనొచ్చు. మన పక్కింటి కుర్రాడికి గన్ తయారుచేసే నాలెడ్జ్ ఉంటే అతను ఎలా తయారు చేస్తాడనే తరహాలో చాలా ఆసక్తి కరంగా ఉంటుంది. మ్యూజిక్, డైలాగ్స్‌కి మ్యాచ్ అయ్యేలానే వెపన్స్ వుంటాయి. దీనిపై మేకింగ్ వీడియోని కూడా విడుదల చేయబోతున్నాం. యాక్షన్ సీక్వెన్స్‌లో టాప్ క్లాస్‌లో ఉంటాయి. క్లైమాక్స్ ఫైట్స్‌లో రెండు వేల మంది సెట్స్‌లో ఉంటారు. కాన్సెప్ట్ చాలా యూనిక్‌గా చేసాం. నిర్మాతలు సినిమాని చాలా గ్రాండ్‌గా నిర్మించారు. సాగర్ సినిమా కోసం ప్రత్యేకమైన వరల్డ్‌ని క్రియేట్ చేశాడు. ఇది న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. చేతన్ చాలా అద్భుతమైన మ్యూజిక్ చేశాడు. ఇది థియేట్రికల్ ఫిల్మ్. జూన్ 14న అందరూ తప్పకుండా థియేటర్స్‌లోనే చూడండి' అని చెప్పారు.

'ఈ సినిమాలో సుధీర్ బాబు మాస్ సంభవం చూడబోతున్నారు. సినిమా తప్పకుండా అందరినీ మెప్పిస్తుంది' అని దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక అన్నారు. నిర్మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,' ఓ మంచి కాన్సెప్ట్‌తో ఈచిత్రాన్ని తెరకెక్కించాం. ఈ సినిమా గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, అలాగే మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు.





ఆఖరు అవకాశం!

- వరల్డ్‌కప్‌పై రోహిత్, కోహ్లి గురి
- చీఫ్ కోచ్ ద్రవిడ్‌కు సైతం పరీక్షే

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. భారత క్రికెట్ దిగ్గజాలు. గత దశాబ్ద కాలంగా టీమ్ ఇండియాను ఈ ఇద్దరు క్రికెటర్లు ముందుండి నడిపిస్తున్నారు. కోహ్లి కెప్టెన్సీలో రోహిత్ శర్మ విజయాల్లో విలువైన పాత్ర పోషించగా.. ఇప్పుడు రోహిత్ సారథ్యంలో కోహ్లి అటువంటి బాధ్యతే తీసుకున్నాడు. కెప్టెన్సీ కుర్చీలో ఎవరు కూర్చున్నా.. టీమ్ ఇండియా గెలుపు భారం ఈ ఇద్దరిదే. ఇప్పుడు ఈ ఇద్దరు మేటీ క్రికెటర్లకు ఐసీసీ టైటిల్ సమస్య ఎదురైంది. 2023 వన్డే వరల్డ్‌కప్ విజయానికి అడుగు దూరంలో నిలిచిన భారత్‌ను ఈసారి 2024 టీ20 ప్రపంచకప్‌లో పోడియంపై నిలబెట్టేందుకు కోహ్లి, రోహిత్ పట్టుదలగా ఉన్నారు. 2026 టీ20 ప్రపంచకప్‌లో ఆడే అవకాశం లేకపోవటంతో.. కప్పు కొట్టేందుకు కోహ్లి, రోహిత్‌కు ఇదే ఆఖరు అవకాశం!.

నవతెలంగాణ క్రీడావిభాగం

రెండు నెలల వేసవి వినోదం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ముగిసింది. ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ జట్టులో నిలిచిన ఆటగాళ్లు ఐపీఎల్‌లో ఒకరికొకరు భిన్నమైన ప్రదర్శనలు చేశారు. ఐపీఎల్ మెరుపుల ఆత్మవిశ్వాసంతో కొంతమంది అమెరికా చేరుకుంటే.. భారత జెర్సీ ధరించే ధీమాతో మరికొందరు యుఎస్‌ఏలో అడుగుపెట్టారు. విరాట్ కోహ్లి మినహా జట్టులోని అందరూ ప్రాక్టీస్ మొదలెట్టారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు తొలిసారి ఆతిథ్యం వహిస్తున్న యుఎస్ఏ వాతావరణం, పరిస్థితులకు అలవాటు పడేందుకు టీమ్ ఇండియా ఫోకస్ పెట్టింది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులోనే ఎక్కువగా వైట్‌బాల్ క్రికెట్ ఆడే టీమ్ ఇండియా.. ఇక్కడ ఉదయం వేళల్లో ధనాధన్ దంచుడుకు అలవాటు పడేందుకు ప్రయత్నం చేస్తోంది. టీ20 ప్రపంచకప్ కప్పుతోనే స్వదేశానికి రావలనే సంకల్పంతో టీమ్ ఇండియా ఉండగా.. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సహా చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఐసీసీ టైటిల్ సమస్యలో పడ్డారు!.

కసిగా రోహిత్ : రోహిత్ శర్మ ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ పగ్గాలు హార్దిక్ పాండ్యకు అప్పగించి.. ఆశించిన ప్రదర్శన చేయలేదు. సూపర్ కింగ్స్‌పై 61 బంతుల్లో సెంచరీ మినహా హిట్‌మ్యాన్ నుంచి చెప్పుకోదగిన ప్రదర్శన రాలేదు. 417 పరుగులతో సీజన్‌ను ముగించిన రోహిత్ శర్మ.. భారత జట్టు తరఫున బరిలోకి దిగితే పూర్తి భిన్నమైన ఆటగాడు. విధ్వంసక బ్యాటింగ్, భారీ ఇన్నింగ్స్‌లకు రోహిత్ శర్మ చిరునామా. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్‌ను ఫైనల్స్‌కు చేర్చిన రోహిత్ శర్మ.. ఆఖరు మెట్టుపై తడబడింది. టీమ్ ఇండియా ఫైనల్ ప్రస్థానంలో రోహిత్ శర్మ అద్వితీయ పాత్ర పోషించాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లోనే ఏకంగా టీ20 తరహా ఇన్నింగ్స్‌లు ఆడాడు. పవర్‌ప్లే పది ఓవర్లలోనే ప్రత్యర్థిపై మానసికంగా పైచేయి సాధించగల ఇన్నింగ్స్‌లతో కదం తొక్కాడు. నాయకుడిగా స్వార్థం లేని ప్రదర్శన చేసిన రోహిత్ శర్మ టీ20 ప్రపంచకప్‌లోనూ అటువంటి ప్రదర్శన పునరావృతం చేసే అవకాశం ఉంది. అయితే, నాయకుడిగా రోహిత్ శర్మ కఠిన సవాల్ ఎదుర్కొంటున్నాడు. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఐదు ట్రోఫీలు అందించిన కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. భారత్ ఐసీసీ టైటిల్ దాహం తీర్చుతాడనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. కోహ్లి నుంచి కెప్టెన్సీ తీసుకున్నా.. రోహిత్ శర్మ భారత్‌కు ఐసీసీ టైటిల్ సాధించలేదు. దీంతో నాయకుడిగా రోహిత్ శర్మ టైటిల్ కొట్టాలనే కసితో ఉన్నాడు.

విరాట్ పట్టుదల : ఐపీఎల్ 17వ సీజన్‌లో విరాట్ కోహ్లి 741 పరుగులు చేశాడు. కోహ్లి జట్టు ఆర్సీబీ అంచనాలను అందుకోలేదు. కానీ పరుగుల యంత్రం ఎప్పటిలాగే తన పని సాఫీగా చేశాడు. కానీ విరాట్ కోహ్లి ఓ విమర్శ ఎదుర్కొంటున్నాడు. పరుగుల పరంగా ఫర్వాలేదు కానీ పరుగుల వేటలో వేగం ఆశించినట్టు లేదని ప్రధాన విమర్శ. టీ20 క్రికెట్‌లో సగటుకు విలువ ఉండదు. స్ట్రయికరేట్‌కు మాత్రమే ప్రాధాన్యత ఉంటుంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కు అభిషేక్ శర్మ ఏ ఇన్నింగ్స్‌లోనూ పట్టుమని 30 బంతులు ఆడలేదు కానీ 200కు పైగా స్ట్రయికరేట్‌తో సుమారు 500 పరుగులు సాధించాడు. ఆధునిక టీ20 వేగాన్ని కోహ్లి అందుకోవటంలో విఫలమవుతున్నాడు. అయినా, టీమ్ ఇండియాకు అతడి నిలకడ అవసరం. నిలకడైన ప్రదర్శనకు వేగాన్ని సైతం జోడిస్తే టాప్ ఆర్డర్‌లో భారత్‌కు ఎదురుండదు. రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తాడా.. లేదంటే యశస్వి, రోహిత్ ఓపెనింగ్ జోడిని అనుసరిస్తూ నం.3 బ్యాటర్‌గా క్రీజులో వస్తాడా అనేది ఇంకా తేలాల్సి ఉంది. బ్యాటింగ్‌కు ఏ స్థానంలో వచ్చినా ప్రపంచకప్‌లో జట్టుతో స్థానానికి పూర్తి న్యాయం చేయాలనే ఆలోచనలో కోహ్లి ఉన్నాడు. 2022 ప్రపంచకప్‌లో మరపురాని ఇన్నింగ్స్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఊపేసిన విరాట్ కోహ్లి.. ఇప్పుడు అమెరికాలోనూ అదే తరహా ప్రదర్శన పునరావృతం చేసేందుకు పట్టుదలగా ఎదురుచూస్తున్నాడు.

చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కెరీర్‌లోనూ ఐసీసీ టైటిల్ కనిపించదు. ఆటగాడిగా ఐసీసీ ట్రోఫీ అందుకోని రాహుల్ ద్రవిడ్..కోచ్‌గానైనా ఆ కల నెరవేర్చుకోవాలని తపిస్తున్నాడు. 2023 వరల్డ్‌కప్ తృటిలో చేజారినా.. 2024 టీ20 ప్రపంచకప్‌ను పట్టుకోవాలనే సంకల్పం ద్రవిడ్‌లో ఎక్కువగా ఉంది. 2007 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయంలో రోహిత్ శర్మ, 2011 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ విజయంలో విరాట్ కోహ్లి భాగస్వాములు. ఈ రెండు ఐసీసీ టైటిళ్లు కెరీర్ ఆరంభంలో అందుకున్నవే. భారత క్రికెట్ పతాకాధారులుగా ఎదిగిన తర్వాత దేశానికి ఓ ఐసీసీ టైటిల్ అందించలేదనే వేదన కోహ్లి, రోహిత్‌లో ఉండిపోయింది. ఆ లోటు 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌తో తీరనుందా?! చూడాలి.



కెరీర్ తొలినాళ్లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి (ఫైల్ ఫోటో)

ఆటలు

ట్రెసా, గాయత్రి సంచలనం

- వరల్డ్ నం.2పై మెరుపు విజయం
- సింగపూర్ ఓపెన్ సూపర్ 750



సింగపూర్ : భారత బ్యాడ్మింటన్ యువ జోడీ ట్రెసా జాలి, గాయత్రి పుల్లెల అద్భుతం చేశారు. మహిళల డబుల్స్ సర్క్యూట్‌లో అతిపెద్ద విజయం నమోదు చేశారు!. సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నీ మహిళల డబుల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో వరల్డ్ నం.2 జోడీ బేక, లీ (దక్షిణ కొరియా)పై సంచలన విజయం సాధించారు. గంట పాటు సాగిన హోరాహోరీ మ్యాచ్‌లో గాయత్రి, ట్రెసా జోడీ 21-9, 14-21, 21-15తో మూడు గేముల మ్యాచ్‌లో గెలుపొందారు. వరల్డ్ నం.2 జోడీపై తొలి గేమ్‌లో గాయత్రి, ట్రెసా ఖతర్నాక్ గేమ్ ఆడారు. 11-8తో విరామ సమయనికి ఆధిక్యంలో నిలిచి.. ద్వితీయార్థంలో ప్రత్యర్థికి ఒక్క పాయింట్ మాత్రమే ఇచ్చారు. రెండో గేమ్‌లో బేక్, లీ పుంజుకుని లెక్క సమం చేశారు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మనోళ్లు మెరిశారు. 11-9తో విరామ సమయానికి ఆధిక్యంలో నిలిచారు. ద్వితీయార్థంలో వరుసగా ఆరు పాయింట్లు సాధించిన గాయత్రి, ట్రెసా క్వార్టర్‌ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. 21-15తో బేక్, లీని చిత్తు చేసిన గాయత్రి, ట్రెసా క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకున్నారు. వరల్డ్ నం.30 భారత జోడీకి బేక్, లీ పై ఇదే తొలి విజయం కావటం విశేషం.

మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు పరాజయం పాలైంది. ప్రీ క్వార్టర్స్‌లో మూడో సీడ్ కరోలినా మారిన్ (స్పెయిన్) 13-21, 21-11, 22-20తో సింధుపై విజయం సాధించింది. మూడు గేముల ఉత్కంఠ పోరు టైబ్రేకర్ వరకు వెళ్లగా.. స్పెయిన్ స్టార్ పైచేయి సాధించింది. థాయ్‌లాండ్ ఓపెన్‌లో ఫైనల్స్‌కు చేరిన సింధు.. సింగపూర్ ఓపెన్ నుంచి రెండో రౌండ్లోనే నిష్క్రమించింది. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ నిరాశపరిచాడు. 13-21, 21-14, 15-21తో కెంటా నిషిమోట (జపాన్)కు క్వార్టర్స్ బెర్త్ కోల్పోయాడు.

ఎదురులేని జకోవిచ్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

పారిస్ (ఫ్రాన్స్) : సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్‌కు ఎదురులేదు. డిఫెండింగ్ చాంపియన్ పురుషుల సింగిల్స్‌లో వరుసగా రెండో రౌండ్లోనూ అలవోక విజయం సాధించాడు. స్పెయిన్ ఆటగాడు రాబర్టోపై 6-4, 6-1, 6-2తో అలవోక విజయం సాధించాడు. ఏడు బ్రేక్ పాయింట్లు సాధించిన జకోవిచ్.. పాయింట్ల పరంగా 92-59తో ఆధిపత్యం చూపించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) సైతం వరుస సెట్లలో విజయం సాధించాడు. 7-6(7-4), 6-2, 6-2తో డెవిడ్ గోఫిన్‌ను చిత్తు చేశాడు. రెండో సీడ్ జానిక్ సినర్ 6-4, 6-2, 6-4తో గాస్కెట్‌పై గెలుపొంది మూడో రౌండ్‌కు చేరుకున్నాడు.

మహిళల సింగిల్స్‌లో నాల్గో సీడ్ రిబకినా 6-3, 6-4తో గెలుపొందగా.. సబలెంక 6-2, 6-2తో అలవోక విజయం సాధించింది. మడిసన్ కీస్ 6-0, 7-6(9-7)తో, స్విట్లోనా 6-4, 7-6(7-3)తో, సమ్సోనోవ 6-2, 6-1తో రెండో రౌండ్లో విజయాలు సాధించారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ లాభాల్లో 65 శాతం వృద్ధి

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ నికర లాభాలు 65.24 శాతం పెరిగి రూ.14.23 కోట్లుగా నమోదయ్యాయి. సంస్థ రెవెన్యూ 22.61 శాతం పెరిగి రూ.140.15 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో కంపెనీ మొత్తం ఆదాయం 20.95 శాతం వృద్ధితో రూ.379 కోట్లకు చేరినట్లు ఆ సంస్థ తెలిపింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.2 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించామని.. తాము నిరంతరం విస్తరణపై దృష్టి పెడతామని.. అదే విధంగా 2024-25లో రూ.500 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ సిఎండి చంద్రకాంత్ పటేల్ పేర్కొన్నారు.

రూ.3200 కోట్ల నిధుల సమీకరణలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్

ముంబయి : ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ రూ.3200 కోట్ల నిధులను సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం ప్రిఫరెన్షియల్ బేసిస్‌లో రూ.80.63 విలువ గల దాదాపు 39.68 కోట్ల ఈక్విటీ షేర్‌లను జారీ చేయడానికి ఆ బ్యాంక్ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. ఇందుకోసం ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సి లైఫ్, ఆదిత్యా బిర్లా సన్ లైఫ్, బజాజ్ అలయంజ్, ఐసీఐసీఐ లంబార్డ్, ఎస్‌బీఐ జనరల్‌కు షేర్లను కేటాయించనుంది. ఆయా సంస్థలకు దాదాపు 39.68 కోట్ల షేర్లను జారీ చేయనుంది. 2024 మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.88 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.60 శాతానికి పరిమితమయ్యాయి.

ఏడాదిలో 100 శాఖల ఏర్పాటు లక్ష్యం

- పిరమల్ ఫైనాన్స్ వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో మరో 100 శాఖలను ఏర్పాటు చేయలని లక్ష్యంగా పెట్టుకున్నామని పిరమల్ ఫైనాన్స్ ఎండీ జైరామ్ శ్రీధరన్ తెలిపారు. తద్వారా 1,000 ప్రాంతాలలో 600 శాఖలకు చేరనున్నామన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి 487 శాఖలు, 194 మైక్రోఫైనాన్స్ శాఖలకు విస్తరించినట్టు పేర్కొంది. ఏపీ, తెలంగాణలో 57 శాఖలతో రిటైల్ వృద్ధిపై భారీ అంచనాలను పెట్టుకున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, గుంటూరు, కర్నూలు మొదలైన నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామని పేర్కొంది.

ట్రూకాలర్‌కు 40 కోట్ల యూజర్స్

బెంగళూరు : ఫోన్ నెంబర్ల ధ్రువీకరణ, అవాంఛనీయ కమ్యూనికేషన్‌ను బ్లాక్ చేసే సేవలందించే ట్రూకాలర్ నెలకు 40 కోట్ల యూజర్స్ మైలురాయిని చేరుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. వివిధ భౌగోళిక మార్కెట్లలో ట్రూకాలర్ వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. గడిచిన మార్చి 31 నుంచి ఇప్పటి వరకు కొత్తగా 1.10 కోట్ల మంది వినియోగదారులను జోడించుకున్నట్లు ట్రూకాలర్ సీఈఓ, కో-ఫౌండర్ అలన్ మమెడి తెలిపారు. తాము ఈ యాప్‌ను నిరంతరం అభివృద్ధి చేస్తూనే ఉంటామన్నారు.

సెక్యూర్డ్ రుణాల విభాగంలోకి ఫోన్‌పే

బెంగళూరు : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కొత్తగా సెక్యూర్డ్ రుణాల జారీ విభాగంలోకి ప్రవేశించినట్లు ఆ సంస్థ గురువారం ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్లు, తనఖా రుణాలతో పాటు బంగారం, ద్విచక్రవాహనం, ఫోర్ వీలర్, గృహ, విద్య తదితర ఆరు రకాల రుణాలను అందించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సిలు అయినా టాటా క్యాపిటల్, ఎల్అండ్‌టి ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్, ముథూట్ ఫిన్‌కార్ప్, డిఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్, రూపీ, వోల్ట్ మనీ, గ్రాడ్‌రైట్ వంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. రుణాల కోసం వినియోగదారులు తమ యాప్‌లోని లోన్ విభాగంలోని ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది.

3000 ఈవీల కోసం ఎంజీ, వెర్టెలో ఒప్పందం

న్యూఢిల్లీ : వెర్టిలోకు 3,000 విద్యుత్ వాహనాలను అందించడానికి ఆ సంస్థతో ఎంజి మోటార్స్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే విధంగా ఈవీ చార్జింగ్ మౌళిక సదుపాయాలను ఉమ్మడిగా విస్తరించడానికి అంగీకరించాయి. "ఎలక్ట్రిక్ రవాణ పరిష్కారాలను అందచేయడానికి, ఈవీ మౌలికసదుపాయాలను శక్తివంతం చేయడానికి ఎంజి నిరంతరంగా పని చేస్తోందని ఆ సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి ఈ భాగస్వామ్యం మద్దతు చేయనుందని వెర్టిలో సీఈఓ సందీప్ గంభీర్ అన్నారు.

మార్కెట్లు ఐదో రోజూ పతనమే

- 74వేల దిగువకు సెన్సెక్స్

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లలో జోష్ తగ్గింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు దగ్గర పడుతుండటంతో పలు రిస్కుల భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు మదుపర్లలో విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వరుసగా ఐదో రోజూ గురువారం సూచీలు పతనాన్ని చవి చూశాయి బీఎస్ఈ సెన్సెక్స్ 617 పాయింట్లు కోల్పోయి 73,886కు జారింది. నిఫ్టీ 216.30 పాయింట్ల నష్టంతో 22,489 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, టైటాన్, టెక్ మహీంద్రా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా లాభపడ్డాయి.

హైదరాబాద్‌కు విస్తరించిన న్యూమీ



హైదరాబాద్ : తమ సేవలను హైదరాబాద్‌కు విస్తరించామని ఫ్యాషన్ టెక్ బ్రాండ్ న్యూమీ సీఈఓ సుమిత్ జసోరియా తెలిపారు. గురువారం శరత్ సిటీ మాల్‌లో ఆ సంస్థ రిటైల్ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమిత్ ఈ ఏడాది చివరి నాటికి 15-20 కొత్త స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త స్టోర్‌లో జూన్ 2 వరకు ప్రత్యేకంగా 25 శాతం తగ్గింపును అందిస్తున్నామన్నారు. బెంగళూరు, ముంబయి, చండీగఢ్‌లలో న్యూమీ స్టోర్లను కలిగి ఉందన్నారు.

మానసిక వికాసానికి కళలు

- బాలభవన్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన డైరెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానసిక వికాసానికి కళలు దోహదం చేస్తాయని జవహర్ బాలభవన్ డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి తెలిపారు. గురువారం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జవహర్ బాలభవన్‌లో క్రియేటివ్ ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్, ఆర్టిస్ట్ కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చదువు అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదనీ, అంతకు మించి పిల్లల్లో ఉన్న సజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. వివిధ అంశాలపై చిత్రాలు గీసిన చిన్నారులతో ఆమె ముచ్చటించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాలభవన్ లైబ్రేరియన్ వరలక్ష్మి, డ్యాన్స్ టీచర్ ఎ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లలో వ్యవస్థలన్నీ నాశనం

- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం
- ఇండియా బ్లాక్‌దే అధికారం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, అబ్బాస్



నవతెలంగాణ- వనపర్తి

మోడీ హయాంలో పదేండ్లలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని.. ఇండియా బ్లాక్ అధికారం చేపట్టబోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, ఎండీ.అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎమ్‌వైఎస్ బ్యాంకెట్ హాల్లో గురువారం వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక.. కులమతాల మధ్య చిచ్చుపెట్టి.. ఎన్నో అల్లర్లకు ఘర్షణలకు కేంద్ర బిందువు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి మోడీ దేశ ప్రజలపై విపరీతంగా భారాలు మోపారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు పార్లమెంటులో చట్టాలనే మార్చే స్థాయికి దిగజారారని విమర్శించారు. దేశంలోని బడుగు, బలహీన, కార్మికవర్గ సమస్యలపై పార్లమెంటులో ప్రధాని ఏనాడూ చర్చించలేదన్నారు. కేవలం సంపన్నులకు మేలు చేసేందుకే వ్యవస్థలన్నింటినీ ప్రయివేటుపరం చేస్తున్నారన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో పోరాటం చేస్తే.. నిరసనలను అణచివేసేందుకు మోడీ ప్రభుత్వం మిలటరీ, పోలీసు వ్యవస్థలను ప్రయోగించి 765 మంది అన్నదాతల చావుకు కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మిక, శ్రామిక వర్గానికి నష్టం చేకూర్చేలా చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించాలని, కొన్ని రాష్ట్రాల్లో కులం మతం అడ్డుపెట్టుకొని ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ఘర్షణలకు కారకులయ్యారని విమర్శించారు. అలాంటి ఘటనే మణిపూర్‌లో జరిగితే కనీసం పార్లమెంటులో చర్చించే దమ్ము ప్రధానికి లేకపోయిందన్నారు ప్రతి వస్తువుపై జీఎస్టీ భారం మోపుతూ ప్రజలను ఆర్థికంగా నష్టాల్లోకి నెట్టారన్నారు. పార్లమెంటులో ప్రతి సంవత్సరం కనీసం 130 నుంచి 150 రోజులపాటు ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమావేశాలను కేవలం 50 రోజులు కూడా నడపలేదని తెలిపారు. కార్మిక రంగంలో సంఘటితంగా పోరాటాలు చేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు.

దేశ సంపద కొందరి చేతుల్లోనే పోగయ్యేలా ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ పాలనలో దేశ ప్రజలంతా విసుగు చెందారన్నారు. దాని ఫలితంగానే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇండియా బ్లాక్ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ఈ క్రమంలో వామపక్ష భావజాలం కలిగిన పార్టీలను కలుపుకొని సీపీఐ(ఎం) ప్రజల తరపున నిరంతరం ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. నాయకులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్‌ఎంసీ దూకుడు

8 లక్షల మందికి డిమాండ్ నోటీసులు

- వన్ టైమ్ సెటిల్‌మెంట్ అమలుతో మంచి ఫలితాలు
- ముందస్తు పన్ను చెల్లింపులోనూ సక్సెస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆస్తిపన్ను సేకరణ, ఎర్లీబర్డ్ అమలులో రికార్డులు సృష్టించిన జీహెచ్‌ఎంసీ.. తాజాగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2200 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) రికార్డ్ స్థాయిలో వసూళ్లను సాధించిన విషయం తెలిసిందే. 2022-2023లో ఆస్తి పన్ను సేకరణ రూ.1660.38 కోట్లు కాగా, 2023-2024లో రూ.1921.58 కోట్ల పన్ను వసూలు చేసి రికార్డు సృష్టించింది. 2023-2024లో రూ.261 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలైంది. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపు పథకం (ఎర్లీబర్డ్) అమలుతో దాదాపు రూ. 829 కోట్ల ఆదాయం జీహెచ్‌ఎంసీ ఖజానాకు చేరింది. బల్దియా చరిత్రలో మొట్టమొదటిసారి రెండు రికార్డులను తిరగరాశారు.

మరో రికార్డు కోసం కసరత్తు

2024-2025 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5శాతం పన్నులో ఎర్లీబర్డ్ పథకం ద్వారా రాయితీ కల్పించారు. ప్రతి ఏడాదీ ఎర్లీబర్డ్ పథకాన్ని వినియోగించుకోని వారికి జులై లేదా ఆగస్టు నెలలో ఆస్తిపన్ను చెల్లించాల్సిందిగా జీహెచ్‌ఎంసీ డిమాండ్ నోటీసులు జారీ చేస్తుండేది. సాధారణ నోటీసులకు పన్ను చెల్లింపుదారులు స్పందించకపోతే అలాంటి వారికి రెడ్ నోటీసులు జారీ చేసే వారు. ఈసారీ అందుకు భిన్నంగా మే 28 వరకు పన్నులు చెల్లించని వారికి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పన్నులను చెల్లించాలంటూ గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 8లక్షల మందికి ఎస్ఎంఎస్ ద్వారా (ఆన్‌లైన్‌లో) డిమాండ్ నోటీసులను జీహెచ్‌ఎంసీ అధికారులు జారీ చేశారు. ఈ అలర్ట్‌తో నగరవ్యాప్తంగా వినియోగదారులు ముందుకొచ్చి ఆస్తిపన్ను చెల్లిస్తారని అధికారులు భావిస్తున్నారు.

రెండ్రోజుల్లో రూ.5కోట్లకుపైగా...

జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాలతో అధికారులు మంచి సక్సెస్ సాధిస్తున్నారు. దాంతో జీహెచ్‌ఎంసీకి ఆస్తిపన్ను ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతోంది. ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ఆన్‌లైన్‌లో ఫోన్ నెంబర్‌కు పన్ను చెల్లించాలనే సందేశంతో పాటు లింకును జీహెచ్‌ఎంసీ యంత్రాంగం పంపించింది. ఫోన్‌లో ఆ లింక్‌ను క్లిక్ చేసిన వెంటనే నోటీసు డౌన్‌లోడ్ అవుతుంది. చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించిన సమాచారం డిమాండ్ నోటీసులో ఉంటుంది. నోటీసు చివరిలో ఆన్‌లైన్ చెల్లింపులు జరిపేందుకు అవకాశం కల్పించారు. టి వ్యాలెట్, డెబిట్ కార్డు, ఈ-పే, యూపీఐల ద్వారా చెల్లింపులు జరిపేందుకు అవకాశం కల్పించారు. చెల్లింపులను సులభతరం చేయడంతో నగరవాసుల నుంచి మెరుగైన స్పందన వస్తోంది. ఈ నెల 29, 30వ తేదీల్లోనే (ఆన్‌లైన్‌లోనే) రూ.5 కోట్లకుపైగా ఆస్తి పన్ను జీహెచ్‌ఎంసీ ఖజానాకు చేరిందని తెలిసింది. మరికొద్ది రోజుల్లో మరింత ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పొంగులేటిపై లేఖ కలకలం

- మంత్రి.. ఓ సామాజిక తరగతి వ్యతిరేకిగా చిత్రీకరణ
- సంతకం లేకుండా ఏడుగురి పేర్లతో విడుదల : మంత్రి పొంగులేటి అనుచరుల ఖండన





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఏడుగురి పేర్లతో సోషల్ మీడియాలో విడుదల చేసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. ఓ సామాజిక తరగతికి మంత్రి వ్యతిరేకమంటూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏజెంట్ అంటూ.. రకరకాల ఆరోపణలు చేస్తూ ఈ లేఖను విడుదల చేశారు. 1995లో పాలమ్మిన పొంగులేటికి ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాడు రూ.లక్ష కాంట్రాక్టు ఇచ్చారని.. 60 ఏండ్లలో నామ నాగేశ్వరరావు సంపాదించలేనిది పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.పది వేల కోట్లు అక్రమ పద్ధతుల్లో సంపాదించారని ఆ లేఖలో ప్రస్తావించారు.

ఏడుగురి పేర్లు..


మొత్తం ఏడుగురి పేర్లతో వారి సంతకాలు లేకుండా లేఖను విడుదల చేశారు. కనగండ్ల నాగభూషణం, కనకమేడల ప్రసా దరావు, మేడ తిరునాథరావు, కాటే పల్లి కోటేశ్వ ారావు, నల్లమోతు కృష్ణమూర్తి, దమ్మాలపాటి తిరుమలరావు, నూత లపాటి వెంకటప్పారావు పేర్లతో విడుదలైన ఈ లేఖలో తమ సామాజిక తరగతిని ఖమ్మం జిల్లాలోనే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక పదవుల్లో లేకుండా మంత్రి కుట్ర చేశారనే తీవ్ర ఆరోపణ చేశారు.

అనుచరుల ఖండన

'పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిజస్వరూపం చూడండి' అంటూ వెలువడిన ఈ లేఖను మంత్రి అనుచరులు ఖండిస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. విజయ్‌బాబును స్వయంగా విజయన్నా అని సంబోధిస్తారని, చిన్నాపెద్ద తేడా లేకుండా ఆయన ఎవర్నైనా గౌరవిస్తారని అంటున్నారు. ఓ కాంట్రాక్టర్‌గా ఆయన అనేక కష్టనష్టాలను చవిచూసి ఈ స్థాయికి వచ్చారని అటువంటి ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదని ఖండించారు. మంత్రితో పాటు ఆయన ప్రధాన అనుచరులు విదేశాల్లో ఉన్న సమయంలో ఈ లేఖ వెలువడటం వెనుక ఏదో కుట్ర దాగుందని భావిస్తున్నట్టు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దక్షిణ ఆఫ్రికా పర్యటన ముగించుకొని గురువారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండల పర్యటన సందర్భంగా ఈ లేఖపై స్పందించే అవకాశం ఉంది.

నాలుగు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానించాలి

- కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వక్తల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కోడ్‌లు అమలు చేయబోతున్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు. కోడ్‌ల పట్ల కాంగ్రెస్ వైఖరేంటో స్పష్టం చేయాలన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త సమావేశం ఏఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. అందులో రాష్ట్రాభివృద్ధిలో కార్మికుల భాగస్వామ్యం పెంచాలనీ, వారికి మెరుగైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలనీ, లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయవద్దని కోరేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రెబ్బా రామారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్.పద్మ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు, టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకే.బోస్, కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ యాదవ్, హెచ్ఎంఎస్ హైదరాబాద్ అధ్యక్షులు అంజాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల పోరాటాలు, ఎన్నికల నేపథ్యంలో నాలుగు లేబర్ కోడ్‌లు అమలులోకి రాకుండా ఆగాయన్నారు. దీంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగియగానే తెలంగాణలో లేబర్ కోడ్‌లను అమలు చేస్తారని ఓ ఇంగ్లీష్ పత్రికలో రావడం కార్మికులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. దీన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఖండించాలని కోరారు. అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను లాక్కోవాలని చూడటంతోనే బీజేపీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మికుల ప్రయోజనాల కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కనీస వేతనాల జీవో సవరణ వల్ల కార్మికులకు ఉపయోగం లేకుండా పోయిందనీ, కార్మికులకు లబ్ది చేకూరేలా, కనీస వేతనం అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని నొక్కి చెప్పారు.

సర్కారు బడి పిల్లలకు ఉచితంగా 1.11 కోట్ల నోట్ పుస్తకాలు

- 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు పంపిణీ
- 1 నుంచి ఐదో తరగతి వారికి వర్క్‌బుక్స్
- 90 శాతం జిల్లాలకు చేరిన నోట్ పుస్తకాలు
- పాఠశాలలు తెరవగానే అందించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆరు నుంచి పదో తరగతి వరకు చదివే వారికి 1,11,97,976 నోట్‌పుస్తకాలను పంపిణీ చేయనుంది. ఇప్పటికే 90 శాతం వరకు నోట్‌పుస్తకాలు జిల్లాలకు చేరాయని విద్యాశాఖ అధికారులు వివరించారు. 200 పేజీల లాంగ్‌నోట్ పుస్తకాలను అందజేస్తారు.

ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఆరు నోట్‌పుస్తకాలు, ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఏడు నోట్‌పుస్తకాలు, పదో తరగతి విద్యార్థులకు 14 నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తారు. పాఠశాల విద్యాశాఖ పరిధిలోని విద్యాసంస్థల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు 12 నోట్‌పుస్తకాలను ఇస్తారు. గత విద్యాసంవత్సరంలోనూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను అందజేస్తారు. 2023-24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యాశాఖ పరిధిలోని విద్యాసంస్థల్లో 25,80,291 మంది విద్యార్థులు చదివారు. వారికి ఉచితంగా నోట్‌పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది.

జిల్లాలకు చేరిన 86 శాతం పాఠ్యపుస్తకాలు

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు పాఠ్యపుస్తకాలను 86.93 శాతం జిల్లాలకు పంపించామని ప్రభుత్వ ముద్రణాలయ సంస్థ సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి తెలిపారు. రాష్ట్రంలో 25,80,291 మంది విద్యార్థులు గతవిద్యాసంవత్సరంలో చదివారని పేర్కొన్నారు. వారి కోసం 1.43 కోట్ల పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయని వివరించారు. వాటిలో 1.24 కోట్ల పాఠ్యపుస్తకాలను జిల్లాలకు పంపించామని తెలిపారు. ఇంకా 18.70 లక్షల పాఠ్యపుస్తకాలను పంపించాల్సి ఉందని పేర్కొన్నారు.

వికలాంగ ఉపాధ్యాయులకు అలవెన్స్ చెల్లించాలి

- పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వికలాంగ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో పీహెచ్‌సీ అలవెన్సును చెల్లించాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య ప్రధాన కార్యదర్శి ఎస్ బిక్షంగౌడ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగ ఉపాధ్యాయులు పీహెచ్‌సీ అలవెన్సును చెల్లించాలంటూ ప్రధానోపాధ్యాయులు, ఆర్థిక, ట్రెజరీ శాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

నీట్‌పై ఉచిత అవగాహనా తరగతులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీట్‌పై ఉచిత అవగాహనా తరగతులను నిర్వహిస్తున్నట్టు మెటా మైండ్ అకాడమి ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో అందుకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు, మెటామైండ్ అకాడమి చైర్మెన్ మనోజ్‌కుమార్ ఆవిష్కరించారు. తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులకు వచ్చేనెల ఐదు నుంచి ఐదురోజులపాటు ఉచిత అవగాహనా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. వివిధ సబ్జెక్టులపై సీనియర్ అధ్యాపకులు, మెడికోలతో అవగాహన కల్పిస్తామని వివరించారు. నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు, మొదటి ప్రయత్నంలోనే నీట్ సాధించడం ఎలా అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు.

5 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం

- షెడ్యూల్‌లో సవరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చేనెల ఒకటి నుంచి ప్రారంభం కావాల్సిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ఐదో తేదీకి వాయిదా పడింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మూల్యాంకనం సవరణ షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారు. వచ్చేనెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ చేపడతామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈనెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. వచ్చేనెల మూడో తేదీ వరకు అవి జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 2,73,407 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 1,53,608 మంది కలిపి మొత్తం 4,27,015 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.

రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలి : టీజీజేఎల్‌ఏ

ఇంటర్ వార్షిక పరీక్షలు, మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపకులు, ఇతర సిబ్బందికి రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెమ్యూనరేషన్‌ను చెల్లించకుంటే వచ్చేనెల ఐదు నుంచి ప్రారంభమయ్యే మూల్యాంకనం కేంద్రాల వద్ద దశలవారీగా కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

ఇంటర్ బోర్డు కార్యదర్శికి కృతజ్ఞతలు : టిగ్లా

ఇంటర్ ప్రాక్టికల్, వార్షిక పరీక్షలు, జవాబు పత్రాల మూల్యాంకనం విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు రెమ్యూనరేషన్, టీఏ, డీఏ చెల్లిస్తున్నందుకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాకు టిగ్లా రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- టీడీఎఫ్ అధ్యక్షురాలు వాణి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వనితా చేయూత ప్రాజెక్టులో గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో మహిళా శక్తి సంఘాలకు తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్(టీడీఎఫ్) ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్టు టీడీఎఫ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత సంఘాలకు ఇవ్వటంతో, వాటి విజ్ఞప్తి మేరకు వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా టీడీఎఫ్ జాతీయ అధ్యక్షులు మట్టా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాలు వారికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడితో పాటు వీఓఏ సుజాత, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పద్మకో ఆర్డినేటర్ సుధాకర్, భీమయ్య, అనంతయ్య, అశోక్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌పై దాడి

కుప్వారా : కాశ్మీర్‌లోని ఒక పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన ఘటనలో ముగ్గురు లెఫ్టినెంట్ కల్నల్స్‌లతో సహా 16 మంది సైనికులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కుప్వారాలోని పోలీస్‌స్టేషన్‌పై బుధవారం రాత్రి ఈ దాడి జరిగింది. సైనికులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడం అక్కడ సిసిటివిలో స్పష్టంగా రికార్డుయింది. స్టేషన్‌లోకి సైనికులు బలవంతంగా ప్రవేశించడం, పోలీసులను లాగడం, దాడి చేయడం వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది.